05-09Pg1exHMNWJQEKBVT GNT_05-09Pg1exHMNWJQEKBVT.qxd 9/5/2025 12:15 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
: fb.com/vaartha Digital

చవితి వేడుకల్లో అపశ్రుతి
డ్యాన్స్ చేస్తూ 22 యేళ్ల యువకుడు మృతి! 2

భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం 9

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 215 పేజీలు: 12 వెల: 6.50

# ప్రజలందరికి ఆరోగ్య బీమా



## ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యసేవలు

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం

**మొత్తం 3,257 చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం**

రాష్ట్రంలో కొత్తగా 10 వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం

గ్రామీణ మంచినీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీలకు గ్రీన్‌సిగ్నల్

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలందరికి ఆరోగ్య బీమాను ఏపీ ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు ఏపీ మంత్రి మండలి సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో సుమారు 30 అంశాలకుపైగా ఎజెండాగా కేబినెట్ చర్చించింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించే పలు బిల్లులు, చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది. ఈ క్రమంలోనే ఆయుష్మాన్ భారత్- ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యూన్సివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం. ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరక ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్రవేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికి హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. 2,493 నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యసేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5లక్షల నుంచి రూ.25లక్షల వరకు వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20లక్షల మంది ఇతర కుటుంబాలకు వర్తించేలా నూతన విధానాన్ని తీసుకుని వస్తున్నారు. ఇందుకు మంత్రివర్గ ఆమోదం తెలిపింది, ఆతిథ్య హోటళ్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై చర్చించింది, ఆ దిశలో కీలక నిర్ణయం తీసుకుంది. వాహన పన్ను చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. గ్రామీణ మంచినీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీపై చర్చించి తీర్మానం చేసింది.. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో పలు సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏబీ >>2

# 80 పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సీ సన్నాహాలు

### నెలాఖరులోగా నోటిఫికేషన్లు జారీ

**గ్రూప్1, 2 ఫలితాల జాప్యంపై స్పష్టత ఇచ్చిన ఎపిపిఎస్సీ**

**స్పోర్ట్స్ కోటా జాబితా అందకపోవడమే ఆలస్యానికి కారణమని వెల్లడి**

**7న అటవీ శాఖ ఉద్యోగాలకు స్క్రీనింగ్ టెస్ట్**

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ ఉద్యో గాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఏపీపీఎస్సీ శుభవార్త అందించింది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 80 పోస్టుల భర్తీకి త్వరలోనే 20 నోటిఫికేషన్లు జారీ చేయ నున్నట్లు ప్రకటించింది. ఇదే సమయంలో వేలాది మంది అభ్యర్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రూప్1, గ్రూప్2 ఫలితాల జాప్యంపైనా స్పష్ట త ఇచ్చింది. విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు ఈ వివరాలు వెల్లడించారు. ఈ నెలాఖరు నాటికి కొత్త నోటిఫికేషన్లు విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోస్టుల సంఖ్య తక్కువగా ఉన్నందున, ఈ ప్రకటనలన్నింటికీ కలిపి ఒకే ఉమ్మడి పరీక్ష నిర్వహించే ఆలోచనలో ఉన్నట్లు ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

గ్రూప్1, గ్రూప్2 తుది ఫలితాల జాప్యంపై రాజాబాబు మాట్లాడుతూ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) నుంచి స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల తుది జాబితా ఇంకా అందకపోవడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఆ జాబితా అందిన వెంటనే ఫలితాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. స్పోర్ట్స్ కోటా మినహా మిగిలిన ప్రక్రియ మొత్తం పూర్తయిందని >>2


# 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు!

**పురపాలక, పంచాయతీరాజ్ కమిషనర్లకు ఎస్ఇసి లేఖలు**




**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికలు మూడు నెలల ముందుగా 2026 జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. ఐదేళ్ళ పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలం సాహ్ని పంచాయితీరాజ్, పురపాలక శాఖల కమీషనర్లకు బుధవారం లేఖలు రాశారు. ప్రస్తుత సర్పంచుల పదవీ కాలం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో...నగరపాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయితీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీ కాలం వచ్చే ఏడాది మార్చితో ముగియనుంది. ఆలోగానే జనవరిలో ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ ప్రకారం ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు ఇలా ఉండవచ్చునంటున్నారు. 2025 అక్టోబరు 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబరు 16 నుంచి నవంబరు 15 లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేసి, ప్రచురించాలి. నవంబరు 1 నుంచి 15 లోగా ఎన్నికల >>2

# శ్రీశైలం నుంచి భారీగా లీకేజి



### 3,10 గేట్ల నుంచి దిగువకు వృథాగా పోతున్న నీరు

**హైదరాబాద్,సెప్టెంబరు4,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు కు చెందిన 3,10నంబరు గేట్లులీక్ కావడంతో దిగువకు వృథాగా నీరు పోతున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహణలో ఉన్న శ్రీశైలం డ్యామ్‌కు వర్షాకాలం ఆరంభంలో మరమ్మతులు చేశారు. గేట్లకు లక్షల రూపాయలు వ్యయంచేసి రబ్బరు సీళ్ళు బిగించారు. రెండునెలలుకూడా కాకముందే లీకేజి అరికట్టాల్సిన రబ్బరు సీళ్ళు విఫలమైనాయి. ఇంజనీర్ల పర్యవేక్షణ లేకవడంతో తూతూ మంత్రంగా ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ పనులు చేయడంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైంది. శ్రీశైలం డ్యామ్ ఉనికి ప్రమాదంగా లీకేజి మారింది. ఈ సంవత్సరం శ్రీశైలం జలాశయం త్వరగా నిండింది. కానీ ఆ నీటిని నిలుపుకోలేని పరిస్థితి నెలకొంది. శ్రీశైల జలాశయానికి జూరాల నుంచి ఈ ఏడాది జూన్ 1 నుంచి, సుంకేసుల నుంచి జులై 5 నుంచి వరద ప్రవాహం ప్రారంభమైంది. బుధవారం నాటికి 1133.57 టీంఎంసీల వరద నీరు వచ్చి చేరింది. 43 రోజుల పాటు శ్రీశైల జలాశయం గేట్లు ఎత్తారు. వరద >>2

## నేడు విశాఖ, విజయవాడలో సిఎం పర్యటన

**విజయవాడ, సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం విశాఖ, విజయవాడల్లో పర్యటించనున్నారు. విశాఖలో జరిగే ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు క్యాంపు కార్యాలయం నుంచి హెలికాప్టర్ లో సీఎం విశాఖ బయల్దేరి వెళ్లనున్నారు. విశాఖలోని రాడిసన్ బ్లూ హోటల్ లో ఉదయం 10 గంటలకు జరిగే ఏసీఐఎఎం ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ జస్టిస్ లో భాగంగా ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ (ఏడీఆర్) పై ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. ఈ సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి న్యాయ నిపుణులు పాల్గొంటారు. సమావేశం అనంతరం ఆయన అమరావతికి తిరిగి రానున్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో సీఎం పాల్గొననున్నారు. ఉత్తమ పని తీరు కనబరిచిన 175 మంది టీచర్లకు అవార్డులు ప్రదానం చేయనున్నారు.

# తురకపాలెంకు కదిలిన అధికార యంత్రాంగం

### మరణాలకు దారితీసిన అంశాల నమోదుకు చర్యలు

**రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడి**

**గ్రామంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితోపాటు అధికార యంత్రాంగం పర్యటన**



గురువారం మీడియాతో మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తదితరులు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాల నమోదుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ తెలిపారు. గురువారం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలలో 20 మరణాలకు దారితీసిన కారణాలను పరిశీలించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మితో కలసి గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను, పరీక్షల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ మీడియా వారితో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని శాఖల నుండి మెకానిజంను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ప్రతి రోజు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఇది ఒకే గ్రామంలో జరగడం వలన దినపత్రికలల్లో, టీవీ న్యూస్ ఛానెల్స్‌లో ప్రసారం అవుతున్నందున ఇందుకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణుల బృందాన్ని రెండు రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని, బృందం ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. నివేదిక ప్రకారం నిర్ణయానికి రావడం సాధ్యపడదని, మెలైడియోసిస్ అని, ఆల్కహాల్ అని చెపుతున్నారని, రక్త నమూనాల పరీక్షల నివేదిక అనంతరం కారణాలను విశ్లేషించడం జరుగుతుందన్నారు. త్రాగుడు అలవాటు ఉన్నవారు 9 మంది చనిపోయారని చెపుతున్నారని, కేవలం త్రాగుడు వలనే చనిపోయారని చెప్పడం సరికాదన్నారు. గ్రామం గురించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రసారం చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పరిస్తితి అదుపులోనే వుందని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదన్నారు. 12 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరి నుండి బ్లడ్, యూరిన్‌శాంపిల్స్ తీసుకుని 45 పారామీటర్స్ క్రింద టెస్ట్ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎవరికైనా జ్వరం వుంటే బ్లడ్ కల్చర్ చేస్తున్నామని, ఇప్పటి వరకు 32 మందికి బ్లడ్ కల్చర్ కి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. జ్వరం వున్నవారు మెడికల్ క్యాంపుకు వచ్చి రక్తనమూనాలు అందించాలని, రాలేని వారు తెలియజేస్తే వైద్య బృందం ఇంటికి వెళ్ళి రక్త సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కోసం 14 మందితో ల్యాబ్ టెక్నీషియన్స్‌తో బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. కల్చర్ టెస్ట్‌రిపోర్ట్‌కు 72 గంటలు పడుతుందన్నారు. రిపోర్ట్స్ వచ్చిన తరువాత ఎటువంటి యాక్షన్ ప్లాన్ రూపొందించాలో నిర్ణయం తీసుకొని పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు ప్రతి నెల సాధారణ డెత్‌రేట్ వుందన్నారు. జూలై, ఆగష్టు మాసాలలో ఎక్కువ మంది చనిపోయినందున అందుకు గలకారణాలను విశ్లేషించడం జరుగుతున్నదన్నారు. రెండు మూడు రోజులలో కారణాలు >>2

## 'సుప్రీం'లో పిన్నెల్లి సోదరులకు ఊరట

**విజయవాడ,సెప్టెంబరు4ప్రభాతవార్తప్రతినిధి:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి సుప్రీం కోర్టులో ఊరట దక్కింది. టిడిపి నేతల హత్య కేసులో వారిని అరెస్ట్ చేయకుండా న్యాయస్థానం మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే, గతంలో టీడీపీ నేతలు వేంకటేశ్వరావు, కోటేశ్వరావు హత్య కేసులో పిన్నెల్లి సోదరులకు ముందస్తు బెయిల్‌ను ఏపీ హైకోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేశారు పిన్నెల్లి సోదరులు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల నేతృత్వంలోని ధర్మాసనం ఇవాళ(గురువారం) విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వానికి, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది సుప్రీం ధర్మాసనం. తదుపరి విచారణను మూడు వారాలకు న్యాయస్థానం వాయిదా వేసింది.

## ఏడుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ జిఓఆర్‌టి నెంబరు 1628ను విడుదల చేసింది. గతరాత్రి బాగా పొద్దుపోయిన తరువాత ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న రోణంకి కూర్మనాథ్ ను సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్ ప్రభాకర్‌రెడ్డిని ఆ బాధ్యతల నుంచి తప్పించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న వై మేఘస్వరూప్‌ను తూ.గో జిల్లా జాయింట్ కలెక్టరుగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న అథుతోష్ శ్రీవాస్తవను గుంటూరు జాయింట్ కలెక్టరుగా, సి యశ్వంత్ కుమార్‌రెడ్డిని పార్వతీపురం జాయింట్ కలెక్టరుగా నియమించారు. అక్కడ ఉన్న జెసి శోభికను పార్వతీపురం ఐటిడిఎ పిఒగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న శ్రీపూజను పాడేరు ఐటిడిఎ పిఒగా నియమించారు. వెయిటింగ్‌లో ఉన్న కెఆర్ కల్పశ్రీని సిసిఎల్ఎలో విజిలెన్స్ జాయింట్ సెక్రటరీగా పోస్టింగ్ ఇచ్చారు. బచ్చు స్మరణ్‌రాజ్‌ను రంపచోడవరం ఐటిడిఎ పిఒగా పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ పనిచేస్తున్న కట్టా సింహాచలానికి ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

# వరద వణుకులో ఉత్తరాది



ఢిల్లీ శివార్లలో యమునా నది ఉధృతికి నీటమునిగిన కాలనీలు

### ఢిల్లీ, రాజస్థాన్, కాశ్మీర్, పంజాబ్, హిమాచల్‌లో భారీ వర్షాలు

**ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్న యమున, సరయు**

**పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టిన ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఉత్తరాది రాష్ట్రాలను జోరు వానలు వణికిస్తున్నాయి. దిల్లీ, జమ్మూకశ్మీర్, పంజాబ్‌లలో వరద ప్రభావం తీవ్రంగా ఉంది. దిల్లీలో యమునా నది ప్రమాద స్థాయి 205.33 మీటర్లు దాటి ప్రవహిస్తోంది. పాత రైల్వే వంతెన వద్ద యమునా నది ప్రవాహం 207 మీటర్లకు చేరుకుంది. దీనివల్ల నిగమ్‌బోధ్ ఘాట్, యమునా బజార్ ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. కాళిందికుంజ్‌లోని పలు ప్రాంతాలు, విశ్వకర్మ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వదరలు అతలాకుతలంచేస్తుండటంతో లోతట్టు ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఓల్డ్‌ఉస్మాన్‌పుర్, ఓల్డ్ గడీ మాండూ గ్రామాల్లోకి వరద చేరడంతో 2500 మందిని, వారి పెంపుడు జంతువులను సురక్షితప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాలప్రజల్ని నాలుగు బృందాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. మరో 18 బృందాలు సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యమునా నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నోయిడా సెక్టార్ 167 సమీపంలోని ప్రాంతాలు జలమయమయ్యాయి. సరయూ నది కూడా ఉద్ధృతంగా ప్రవహిస్తుండగా పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. అటు రాజస్థాన్‌లోనూ జోరు వానలు కురుస్తున్నాయి. జైపుర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. టోంక్ రోడ్ సమీపంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. పంజాబ్, హరియాణాల్లోనూ వర్షాలు దంచికొడుతున్నాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రిని పడవల ద్వారా చేరవేస్తున్నారు. జిరాక్‌పుర్‌లో భారీ వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంజాబ్‌లో వరదల కారణంగా మృతుల సంఖ్య 30కి చేరింది. హరియాణాలోని ఘగ్గర్ నదిలో నీటిమట్టం భారీగాపెరిగింది. చండీగఢ్‌లో >>2

# జిఎస్టీ సంస్కరణలు దసరా గిఫ్ట్



### ప్రజలకు దీపావళి కానుక కూడా ఇస్తాం

**చిన్నపిల్లల మిఠాయిలపైనా సుంకాలు వేసిన చరిత్ర కాంగ్రెస్‌దే!**

### విపక్షాల విమర్శలకు చెక్‌పెట్టిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జిఎస్టీలో తెచ్చిన తాజా సంస్కరణలపై స్పందించిన మోడీ విపక్షాలపై ధ్వజమెత్తారు. ప్రతి ఉత్పత్తి, వస్తువుపైనా కాంగ్రెస్ విపక్షాలు పన్నులువేసాయని, చిన్నపిల్లల వస్తువులు, చాక్లెట్లు మిఠాయిలను కూడా వదల్లేదని ఆయన ఆరోపించారు. నిత్యావసరాలు ఆహారం, వైద్యరంగంలోని మందులపైనా అత్యధిక పన్నులు వేసారని ఆరోపించారు. 2014లో తాను అధికారంలోకి రాకముందు కిచెన్‌లో వాడుకునే సామగ్రి, వ్యవసాయ ఉత్పత్తులు, మందులు, జీవితబీమా వంటి అన్నింటిపైనా పన్నులు ఎలాంటి మినహాయింపులేకుండా విధించారని ఆరోపించారు. టూత్‌పేస్ట్, సబ్బులు, హెయిరాయిల్‌లను 27శాతం పన్నులువేసారని, 18 నుంచి 28శాతం ఆహారం తినడానికి వాడే ప్లేట్లు, కప్‌ప్లేట్లు, స్పూన్లు, చివరకు పండ్లపొడిమీదకూడా 17శాతం పన్నువేసారన్నారు. ఇక చిన్నపిల్లలు తినుబండారాలపైనా కాంగ్రెస్ ప్రభుత్వం 21శాతం పన్నులువేసిందని దుయ్యబట్టారు. కోట్లాదిమంది ప్రజలు విభిన్న రంగాల నిపుణులు 17శాతానికి పన్ను తగ్గించాలనికోరారు. లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు స్వయం ఉపాధికి 16శాతం సుంకాలు వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇళ్లనిర్మాణమే కష్టంగా మారిందని, 29శాతం సిమెంట్‌పై పన్నులువేసారన్నారు. అలాగే >>2

కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం 2

05-09pg2exHMNWJQEKBVT GNT_05-09pg2exHMNWJQEKBVT.qxd 9/5/2025 12:18 AM Page 1





అనంతనాగ్‌లో గురువారం నీట మునిగిన పలు కాలనీలు

## శ్రీశైలం నుంచి భారీగా లీకేజి

>> తగ్గడంతో గేట్లు మూసివేశారు. ప్రస్తుతం జలాశయంలో 883.20 అడుగులు, నీటినిల్వ 205.6627 టీఎంసీలుగా నమోదైంది. ఎగువ నుంచి( జూరాల, సుంకేసుల) 1,73,883 క్యూసెక్కుల వరద వస్తోంది. విద్యుదుత్పత్తి చేస్తూ 66,568 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

## 80 పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సీ సన్నాహాలు

>> తెలిపారు. అలాగే గ్రూప్2కు సంబంధించి 1,634 మంది అభ్యర్థుల కంటిచూపు, 24 మంది వినికిడి సామర్థ్యానికి సంబంధించిన వైద్య నివేదికలు కూడా రావాల్సి ఉందని వివరించారు. ఫలితాలపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వదంతులను నమ్మవద్దని అభ్యర్థులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక అటవీ శాఖ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి మాట్లాడుతూ.. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు ఈ నెల 7వ తేదీన స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు రాజాబాబు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 287 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు ఓఎంఆర్ షీట్‌పై వివరాలను జాగ్రత్తగా నింపాలని, వైట్‌నర్ వాడినా లేదా సమాధానాలు చెరిపివేసినా ఆ పత్రాలను పరిగణనలోకి తీసుకోబోమని హెచ్చరించారు. ప్రతి మూడు తప్పు సమాధానాలకు ఒక నెగటివ్ మార్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## 3 నెలల ముందే స్థానిక ఎన్నికలు!

>> అధికారుల నియామకం పూర్తి చేయాలి.నవంబరు 16 నుంచి 30 లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు,ఈవీఎంలు సిద్ధం చేయడం,సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబరు 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి.డిసెంబరు చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి.2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి,అదే నెలలో ఫలితాలు ప్రకటించాలి.

## నేడు మదగడ గిరిజన గ్రామానికి డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 5వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు వ్యాలీ మండలం, మదగడ గిరిజన గ్రామాన్ని సందర్శిస్తారు. మదగడ గ్రామస్తులు నిర్వహించుకునే ఆదివాసీ సంప్రదాయ ఉత్సవం బలి పొరోబ్ లో పాల్గొంటారు. మదగడ గ్రామ పంచాయతీ పరిధిలో మాత్రమే 12 రోజులపాటు నిర్వహించే బలి పొరోబ్ ఉత్సవాలు గత నెల 25వ తేదీన ప్రారంభమయ్యాయి. అల్లూరి జిల్లాతోపాటు మన్యం జిల్లా, ఒడిశా రాష్ట్ర ఆదివాసీలు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గిరి పుత్రుల ఆహ్వానం మేరకు చివరి రోజు ఉత్సవాలకు ప్రవన్ కళ్యాణ్ గారు హాజరవుతారు.

## మద్యం కుంభకోణంలో సజ్జల భార్గవ్‌రెడ్డి పాత్ర కీలకం!

### 12 కంపెనీల్లో సిట్ సోదాలు

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న భీమ్ స్పేసెస్ ఎల్ఎల్‌పీ సంస్థ చిరునామాకు వెళ్లి తనిఖీలు చేయగా అక్కడ ఈషా ఇన్‌ఫ్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట మరో కంపెనీ కూడా ఉన్నట్లు తేలింది. భీమ్ స్పేసెస్ ఎల్ఎల్‌పీలో సజ్జల భార్గవరెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చంద్రపతి ప్రద్యుమ్న డైరెక్టర్లుగా ఉన్నారు. ఈషా ఇన్‌ఫ్రా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లోనూ ప్రద్యుమ్న డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం ముడుపుల సొమ్మును ఈ కంపెనీల ద్వారా రూటింగ్ చేసినట్లు సిట్ అనుమానిస్తోంది. ఎర్రచందనం స్మగ్లర్, చిత్తూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌ఛార్జి, ఆ పార్టీ తరపున గత ఎన్నికల్లో పోటీచేసిన విజయానందరెడ్డికి చెందిన నిఖిలానంద అపార్ట్‌మెంట్‌లో సిట్ బృందాలు బుధవారం సోదాలు చేశాయి. అపార్ట్‌మెంట్ పైభాగంలో ఆయన ఇల్లు, కింద కార్యాలయం ఉన్నాయి. సోదాలు చేసినప్పుడు ఆయన కార్యాలయంలో లేరు. సీఎంఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ చిత్తూరు నలందానగర్ బీవీరెడ్డి కాలనీలోని నిఖిలానంద అపార్ట్‌మెంట్, డోర్ నంబర్ 2 -1251-4 చిరునామాతో రిజిస్టర్ కావడంతో సిట్ బృందాలు అక్కడికి వెళ్లి తనిఖీలు చేశాయి. అయితే అక్కడ సీఎంఆర్ ప్రాజెక్ట్స్‌కు బదులుగా వెల్‌టాస్క్ ఫుడ్ అండ్ బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో బోర్డు ఉంది. ఆర్‌ఓసీలోకి వెళ్లి వివరాలు పరిశీలిస్తే అసలు ఆ పేరుతో కంపెనీయే లేదని తేలింది. ఆ బోర్డులో పేర్కొన్న కంపెనీ ఐడెంటిఫికేషన్ నంబర్ కూడా బోగసేనని వెల్లడైంది. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని విచారించి పత్రాలు, కంప్యూటర్లలోని సమాచారాన్ని విశ్లేషించగా అక్కడి నుంచి దాదాపు పదికి పైగా కంపెనీలు, సంస్థలు నడిపిస్తున్నట్లు సిట్ బృందాలు గుర్తించాయి. ఇక సీఎంఆర్ ప్రాజెక్ట్స్, ముక్కోటి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నిఖిలానంద లాజిస్టిక్స్, ఎంఏసీ గ్రానైట్స్, సోను గ్రానైట్స్, రాజ్ గ్రానైట్స్, ఎంఎస్‌జే ఎక్స్‌పోర్ట్స్, నిఖిలానంద డెవలపర్స్, శ్రీసాయి కన్వెన్షన్ సెంటర్, గౌతమిసాయి ఫైనాన్స్ కంపెనీలు ఆ కార్యాలయం నుంచి నడుస్తున్నాయి. ఇవన్నీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మోహిత్‌రెడ్డి, విజయానంద రెడ్డివే. నిఖిలానంద అపార్ట్‌మెంట్ కూడా విజయానందరెడ్డిదే. ఈ సంస్థల ద్వారా మద్యం ముడుపుల సొమ్ము రూటింగ్ చేసినట్లు సిట్ భావిస్తోంది. వైఎస్సార్సీపీ హయాంలో మద్యం డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు మద్యం రవాణా కాంట్రాక్టును నిఖిలానంద లాజిస్టిక్స్ నిర్వహించింది. ఈ కంపెనీ విజయానందరెడ్డిదే. ఈ కంపెనీ ముసుగులో భారీగా దోచుకున్నట్లు సిట్ వివరాలు సేకరించి ఆ సొత్తు ఎవరెవరికి, ఎలా చేరిందనేదానిపై ఆరా తీస్తోంది. మద్యం కుంభకోణం కేసులో ఎప్పుడైనా తనిఖీలు, సోదాలు చేసినా సరే సీఎంఆర్ ప్రాజెక్ట్స్, నిఖిలానంద లాజిస్టిక్స్ వంటివాటి గుట్టు బయటకు రాకుండా ఉండేందుకు అసలు లేని సంస్థ పేరుతో బోర్డు పెట్టినట్లు సిట్ అధికారులు దర్యాప్తులో తేలింది.ఏపీ లిక్కర్ స్కాం కేసు రాజ్ కెసిరెడ్డి ఆస్తుల జప్తునకు ప్రభుత్వం అనుమతి. చెవిరెడ్డి భాస్కరరెడ్డి స్వగ్రామమైన తుమ్మలగుంట చిరునామాతో ఉన్న ఇల్లు, కార్యాలయాల్లో తనిఖీలు చేయడానికి సిట్ బృందాలు ప్రయత్నించగా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో మోహిత్‌రెడ్డిని దర్యాప్తు బృందాలు సంప్రదించాయి. ఆ కంపెనీలన్నీ ఎన్నికల తర్వాత మూసేశామని వాటి రికార్డులు కావాలంటే తాను ఇస్తానని, ప్రస్తుతం తాను విజయవాడలో ఉన్నానని మోహిత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## పక్షి ఢీకొని నిలిచిపోయిన ఎయిరిండియా విమానం

**గన్నవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** గన్నవరం విమానాశ్రయంలో తృటిలో పెను ప్రమాదం తప్పింది. విమానం టేకాఫ్ అయ్యే సమయంలో పక్షి ఢీకొట్టడంతో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించి విమానాన్ని నిలిపివేయటంతో ప్రమాదం తప్పింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం బెంగుళూరు నుండి గురువారం ఉదయం 7.45 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంది. తిరుగు ప్రయాణంలో 100 ప్రయాణికులతో బయలుదేరిన విమానం గన్నవరం విమానాశ్రయంలో టేకాఫ్ కు రన్‌వేపై స్పీడ్ అందుకునే క్రమంలో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. ప్రమాదాన్ని గమనించి అప్రమత్తమైన పైలట్ విమానానికి అత్యవసర బ్రేక్‌లు వేసి నిలిపివేసారు. వేగం అందుకుంటున్న క్రమంలో బ్రేక్‌లు వేయటంతో విమానం కుదుపులకు గురయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర అందోళన చెందగా విమానం నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన పైలట్ విమానాన్ని టాక్సీవేలోకి తీసుకువచ్చి నిలిపివేసారు.విమానంలోని ప్రయాణికులందరినీ టెర్మినల్ భవనంలోకి తరలించారు.కొంతమంది ప్రయాణికులు తమ ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకోగా మిగిలిని వారిని వేరే విమానంలో హైదరాబాద్ మీదుగా బెంగుళూరుపంపించారు. దెబ్బతిన్న విమానానికి మరమత్తులు చేపట్టారు.

## చవితి వేడుకల్లో అపశ్రుతి డ్యాన్స్ చేస్తూ 22 యేళ్ల యువకుడు మృతి!

**విజయనగరం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయనగరం జిల్లా కేంద్రంలో జరుగుతున్న చవితి వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. వేడుకల్లో భాగంగా చెవులు దద్దరిల్లేలా వినిపిస్తున్న డీజే సౌండ్ మరో ప్రాణాన్ని బలి గొంది. అది కూడా నిండా పాతికేళ్ళు కూడా నిండని యువకుడిని బలి తీసుకుంది. జిల్లా కేంద్రంలోని బొబ్బాదిపేటలో వినాయక నిమజ్జనంలో డీజే సౌండ్ బాక్సుల ముందు డాన్స్ చేస్తూ బొబ్బాది హరీశ్ (22) అనే యువకుడు ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. హుటాహుటిన ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. అప్పటికే అతడి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆస్పత్రికి వచ్చేటప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అతడు ఇటీవల క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగం కూడా సాధించాడు. సంబరాల సంగతి ఎలా ఉన్నా డీజేలో వచ్చే భారీ శబ్దాల ధ్వని గుండెపై ఎఫెక్ట్ చూపిస్తుందని వైద్యులు పదే పదే హెచ్చరిస్తున్నారు.

## వారం - వర్జ్యం

05-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.3.11
శ్రవణ రా.11.34
వర్జ్యం : రా.3.27-తె.5.00
దు.ఉ.8.25-9.15, 2) మ.12.32-మ.1.22
శుభసమయం : ఉ.6.30-7.15,సా.7.30-8.10
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీకు సానుకూల పడని వ్యవహారాలు అనూహ్యంగా సానుకూలపడతాయి.

**వృషభం:** సమాజంలో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించడానికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసుకొంటారు.

**మిథునం:** తనఖాలో ఉంచిన డాక్యుమెంట్లను విడుదల చేసుకుంటారు. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులకు సైతం సహాయ సహకారాలు అందించగలుగుతారు. వస్తు సేకరణ.

**సింహం:** వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి. వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కన్య :** వీసా పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. రాజకీయ విభేదములకు ఆస్కారమున్నది. జాగ్రత్త వహించండి.

**తుల :** స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. పంచాయితీలు మధ్యవర్తిత్వము రాణించరు.

**వృశ్చికం:** వ్యతిరేక వాతావరణంలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** నష్టం రావలసిన చోట నష్టం రాదు. స్పెక్యులేషన్ మధ్యస్తంగా ఉంటుంది.

**మకరం:** కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురి చేసినా, ఆచరణలో చెడుఫలితాలను మాత్రం ఇవ్వదు.

**కుంభం:** విదేశాలలోని మీ బంధుమిత్ర వర్గ సహాయసహకారాలు అందుతుంటారు.

**మీనం :** ముఖ్యమైన జఠిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రజలందరికి ఆరోగ్య బీమా

>> పీఎం జేఏవై డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ స్కీమ్ హైబ్రెడ్ మోడ్‌లో యూనివర్శియల్ హెల్త్ పాలసీ తయారీ అమలుకు మంత్రిమండలిలో ఆమోదం తెలిపింది టెండర్ కమిటీలో స్వల్ప మార్పులు చేసి ప్రీబిడ్‌కు ఆమోదం తెలిపింది. జనవరి 1, 2025 తర్వాత చేయాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకోంది. ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965, ఏపీసీఆర్డీఏ యాక్ట్ 2014, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ 2016లను సవరణ చేయడంతోపాటు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్ జారీ ద్వారా యూఎల్బీ, యూడీఏ, ఏపీసీఆర్డీఏ రాజధాని ప్రాంతం మినహాయించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు ఫీనలైజేషన్ చేస్తూ రెగ్యూలరైజ్‌కు అవకాశం కల్పించింది ఆగస్టు 28వ తేదీన నిర్వహించిన ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా మదర్ డెయిరీ ఫ్రూట్ అండ్ వెజిటేబుల్ ప్రైవేట్ లిమిటెడ్, ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లకు కేబినెట్ ఆమోదం తెలపనుంది.

ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యేలా చూసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, అధాని విల్మర్ లిమిటెడ్, ధైరోమర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ సై బయో ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్, పట్టాడి ఆగ్రోఫుడ్స్‌లకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహం అందజేయడంపై చర్చించి నిర్ణయం తీసుకుంది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా అపోలో టైర్స్ లిమిటెడ్ సంస్థ గ్రౌండింగ్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా వరాహ ఆక్వా ఫామ్స్ , అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రపెన్యూర్స్ ఆఫ్ ఇండియా, జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతిపాదనల ద్వారా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేటు ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేట్ మెగా ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఇఫ్కో కిషాన్ సెజ్ లిమిటెడ్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

**పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు**

కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్దతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు.

ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సిపట్నం, బాపట్ల , పార్వతీపురంలో నూతనంగా పది మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు పీపీపీ మోడ్‌లో కేబినెట్ ఆమోదించింది. వీటిలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందులలో ఫేజ్1లో పీపీపీ మోడ్‌లో చేపట్టాలని నిర్ణయం తీసుకోంది మిగిలిన ఆరు మెడికల్ కళాశాలలకు ఫీజిబిలిటీ రిపోర్ట్, డ్రాఫ్ట్ ఆర్‌పీఎఫ్, కనెక్షన్ అగ్రిమెంట్ ఆమోదం తెలిపింది. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టు నివారణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు.

భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించ కూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది.

తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు.

**కేంద్రానికి అభినందనలు తెలిపిన కేబినెట్**

జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ సామాన్య,మధ్యతరగతి వర్గాలకు అత్యంత ప్రయోజనకరమన్నారు.

**ఎరువుల లభ్యత అంశంలో అప్రమత్తంగా వ్యవహరించండి**

మంత్రి వర్గ సమావేశం ముగిసిన సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులతో మాట్లాడుతూ మనం రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల లభ్యతను కల్పించామన్నారు.ఈ విషయంలో మంత్రులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ఎరువులు రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.



న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో గురువారం సింగపూర్ ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్, ప్రధాని మోడీ సమక్షంలో ఇరు దేశాల మధ్య జరిగిన ఎంఒయులు మార్చుకుంటున్న విదేశాంగ మంత్రులు

## నేడు ప్రధానితో మంత్రి లోకేష్ భేటీ

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈరోజు రాత్రికి ఢిల్లీ చేరుకోనున్న ఆయన రాత్రి అక్కడే బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం ఆయన ప్రధాని మోడీతో సమావేశమై ఏపీలో జరిగిన యోగాంధ్ర నిర్వహణపై మోడీకి వివరించనున్నారని సమాచారం. యోగాంధ్ర పై తయారు చేసిన బుక్‌ను ఈ సందర్భంగా ప్రధాని మోడీకి లోకేష్ అందజేయనున్నారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయాలపై కూడా ఆయన మోడీతో చర్చించే అవకాశం ఉంది. ప్రధాని మోడీతో సమావేశం తర్వాత.. తిరిగి వచ్చి అమరావతిలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో లోకేష్ పాల్గొననున్నారు.

## వరద వణుకులో ఉత్తరాది

>> జకీర్ హుస్సేన్ రోస్ గార్డెన్ వద్ద వరద పరిస్థితి తీవ్రంగా ఉంది. పంచ్‌కులలో పాఠశాల విద్యార్థులు వెళ్తున్న వాహనంపై చెట్టు విరిగిపడి, పలువురికి గాయాలయ్యాయి. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ఎగువప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. అఖ్నూర్‌లో చీనాబ్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. సమీపంలోని గర్ఖాల్ గ్రామంలోకి భారీగా వరద చేరగా పెద్ద సంఖ్యలో ఇళ్లు నీట మునిగాయి. సుమారు 50 మంది వరదల్లో చిక్కుకోగా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. ఉధంపూర్‌లోని ధార్ద్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి జమ్మూశ్రీనగర్ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఆర్మీ, విదీళినీ, శీదీళినీ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఛత్తీస్‌గఢ్ బలరాంపుర్ జిల్లా ధనేష్‌పుర్ గ్రామంలో ఓ చిన్న డ్యామ్ కూలి ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు గల్లంతయ్యారు. మరో ముగ్గురు గాయపడ్డారు. ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోందని మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని.. అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా మంగళవారం రాత్రి లుత్తీ డ్యామ్‌కు వరద పోటెత్తి కొంత భాగం దెబ్బతిందని అధికారులు తెలిపారు. ఈ కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి ప్రాణ నష్టం వాటిల్లినట్టు చెప్పారు. లుత్తీ డ్యామ్‌ను 1980వ దశకం ప్రారంభంలో నిర్మించారని, ఆకస్మిక వరదల వల్ల డ్యామ్‌కు సమీపంలోని ఇళ్లు, పంటపొలాలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. వరదలతో అతలాకుతలం అవుతున్న జమ్మూకశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు వెంటనే ప్రత్యేక సహాయక ప్యాకేజీ ప్రకటించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. ఇళ్లను, తమ కుటుంబాలను రక్షించుకునేందుకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే బాధగా ఉందని ఓ వీడియో విడుదల చేశారు. ప్రజలను రక్షించటం ప్రభుత్వ బాధ్యత కాదా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పంజాబ్‌లో వరదలు భారీ నష్టాన్ని కలిగించాయని రాహుల్ అన్నారు. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో కూడా పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం సాయం రాష్ట్రాలకు అత్యంత అవసరమని చెప్పారు.

## కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరానికి సమీపంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. తీవ్ర అల్పపీడనం...పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ గురువారం నాటికి ఉత్తర ఒడిశా,ఝార్ఖండ్,ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనించే అవకాశముందని భారత వాతావరణ విభాగం పేర్కొంది. వీటి ప్రభావంతో గురువారం రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు,మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవచ్చని తెలిపింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని అమరావతి వాతావరణ కేంద్రం,విపత్తుల నిర్వహణ సంస్థలు పేర్కొన్నాయి. అనకాపల్లి,విశాఖపట్నం, కాకినాడ, విజయనగరం, పార్వతీపురం,మన్యం,ఏలూరు తదితర జిల్లాలలో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. అత్యధికంగా సాయంత్రం ఆరుగంటల వరకు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో 54 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## జిఎస్టీ సంస్కరణలు దసరా గిఫ్ట్

>> ప్రయాణాలుచేయడం కూడా మధ్యతరగతికి భారంగా ఉండేదని, హోటల్ గదులపై 14శాతం సుంకాలు వేసారన్నారు. ఎయిర్‌కండిషనర్లు, టెలివిజన్, ఫాన్ ఇలా అన్ని అవసరమైన ఉత్పత్తులపైనా 31శాతం పన్నులు వేసిన అంశాన్ని గుర్తుచేసారు. 2014కి ముందు రైతుల వ్యవసాయం చేయడమే కష్టంగా ఉండేదని, వారికి లాభాలు చాలా తక్కువగా వచ్చేవన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తులనుంచి భారీ మొత్తం పన్నులు, సుంకాలు వసూలుచేసిందన్నారు. ఇపుడు హేతుబద్దీకరణ ద్వారా జిఎస్టీ కేవలం రెండే రెండు శ్లాబులు తెచ్చామని, అవి ఐదుశాతం, 18శాతంగా ఉంచినట్లు చెప్పారు. సామాన్యులు వాడుకునే 90శాతం ఉత్పత్తులన్నీ ఐదుశాతంలోనే ఉన్నాయని, మిగిలిన ఉత్పత్తులను 18శాతంలో ఉంచినట్లు ఆయన గుర్తుచేసారు. ప్రాణాధారమందులు, జీవితబీమా, ఆరోగ్యబీమా, ప్రాణాధార మందులు, ఆహార ఉత్పత్తులు, డెయిరీ ఉత్పత్తులు బ్రెడ్ వంటి వాటినికూడా పన్నురహితంచేసినట్లు చెప్పారు. ఈ దీపావళి ప్రజలకు డబుల్ బొనాంజా తెచ్చిందని అన్నారు. నవరాత్రి మొదటిరోజునుంచే ప్రజలు కొత్తజిఎస్టీ ప్రయోజనాలు పొందుతారన్నారు. వచ్చే ధన్‌తేరస్ కూడా ప్రజలకు గుడ్‌న్యూస్‌చెపుతుందని స్వతంత్రభారతావనిలో ఇది అత్యంత పెద్ద ఎత్తున చేపట్టిన సంస్కరణ అనిమోడీ చెపుతూ విపక్షాల విమర్శలకు చెక్‌పెట్టారు. ఎనిమిదేళ్ల తర్వాత ఇపుడు తగ్గించాలని జ్ఞానోదయం అయిందని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, ఎనిమిదేళ్ల తర్వాత గుర్తుకువచ్చిందా అంటూ కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం వంటినేతలు చేసిన విమర్శలకు మోడీ చెక్‌పెట్టారు. హటాత్తుగాచేపట్టిన నిర్ణయాల వెనుక ఆంతర్యం ఏమిటని దేశంలో అనేక సమస్యలు చుట్టుముడుతుండగా అర్జంటుగా జిఎస్టీ సంస్కరణలపైనే ఎందుకు ఫోకస్‌పెంచారన్నారు. కేవలం బీహార్ ఎన్నికలకోసమే ఇలాంటి నిర్ణయాలు అమలుచేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విధించిన 50శాతం సుంకాలను భర్తీచేసుకోడానికే ఈ చర్యలు అంటూ విమర్శించిన సంగతి తెలిసిందే.

# తురకపాలెంకు కదిలిన అధికార యంత్రాంగం

>> తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ బదులిస్తూ ప్రభుత్వం నుండి చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీయంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ మాట్లాడుతూ తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా మరణాలు ఎక్కువగా వున్నాయని , ప్రభుత్వం మెడికల్ టీం ను పంపి గ్రామంలో ఎంత మంది చనిపోయారు , ఏ వ్యాధి కారణంతో చనిపోయారు , ఏఏ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారు తదితర అంశాలపై నివేదిక తీసుకోవడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన సంభవించే సహజ మరణాల కన్నా జూలై , ఆగష్టు మాసాలలో ఎక్కువ మరణాలు సంభవించినందున ఇందుకు గల కారణాల అన్వేషణ కోసం జీజీహెచ్ , గుంటూరు మెడికల్ కళాశాల నుండి డాక్టర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 14 టీములను జనరల్ మెడిసిన్ , బయోకెమిస్ట్రీ , పాథాలజీ , మైక్రో బయోలాజీ , తదితర ఆరు విభాగాల నుండి బృందాలను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు రెగ్యులర్ మెడికల్ స్టాఫ్ , ఆశా వర్కర్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఈ టీములన్ని ఈ నెల రెండవ తేదీ నుండి గ్రామంలో ఇంటింటికి మరియు మెడికల్ క్యాంప్ వద్ద సర్వే చేపట్టడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో 870 గృహాలు వున్నాయని , ఇప్పటి వరకు 400 గృహాలను సర్వే చేయడం జరిగిందని , మిగిలిన గృహాలను రెండు రోజులలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మరణాలు ఇక్కడే ఎక్కువగా ఎందుకు జరుగుతున్నాయో మల్టీ డిపార్ట్మెంట్ ఎనాలసిస్ చేపట్టడం జరుగుతున్నదన్నారు. వాటర్ శాంప్లిల్స్ టెస్టింగ్ కు ఇవ్వడం జరిగిందని , కెమికల్ ఎనాలసిస్ రిపోర్ట్ సాధారణంగానే వుందన్నారు. బ్యాక్టీరియ లాజికల్ రిపోర్ట్ అందవలసి వుందన్నారు. సాయిల్ టెస్ట్ కూడా చేపట్టడం జరిగిందన్నారు. మరణాలకు గల కారణాలు తెలియాలంటే మూడు రోజులు సమయం పడుతుందన్నారు. గ్రామంలో ఎవరికైతే జ్వరం వుంటుందో వారికి బ్లడ్ కల్చర్ , యూరిన్ కల్చర్ పరీక్షలు నిర్వహించడం జారుగుతుందన్నారు. గ్రామంలో శానిటేషన్ పై యంపీడీఓలు, డీపీఓ సిబ్బందితో ఏర్పాటు చేసిన టీములు గ్రామస్తులతో కలసి గ్రామంలోని డ్రైన్స్ , ఖాళీ స్థలాలను శుభ్రం చేసేలా అవగాహన కల్పిస్తున్నాయన్నారు. గ్రామంలోని మహిళలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని , వారు కోరిన విధంగానే బోరు వాటర్ బయటకు పంపకుండా గ్రామంలోనే వినియోగించేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అదే విధంగా బెల్ట్ షాప్ లపై ఎక్సైజ్ , పోలీసు శాఖ వారిని అప్రమత్తం చేయడం జరుగుతుందని , నిబంధనలకు విరుద్ధంగా వ్యహరించే వారిపై కేసులు నమోదు చేయడం జారుగుతుందన్నారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో వున్న భయాలను పోగొట్టేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. క్వారీ నుండి ఏర్పడే పొల్యూషన్ ను అధ్యయనం చేయడానికి టీమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారికి సంబంధించి మెడికల్ బిల్స్ చెల్లింపుకు సీయంఆర్ఎఫ్ కు పంపడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా , పత్రికలలో ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా నిరాధార వార్తలు వ్యాప్తి చేయకుండా వుండాలని కోరుతున్నానన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు , జెడ్ పీ సీఈఓ జ్యోతిబసు , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , డిపిఓ నాగసాయి కుమార్ , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు గ్రౌండ్ వాటర్ , మెడికల్ , పంచాయితీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**తురకపాలెంలోని మరణాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలి-మంత్రి శ్రీ సత్యకుమార్**

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలుసర్వైలెన్స్ఖి వ్యవస్థను పటిష్ఠం చేయాలి,తురకపాలెం మరణాలపై మంత్రి సమీక్ష.. గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జులై నుంచి సెప్టెంబరు 3వ తేదీ మధ్య 23 మరణాలు జరిగినప్పుడు.. అప్రమత్తం కావడంలో వెనకబడకూడదన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణాలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ రఘునందన్ లతో మంత్రి సమీక్ష జరిపారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగుణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ న్యాయవాదుల పారితోషికంపై స్పష్టత

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసుల్లో అధికారుల తరపున వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాదులకు జీపీకి చెల్లించే పారితోషికం రెమ్యూనరేషన్ విషయంలో స్పష్టతనిస్తూ ప్రభుత్వం బుధవారం జిఓ జారీ చేసింది. కోర్టు ధిక్కరణ కేసుల్లో ఎంత మంది ప్రతివాదులు,అధికారులు ఉంటే అంతమంది తరపునా జీపీలు వేర్వేరుగా వకాలత్‌లు దాఖలు చేసినట్లు,ఒక్కో అధికారికి రూ.5వేల చొప్పున రెమ్యూనరేషన్ చెల్లించాలంటూ కొన్ని శాఖల నుంచి క్లెయింలు వస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ఆయా కేసుల్లో ముఖ్య శాఖకు సంబంధించిన అధికారి విషయంలోనే జిపి పారితోషికం చెల్లిస్తారని, ఎంతమంది ప్రతివాదులు ఉంటే వారందరికీ కాదని స్పష్టం చేసింది. బహుళ చెల్లింపులను నిలువరించేందుకు,చెల్లింపుల్లో ఒకే విధానాన్ని అనుసరించేందుకు...కోర్టు ధిక్కరణ కేసులలో సంబంధిత శాఖ...క్రియాశీలక మైనది,ముఖ్య మైనది అని తెలుపుతూ మిడిల్ లెవల్ ఆఫీసర్ హోదాకు తగ్గని అధికారి సర్టిఫికేషన్ ఇవ్వాలని పేర్కొంది. ఈ విధానాన్ని అన్ని శాఖలూ పాటించాలని స్పష్టం చేసింది.



# జీఎస్టీ శ్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం నిర్ణయంపై సిఎంచంద్రబాబు హర్షం

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు ట్వీట్ లో సీఎం సేట్కన్నారు. నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్యరంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయన్న సీఎం ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకం. సమాజంలోని వేర్వేరు వర్గాలకు ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందనీ పేర్కొన్న ముఖ్యమంత్రి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారికి అభినందనలు తెలియచేస్తున్నాననీ ట్వీట్ లో పేర్కొన్న ముఖ్యమంత్రి పౌరులకు ఉపకరించేలా తీసుకున్న ఈ నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ సంస్కరణలు పన్నుల వ్యవస్థను వ్యూహాత్మకంగా మార్చడంతో పాటు ప్రతీ భారతీయుడి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయనీ స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు.ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.. జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటుందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

జీఎస్టీపై కేంద్ర ప్రభుత్వం చేసిన సంస్కరణలు (బిళీగి ళ్లిిు) కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయని కొనియాడారు. ప్రజల సంక్షేమంపై స్పష్టమైన దృష్టితో ఈ సంస్కరణలను తీసుకు వచ్చినందుకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.1కోటి విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో ఒకటైన ఎస్వీప్రాణదాన ట్రస్ట్‌కు ఏకంగా ఓ దాత కోటిరూపాయలుపైగా విరాళం అందించాడు. తూర్పుగోదావరిజిల్లా వెలివెన్నుకు చెందిన శశి విద్యాసంస్థల అధినేత రవికుమార్ బురుగుపల్లి సంస్థ తరపున గురువారం ఉదయం ఈ భారీ మొత్తాన్ని అందజేశాడు. టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలసిన శశివిద్యాసంస్థల అధినేత రవికుమార్ దంపతులు 1,01,11,111 రూపాయలు విరాళాల డిడిని అందజేశాడు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.



# రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి : జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ



రైల్వే జోనల్ వినియోగదారుల సమావేశంలో మాట్లాడుతున్న జీఎం ఎస్‌కె శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** రైల్వే వినియోగదారుల సమస్యల పరిష్కారానికి దక్షిణ మధ్య రైల్వే అహర్నిషలు కృషి చేస్తుందని జనరల్ మేనేజర్,జెడ్ఆర్‌యూసిసి చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ,డిప్యూటీ జనరల్ మేనేజర్,కార్యదర్శి ఉదయ్‌నాథ్ కోట్లలు అన్నారు. రైల్ నిలయంలో నిర్వహించిన 76వ జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఏపి రాష్ట్రానికి చెందిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, అమలాపురం ఎంపి జీఎం హరీష్ బాలయోగి,సభ్యులు రవి అగర్వాల్,కె నాగేశ్వర్ రావు, ఎ వెంకట రంగయ్య తో పాటు మరో 17మంది సభ్యులు,దక్షిణ మధ్య రైల్వేకి చెందిన వివిధ విభాగాల ప్రధాన అధిపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, కార్యదర్శి ఉదయ్‌నాథ్ కోట్లలు సమావేశంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ రైల్వే జోన్ సాధించిన విశేష పనితీరును వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దక్షిణ మధ్య రైల్వే తొలి ఐదు మాసాల్లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒరిజినేటింగ్ రెవెన్యూను రూ.8,593కోట్ల స్థూల ఆదాయాన్ని అర్జించామని తెలిపారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60.4మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడంతో పాటు నిర్మాణంలో ఉన్న నూతన రైలు మార్గాలు మినహా వందశాతం విద్యుదీకరణ పూర్తి చేసామని,దక్షిణ మధ్య రైల్వే మీదుగా మొత్తం 6532రూట్ కి.మీలలో 4655రూట్ కి.మీలకు భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ తాజావర్షన్ 4.0మంజూరు చేయబడిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన,అనుసంధానం పెంపు గురించి వివరిస్తూ ప్రత్యేక శ్రద్ధతో మౌలిక సదుపాయాల అభివృద్దిని వేగవంతం చేశామని కాజీపేట-బల్హార్షా, కాజీపేట-విజయవాడ, విజయవాడ- గూడూరుల మధ్య ట్రిప్లింగ్ రైలు మార్గాలు చివరి దశలో ఉన్నాయన్నారు. జోన్‌లో 78స్టేషన్లలో సిసిటివి నిఘా వ్యవస్థ ఏర్పాటు, మరో 453స్టేషన్లకు ప్రతిపాదనలు జరుగుతున్నాయి. స్టేషన్ పునరాభివృద్ధి,ప్రయాణికుల సౌకర్యాలు, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 119స్టేషన్ల పునరాభివృద్ధి జరుగుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ బేగంపేట, కరీంనగర్,వరంగల్లు స్టేషన్లను మే 2025లో ప్రారంభించారని తెలిపారు. ప్రయాణికులకు అధునాతన సౌకర్యాలను అందించడంలో భాగంగా 208లిఫ్టులు, 92ఎస్కలేటర్లు ప్రస్తుతం పనిచేస్తున్నాయని, ఈ ఏడాది మరో 7లిఫ్టులు,4 ఎస్కలేటర్లను ప్రారంభించామని భద్రతా వేగవంతం చేశామని చెబుతున్నారు.

# పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

## - మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎటీ పరీక్షలకు హాజరయ్యే మైనార్టీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ (సిఇడిఎం) ఆధ్వర్యాన ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెగా డిఎస్‌సిలో సిఇడిఎం ఆధ్వర్యాన శిక్షణ పొందిన 152 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమశాఖ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే వివిధ ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే మైనార్టీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో నైపుణ్యం కలిగిన సిబ్బందితో శిక్షణ ఇస్తున్నామన్నారు. మెగా డిఎస్‌సి పరీక్షలకు సిఇడిఎం పర్యవేక్షణలో 1,780 మంది మైనార్టీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో 1,200 మంది అభ్యర్థులు అర్హత కంటే ఎక్కువ మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని విజయం సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన 152 మందిని ఆయన అభినందించారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎక్కువ మందికి సులభంగా సేవలు చేరేందుకు ఆన్‌లైన్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

# పాణ్యం-నంద్యాల మధ్య రైళ్ల నిర్వహణకు సిఆర్ఎస్ గ్రీన్ సిగ్నల్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గంలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పాణ్యం-నంద్యాల మధ్య పూర్తి చేసిన 14.53కి.మీల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాల ద్వారా రైళ్ల రాకపోకల నిర్వహణకు రైల్వే భద్రతా కమిషనర్ మాధవి పచ్చజెండా ఊపారు. తొమ్మిది దశల్లో చేపట్టిన ఈప్రాజెక్టును భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పటిష్టంగా సమర్థవంతంగా నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి దక్షిణ మధ్యరైల్వే నిర్మాణాల విభాగం సరికొత్త రికార్డును నెలకొల్పింది. దీంతో కేంద్ర పౌరవిమానయాన శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ మాధవి బృందం ఈ నెల 1న పాణ్యం-నంద్యాల మధ్య కొత్తగా నిర్మించిన డబ్లింగ్,విద్యుత్ రైలు మార్గాలను విస్తృత తనిఖీలు నిర్వహించి పలు సలహా, సూచనలతో అంచెలంచెలుగా నిర్ణీత వేగంతో రైళ్లు నడిపేందుకు అనుమతించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# నిమజ్జనోత్సవానికి కదిలిన వినాయకులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం గురువారం వినాయక నిమజ్జనోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పట్టణంలోని సుమారు 400 ప్రాంతాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఐదవ రోజు సుమారు 250 వినాయక ప్రతిమలను తెలుగుగంగ కాలవలో నిమజ్జనం చేసారు. గురువారం 9వ రోజు నిమజ్జనోత్సవానికి భారీ ఎత్తున ప్రధాన వినాయకులను నిమజ్జనానికి తరలింపు కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ముఖ్యంగా బేరివారి మండపం వద్ద వినాయకుని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో ఏర్పాటు చేసారు. ఇక్కడ లోక కళ్యాణార్థం సోమవారం గణపతి హోమాలను, నవగ్రహశాంతి హోమాలను భారీ ఎత్తున నిర్వహించారు.గురువారం సాయంత్రం నుంచి పట్టణంలో కోలా హాలంగా మారింది. బేరివారి మండపం వద్ద ప్రతిష్ఠించిన హంసవాహనంపై వినాయకుని అలాగే ఎపెండ్డి మండపం వద్ద ఏర్పాటు చేసిన పంచముఖ వినాయకుడు, ముత్యాలమ్మ గుడివీధిలోని కుమ్మరమిట్ట, సంతమైదానం, అలాగే మరి నాలుగుచోట్ల ఏర్పాటు చేసిన వినాయకులను నిమజ్జనానికి తరలించే కార్యక్ర మాలు చేపట్టారు. ఇదో సందడిగా మారింది. మరి కొన్ని చోట్ల వినాయకులను 11వ రోజు నిర్వహించుటకు నిర్ణ యించారు. వినాయక నిమజ్జ నోత్సవం సందర్భంగా యువకులు తలలకు కాషాయం రిబ్బన్లు ధరించి డిజె సౌండ్స్‌కు అనుకూలంగా నాట్యాలు చేస్తే స్టేప్‌లు వేసు కుంటూ ముందుకు సాగారు.జైబోలో గణపతి, గణపతి బొప్పా అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో యువకులతో పాటు సంప్రదాయ నృత్యాలను వినాయక ప్రతిమల ముందు ఏర్పాటు చేసారు. ఇక డిజెలో గాయకులతో హుషారు కల్పించే సినిమా పాటలతో సాగించారు. ఓవైపు సంప్రదాయ కోలాటాలు, భజనలతో శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడావీధులు దద్దరిల్లి పోయాయి. ఇక ప్రతి వినాయకుని ఎదురుగా ప్రసాదాల వితరణ అందించారు. బేరివారి మండపం వద్ద వినాయకుని రాష్ట్రబిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ఉదయం నుంచి అక్కడే ఉండి వినాయక ప్రతిమను కదిలించే ముందు పూజలు నిర్వహింపజేసారు.

ఆయనతో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి డివైయస్‌పి నరసింహా మూర్తి వన్‌టౌన్ సిఐ డి.గోపి, మాజీ మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థసారధి,మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గా ప్రసాద్,రామిశెట్టి సాయి, ఢిల్లి,రాజు రెడ్డి మురళి,సుబ్రమణ్యం ఉన్నారు.

# అశ్వవాహనంపై విహరించిన గణనాథుడు

**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి ఉభయదేవేరులతో కలసి అశ్వవాహనంపై కాణిపాకం పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అలరించారు. ఈకార్యక్రమానికి బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాదుల గోనుగుంట బలిజవంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉభయదారులచే ఉదయం స్వామివారికి అష్టోత్తర శతకలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి సిద్ది బుద్ది సమేత గణనాథుడు సర్వాలంకృతులై అలంకార మండపంలో వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ అర్చకస్వాముల పూజలందుకున్న అనంతరం రంగు రంగుల విద్యుద్దీపాలు, వివిధరకాల పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన అశ్వవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు వంటి సా ంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయహస్తం అందించారు. అసందర్భంగా భక్తులు నారికేళ కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు.

# పోలవరం పునరావాస కాలనీల మౌలిక వసతులకు రూ.739 కోట్లతో టెండర్లు

## - మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాత వార్తప్రతినిధి:** పోలవరం పునరావాస కాలనీల ఇళ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన కోసం రూ.739 కోట్లతో టెండర్లు పిలిచామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. పోలవరం నిర్మాణంతోపాటు భూసేకరణ, పునరావాసం పనులకు సమ ప్రాధాన్యమివ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ, పోలవరం పునరావాస పనులపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ.. వర్షాకాలం, భారీ వరదల్లో సైతం డివాటరింగ్ చేస్తూ పోలవరం పనులు జరుగుతుండటంపై విదేశీ నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. బట్రస్ డ్యామ్‌తో ఎగువ కాఫర్ డ్యామ్ సీపేజ్‌ను కంట్రోల్ చేసి పనులు చేయగలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్యాప్‌రాక్‌ఫిల్ పనులపై సంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్లు, అదే సమయంలో మోడల్ డ్యామ్‌ను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏజెన్సీతోపాటు స్వయంగా ఇరిగేషన్‌శాఖ ఏర్పాటు చేసిన క్వాలిటీ కంట్రోల్ లేబరేటరీ, నాణ్యత పరికరాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలవరం ఎడమ, కుడి కాల్వల కనెక్టవిటీస్‌కు గ్యాంట్రీస్ సంఖ్యను పెంచి 2026 జూన్ కల్లా పూర్తి చేసేలా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాల్వ పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. జాతీయ రహదారుల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి సాయిప్రసాద్, ఆర్‌అండ్‌ఆర్ కమిషనరు రామ్‌సుందర్‌రెడ్డి, అడ్వైజరు వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నరసింహామూర్తి, ఎస్ఇ, ఇఇలు, ఏజెన్సీ ప్రతినిధులు హాజరయ్యారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
శ్రీ బండి వెంకటేష్, తండ్రి: శ్రీనివాసరావు, ఫ్లాట్ ఎఫ్2, ఫ్రెండ్స్ ఎన్‌క్లేవ్, భాష్యం హాస్టల్ పక్కన, ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522034.
డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, గోరంట్ల బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత: శ్రీ బండి వెంకటేష్ (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 28,75,242/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 16.01.2025 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 03.04.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది హిందూ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.05.04.2025న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 16.01.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.28,75,242/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 సందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02.09.2025, ప్రదేశం:గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ. చుంచు వెంకట సాయి తేజస్వి, తండ్రి: చుంచు శ్రీనివాసరావు, 12-14-25, రజకపేట, 14వ వార్డు, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు (జిల్లా), పిన్-522124. (ఋణగ్రహీత).
2. శ్రీ చుంచు శ్రీనివాసరావు, తండ్రి: చుంచు వెంకటేశ్వర్లు, 12-14-25, రజకపేట, 14వ వార్డు, నిడుబ్రోలు, పొన్నూరు, గుంటూరు (జిల్లా), పిన్-522124. (సహ-ఋణగ్రహీత).
3. శ్రీ మేడా సత్యనారాయణరెడ్డి, తండ్రి: కోటి రెడ్డి, డి.నెం.2-3-11, ముళ్లవారివీధి, పొన్నూరు, గుంటూరు జిల్లా, పిన్-522124 (హామీదారు).
డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, పొన్నూరు బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత: శ్రీ. చుంచు వెంకట సాయి తేజస్వి (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.14,84,972.65/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 03.05.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 17.08.2023న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రజ్యోతి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.19.08.2023 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 03.05.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.14,84,972.65/- (అక్షరాల పద్నాలుగు లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 సందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు. ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02.09.2025, ప్రదేశం:గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s హితేష్ డ్రై ఫిష్ ఏజెన్సీస్, ప్రొప్రయిటర్: పి. రాంబాబు, డి.నెం: 6-101, పర్మపురం, కొత్తపాలెం, నిజాంపట్నం (ఋణగ్రహీత).
2. శ్రీమతి పెడసింగు నాగ లక్ష్మి, భర్త: రాంబాబు, డి.నెం: 6-101, పర్మపురం, కొత్తపాలెం, నిజాంపట్నం (హామీదారు).
డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, రేపల్లె బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత: M/s హితేష్ డ్రై ఫిష్ ఏజెన్సీస్, ప్రొప్రయిటర్: పి. రాంబాబు (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 18,67,537.70/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై ఏడు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 08.03.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 26.05.2023న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.01.06.2023న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 08.03.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 18,67,537.70/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై ఏడు వేల ఐదు వందల ముప్పై ఏడు రూపాయలు మరియు డెబ్బై పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 సందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02.09.2025, ప్రదేశం:గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
విజయపురి 5వ లేను ఎదురుగా, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీతలు: 1. శ్రీ తాళ్లూరి వర కుమారి (లేటు శ్రీ తాళ్లూరి జాదారయ్య యొక్క చట్టపరమైన వారసురాలు), తండ్రి: దేవదానం, 20-36-21/1, లైబ్రరీ రోడ్, చినరావూరు, తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522201, 2. శ్రీ తాళ్లూరి రవి (లేటు శ్రీ తాళ్లూరి జాదారయ్య యొక్క చట్టపరమైన వారసుడు), తండ్రి: దేవదానం, 20-36-21/1, లైబ్రరీ రోడ్, చినరావూరు, తెనాలి గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522201.
హామీదారు: శ్రీ గెర స్టీఫెన్, తండ్రి: యేసు రత్నం, 20-26-14/ఎ, చినరావూరు తెనాలి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522201.
డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, తెనాలి-II బ్రాంచ్, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత: శ్రీ తాళ్లూరి వర కుమారి (లేటు శ్రీ తాళ్లూరి జాదారయ్య యొక్క చట్టపరమైన వారసురాలు) (ఋణగ్రహీత పేరు), తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 14,30,720/- (అక్షరాల పద్నాలుగు లక్షల ముప్పై వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 03.01.2025 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 21.03.2025 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం సందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.22.03.2025 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 03.01.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 14,30,720/- (అక్షరాల పద్నాలుగు లక్షల ముప్పై వేల ఏడు వందల ఇరవై రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 సందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 02.09.2025, ప్రదేశం:గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమౌతాయి.

-టాల్‌స్టాయ్

# ధర్నాలతో సామాన్యులు విలవిల!

ఎంకిపెల్లి సుబ్బిచావుకు వచ్చిన్నట్లుంది ఎందరో నాయకులు ఆత్మబలిదానంతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తా రోకో, ధర్నాలు వంటి నిరసన కార్యక్రమాలు కొన్నిసార్లు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఏ నిబంధనలు అంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడపడితే అక్కడ అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా తమ సమస్య పరిష్కారం కోసం ఒక నిర్ధిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థముంది. అందుకు అన్ని వర్గాలు సహకరించాల్సిన అవసరం ఉంది. అదికూడా చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు, మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పుపట్టలేం. కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగాఇలాంటి కార్యక్రమాలు చేపడితే సామాన్య ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం. ఎవరికి ఏ సమస్యలు వచ్చినా రోడ్లమీదకు వచ్చేస్తున్నారు. రాకపోకలను స్తంభింప చేస్తున్నారు. గంటల తరబడి రోడ్ల మీదనే గడపడం ప్రయాణికులు తట్టుకోలేకపోతున్నారు. ఆస్పత్రిలో సరైన చికిత్స అందలేదనో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు పెరిగాయనో ఇక రకరకాల కారణాలతో ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా పది, ఇరవై మంది గుమ్మిగూడి రాకపోకలు స్తంభింప చేయడం మామూలైపోయింది. నగరాల్లోనే కాదు పట్టణాల్లోనూ కాదు, చివరకు పల్లెల్లో కూడా రోడ్డుకు అడ్డంగా వస్తున్నారు. పోలీసు స్టేషన్‌లో దౌర్జన్యం జరిగిందని, ఆ పోలీసు అధికారిపై చర్య తీసుకోవాలని ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు మూడుగంటలసేపు గ్రామస్తులు వాహనాలకు అంతరాయం కలిగించారు. ఇలా దేశవ్యాప్తంగా రాస్తారోకోలకు అంతేలేకుండాపోతున్నది. ఇందువల్ల ప్రయాణికులు ఎంత బాధపడుతున్నారో వారు గ్రహించడం లేదు. ముఖ్యంగా ఆస్పత్రికి వెళ్లే రోడ్డు సకాలంలో చేరుకోలేక వైద్యసహాయం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ప్రతి సమస్యకు సమ్మె రాస్తారోకోలు చేస్తే తప్ప ప్రభుత్వ దృష్టిని ఆకర్షించలేమనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడంతో ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. అసలు ప్రభుత్వాలు సకాలంలో చర్యలు తీసుకొని సమస్య పరిష్కారంవైపు అడుగులు వేస్తే ఇటువంటివి జరిగే అవకాశాలుండవు. తాజాగా తెలుగు రాష్ట్రాల్లో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి యూరియా అవసరం ఉందనే విషయం పాలకులకు తెలియందికాదు. కొరత లేకుండా చూసుకుంటామని హామీ కూడాఇచ్చారు. కానీ తీరా వరినాట్లు అన్నీ పూర్తయి యూరియా వేయాల్సిన తరుణంలో అధికారులు చేతులెత్తేశారు. దీంతో పలు రాష్ట్రాల్లోనూ ముఖ్యంగా తెలంగాణలో రైతులు రాత్రింబవళ్లు వేచిచూసి చివరకు ఎక్కడికక్కడ రాస్తారోకోలకు దిగారు. అన్నదాతలు ఎలాంటి సమస్యలు వచ్చినా తమలోతాము బాధపడడం తప్ప ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలు సహజంగా చేపట్టరు. కానీ వారు కూడా ఇప్పుడు ధర్నాలకు దిగారు. ఇలా రాస్తారోకోలు, ధర్నాలు చేస్తే తప్ప తమ సమస్యలవైపు పాలకపెద్దలు దృష్టి సారించరనే నమ్మకం వారిలో కూడా ఏర్పడింది. ఏదిఏమైనా ధర్నాలు, రాస్తారోకోలు రానురాను పెరిగిపోతున్నాయి. పేద, మధ్య తరగతి ప్రజల్లో వీటిపట్ల అసహనం కూడా పెల్లుబుకుతున్నది. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. ఎన్నో పోరాటాల అనంతరం మరెందరో మహానుభావుల అవిరామకృషి, త్యాగాలతో ఈ సమ్మె, నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు లభించింది. ఆనాటి సమ్మెలకు, నిరసన కార్యక్రమాలకు ప్రజల మద్దతు ఉండేది.ఎలాంటి కార్యక్రమాలు చేపట్టినా సాధ్యమైనంతవరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకునేవారు.కొందరు ఈ హక్కులను సద్వినియోగం చేసుకోవడం లేదేమోననిపిస్తున్నది. ఇక పార్టీల గురించి చెప్పాల్సిన పనిలేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒకతీరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక తీరుగా వ్యవహరిస్తున్నాయి. వ్యక్తిగత సమస్యలతో కూడా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది గ్రామాలకు కూడా పాకింది. గ్రామాల్లో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు శుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. అందువల్ల ప్రయాణికులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. చివరకు ఇంటి నుంచి బయలుదేరిన వారు గమ్యానికి చేరడానికి ఎంత సమయం పడుతుందో ఏ రాస్తారోకోలో ఇరుక్కుపోతారో, ఆ తర్వాత ట్రాఫిక్ ఎంతసేపటికి క్లియర్ అవుతుందో చెప్పలేని దుర్భర పరిస్థితుల్లో హైదరాబాద్ నగరవాసులు అల్లాడుతున్నారు. ముఖ్యంగా అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎంతో ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపనపడుతున్నవారు. విమానప్రయాణికులు, కార్యలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు అన్నింటికంటే ముఖ్యంగా పరీక్షల కాలంలో విద్యార్థులు పడుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. ఒకరేమిటి రాస్తారోకోలో ఇరుక్కొని లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం.సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఏమాత్రం తప్పులేదు.కాని దానికో పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకాని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏ రకంగా న్యాయం కాదు. పెద్దలందరూ విజ్ఞతతో ఆలోచించాల్సిన తరుణమిది.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఎక్కువ తక్కువలు, కుల, మత భేదాలు ఉండటం మానవ జాతికి అవమానకరం.



మహాత్మా గాంధీ

# ప్రజావాక్కు



### జాగ్రత్తే రక్షణ

ఇటీవలి కాలంలో పెట్టుబడుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన కొన్నికేసులు డిజిటల్ ప్రపంచంలో మనం ఎంత అప్రమత్తంగా ఉండాలో గుర్తు చేస్తున్నాయి. మోసగాళ్లు ప్రముఖ ఆర్థిక సంస్థల పేర్లు వాడి సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనలు పెడుతున్నారు.ఆకర్షణీయమైన లింకుల ద్వారా వాట్సాప్ గ్రూపులకు చేర్చి, పెట్టుబడులు పెట్టమని ప్రోత్సహిస్తున్నారు. ప్రారంభంలో చిన్న మొత్తాలు వెనక్కి ఇవ్వడం ద్వారా నమ్మకం కలిగించి, ఆ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి ఖాతాలను బ్లాక్ చేస్తున్నారు. ఈ విధంగా అనేక మంది తమ కష్టార్జిత సొమ్మును కోల్పోతున్నారు. అధికారుల ప్రకారం అసలు ఆర్థిక సంస్థలు ఎప్పుడూ మూడో వ్యక్తుల ఖాతాలకు డబ్బు పంపమని అడగవు.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

వైద్యుడు మనిషి ప్రాణం కాపాడే దేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్యవిద్య తర్వాత ఉన్నత పట్టా పొందిన వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకువారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్నసదుపాయాలు అక్కడ ఉండవు. కావున ఆ విధి నిర్వ హణ ఒక అవకాశంగా తీసుకొని, యవ్వనంలో ఆ ప్రజలకు సేవచేసే భాగంగా వారు తమ సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి. సదుపాయాలను సరిబెట్టుకోవటం మన అవగాహన,ఓపికమీదే ఉంటుంది.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### విధుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికావార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు.ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి.ప్రభుత్వంఇలాంటివారిని డిస్మిస్ చేయాలి.

- కె.రామారావు, నల్గొండజిల్లా

### అమెరికా వాగుడుకి ఎస్.సి.ఓ. విరుగుడు

ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా భద్రత, శాంతి, స్థిరత్వం, కీలకమని, మానవత్వానికే పెనుసవాలుగా ఉన్న ఉగ్రవాదం, వేర్పాటువాదంపై ఐక్యంగా పోరాడాలని, పరస్పర మన్నన, విశ్వాసం, సున్నితత్వంప్రాతిపదికన సంబంధాలను పెంచుకునేందుకు కట్టుబడాలన్న భారత్ పిలుపు, ఆర్థిక అభివృద్ధిపై కేంద్రీకరించి, ప్రత్యర్థులుగా కాకుండా భాగస్వాములుగా ఉండాలని, ఇరు దేశాల సంబంధాలు మరింతగా వృద్ధి చెందాలన్న చైనా ఆకాంక్ష పరస్పర ప్రాధాన్యతలకు అద్దంపట్టేవే. ప్రచ్ఛన్నయుద్ధ మానసిక స్థితి నుంచి బయటపడాలని, అంతర్జాతీయ సంబంధాల్లో అదిరించే, బెదిరించే ఎత్తుగడలు, కూటముల ఘర్షణలు సాగవని,మనదేశంసంయమనంతో వ్యవహరిస్తున్నా, అంతర్గత వ్యవహారాల్లోతలదూర్చుతూ తరచూ వాచాలత్వం ప్రదర్శిస్తున్న ట్రంప్, అమెరికా వాణిజ్య సలహాదారు పీటర్ నవారో లాంటి వారిని ఈ పరిణామాలు మరింత కలవరపెట్టేవే.

-డా.దన్నాన అప్పలనాయుడు,చీపురుపల్లి

### విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

ప్రభుత్వ పాఠశాలలు,జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెక్టార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీ అందుకు విరుద్ధంగాఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారులు చూడడం సరైనదికాదు. ఎక్కువ సమయం పాఠశాలలో ఉండాలని, యూట్యూబ్లో వెబినియార్లు చూపించాలని చెబుతూ ఉన్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### మూర్ఛ అనేది వైకల్యం కాదు

మూర్ఛ అనేది వైకల్యంకాదు అని కేంద్రప్రభుత్వం స్పష్టం చేయడం సంతోషకరం. తెలంగాణ రాష్ట్రంలో మూర్ఛ పేరుతో వైకల్యం పేరుతోఆసరా పెన్షన్లను రద్దుచేయాలి.ప్రభుత్వం నుండి పొందిన రుణాలను వారి వ్యక్తిగత రుణాలుగా పరిగణించి వాయిదా పద్ధతిలో చెల్లించేవిధంగా ప్రభుత్వం చూడాలి. మూర్ఛ వ్యాధి పేరుతో ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నేర్పించాలంటే నేర్చుకోవాల్సిందే!

**తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరేయ ఉపనిషత్తులో వ్యక్తీ కరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణునకలంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి నమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత.బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి.**



పరిమి శ్యామలా రాధాకృష్ణ

స్వయంకృషితో గురువై, ఉత్తమ గురువై, అంచెలంచెలుగా ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ప్రథమ పౌరుని స్థానానికి ఎదిగి అందలాలు అందుకున్న కీర్తి శిఖరాయమానుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబరు 5న జన్మించారు. ప్రతి ఏటా ఇదే రోజు ఆయన స్ఫూర్తిగా తన జీవిత కాలంలో సాధించిన సమున్నతఅధ్యాపక వృత్తికి, అభ్యున్నతికి ఆలంబనగా 'ఉపాధ్యాయ దినోత్సవం' జరుపుకోవడం ఆనవాయితీ. అదే గురుపూజోత్సవం వేడుక. ఆయన ప్రపంచానికే గురుతుల్యులు. సామాన్య కుటుంబంలోపుట్టిన ఆయన విద్యావేత్త, వేదాంతి కూడా. మానవ జీవితంలో సదాలోచనకు పునాదులు వేసేది తల్లితండ్రులైతే, వాటికి విజ్ఞాన పరిమళలందించి సదవగాహన కల్పించేది గురువే! ప్రతి విద్యార్థి మీద ఉపాధ్యాయుని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. తరగతి గదుల్లోనే భావి భారత పౌరుల భవిష్యత్తు తీర్చిదిద్దబడుతుందన్న విషయం తెలిసిందే. వారి భవితకు రూపకల్పన చేయడం ఒక్క గురువుకే సాధ్యపడుతుంది. గురుదేవోభ! ఈ మాట గురువులకు సంతరించిన దివ్యత్వాన్ని, మానసా వాచా కర్మణా తైత్తరేయ ఉపనిషత్తులో వ్యక్తీకరించిన అంశం. విద్యా బోధనతోబాటు సదవగాహన కల్పించే విధేయత, వినయశీలత, నైపుణ్యశుద్ధి, విజయ కాంక్ష, వినయశీలత, దయ సానుభూతి, సహానుభూతి విధి నిర్వహణలో పటిష్ట ప్రమాణాలు పాటించాల్సిన తరుణం. మానవతా విలువలు మటు మాయమవుతున్న తర్ణునకలంలో విద్యార్థులను తులసి మొక్కలుగా పెంచి నమాజానికి పనికి వచ్చే వ్యక్తులుగా తయారు చెయ్యాలి. ఉన్నత ప్రమాణాలతో ఉత్తమ విద్యార్థులుగా తయారుచేయడంలో గురువులదే ప్రధాన బాధ్యత.బోధనా సరళిలో, శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో కూడిన అభ్యాసం నేడు ప్రతి విద్యార్థికి అవసరం. విద్యార్థులకు బోధనా పద్ధతులలో విస్తృత మార్పులు, కూర్పులు చేయాల్సి ఉంటుంది. అందులో ఉపాధ్యాయులకు తర్ఫీదు నివ్వాలి. ఇప్పుడు కృత్రిమ మేధ వంటి డిజిటల్ రంగంలోకి ప్రవేశించాం. బోధన ప్రమాణాల పెంపునకు ముందడుగు వేయాలి. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వంటి విధానాల ద్వారా విద్యాబోధనలో మౌలిక మార్పులు తీసుకురావడం అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు కూడా బాధ్యత తీసుకోవాలి. అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల్లోనూ మార్పు రావాలి. మారిన, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు బోధించేవారు కూడా నేర్చుకోవాలి. పరిణామం ఎంత సహజమో, అంతలా శాస్త్రీయ సాంకేతిక పరిణామాలతో బాటు నేడుఅందరినోట, అన్నిరంగాల్లో వేగంతో దూసుకుపోతుండగా, మరి మన ఉపాధ్యాయులు కూడా అందుకు సాటిగా తాము విద్యార్థులకు తమ బోధనా సరళిలో విస్తృత మార్పులు, కూర్పులు చేయడంలో తర్ఫీదు పొందాలి. ఒకప్పుడు డిజిటల్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ముందుడుగువేయని గురువులు నేడు కాలరీత్యా ప్రావీణ్యులవుతున్నారు. పవర్పాయింట్



నేడు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

ప్రెసెంటేషన్‌తో చిన్నారులకు నేర్పే డిజిటల్ యుగమిది. మనం కూడా భాగస్థులం కావడం బోధనా ప్రమాణాలకు ముందుస్థానమే కాకుండా, ప్రభుత్వాలు చేయూతనిస్తే అంకిత భావంతో పనిచేయగలమని,'తగ్గేదేలే' అని విద్యార్థుల్లో వ్యక్తిత్వం, గుణశీల లక్షణాయుత రేపటి పౌరులుగా నాయకత్వ లక్షణాలను రంగరించి పోషించగలమని, ఎవరికి వారు ప్రతిన పూనుకుంటే, మానవ యత్నానికి దైవకృపా కటాక్షాలు ఉంటాయి. పరిశోధనలో ఏఐ వినియోగాన్ని నైతికంగా అనుసరించాలి. ఇదొక నూతన ప్రక్రియ.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చేరడానికి, ప్రాశస్త్యంలోకి రావడానికి సమయం పడుతుంది. ఉపాధ్యాయులు విచక్షణతో ఆలోచించి, తమ స్వీయ మేధనుపయోగించి విద్యార్థి అవగాహనను బట్టి అత్యంత జాగురూకులై ఉండాలి. ఏది ఏమైనా నేటి విద్య విధానంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనది. ఎందుకంటే గురువు శిష్యుల జీవితాలను, భవిష్యత్తును తీర్చి దిద్దడంలో నైపుణ్యాలు, విలువల సంక్రమణలో, నిరంతర అభ్యసన ప్రక్రియలో మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు. మారుతున్న ప్రపంచంలో, అందులోనూ, నేటి అస్తవ్యస్త జీవన విధానం, కౌమారంలో శారీరక మార్పులు, హార్మోన్ల ప్రభావంతో యువత మానసిక ఆందోళనల, అలజడులు, స్థిమితత్వానికి బ్రేకులు పడేస్తుంటే, తల్లితండ్రులకు, గురు వులకు, చెప్పుకోలేని పరిస్థితిలో ప్రతికూల దారులు త్రొక్కి, వాళ్ల మాదకద్రవ్యాలకులోనై, పర్యవసానంగా సంఘ విద్రోహక చర్యలకు వెనుకంజ వేయని మాయలో తమ జీవిత గమ్యం ఇది అని స్పష్టత లేక, జన్మనిచ్చినవారు, తోబుట్టువులు, తాము చదివే విద్యాలయాలు, గురువులను ప్రక్కకు పెట్టి, భవితను కోల్పోతున్న నేటి మన దేశమే కాదు విశ్వమంతా యువత వనరులకు చెడ చేరిందా,యువతను తొలిచివేస్తున్నదా? అన్నట్లుంది సమాజం.దీనికి ఎవరు బాధ్యులు? పాఠశాలల్లో తొమ్మిది, పది తరగతుల పిల్లలకు ప్రధాన ఉపాధ్యాయులు, వైద్యుని, మనస్తత్వశాస్త్రజ్ఞుని సహాయంతో కౌన్సిలింగ్, తల్లితండ్రులకు కూడా ఇప్పించాల్సిన బాధ్యత ముమ్మాటికీ గురువుదే. రాజ్యాంగబద్ధమైన స్ఫూర్తిని పెంపొందించి, ఆధునిక సాంకేతికతను (ఐసిటి) బోధనలో ఉపయోగించుకుని, అభ్యసనాన్ని సులభతరం చేయడం గురువు చేతుల్లోనే వుంది, కాకపోతే అంకితభావం తో వృత్తికి న్యాయం చేస్తున్నామా అన్న ఆత్మావలోకనం గురువులకు అవసరం! విద్యార్థుల పురోగతికి గురువు ఆలంబన, మద్దతు,ఆధారం, పునాది, ప్రాధమికత. అందుకు గురువుకు తనపై తనకు విశ్వాసమే ఆలంబన! వారికి పుర స్కారాలు, పారితోషికాలు నిష్పక్షపాతంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానించడం ఆనవాయితీ. యోగ, ధ్యాన సాధన, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లి, సదాలోచనలు, చుట్టూ ఉన్న వారి, అక్కడి పరిస్థితులపై సదవగాహన, నిజాయితీ వైఖరిగల జీవనశైలి,దయ, ఇచ్చిపుచ్చుకోవడం, స్త్రీపట్ల గౌరవం, సహనం, స్వామీ వివేకానంద ఆశలు,ఆశయాలన్నీ మన యువతపైనే ఉండేలా చూడాలి. 'మనదేశ సంస్కృతి విశిష్టత అది అత్యున్నతమైన జీవిత ఆదర్శాలను సాధిం చడానికి, ప్రతీఒక్కరి అభిరుచి, మనస్తత్వం, ప్రతిభలకూ తగిన విధానాలను అందిస్తుంది. అంతర్గత ప్రశాంతతకు, శారీరక మానసిక ఆరోగ్యాలకు ఏవిద్య అయినా గురు సమ్ముఖంలో రాణిస్తుంది. కాబట్టి పాఠశాలల్లో, విశ్వవిద్యా లయాల్లో ధారణాశక్తికి, ఏకాగ్రతకు 'ధ్యానం'అన్నప్రక్రియ బోధనా సరళిలో ఒక భాగమైపోవాలి. వయస్సు మళ్ళిన వారికి కాదు, చిన్నతనం నుండే ప్రార్థన ప్రాముఖ్యత తల్లి దండ్రులతో ఆరంభం కావాలి ! ప్రభుత్వాలు కూడా గురువు స్థాయి, స్థితి,శిష్యుని స్థితిని పరిఢవిల్లేలా చేయడం బాధ్యత ,కర్తవ్యం.తరగతులకన్నా పారిశుధ్యం, నిఘా,పర్యవేక్షణలు సర్వదా ఆవశ్యకం, విద్యాలయాలను గురువులను కర్తవ్య బద్ధులై నిర్వహణ లోపం లేకుండా మంచిప్రభుత్వాలుగా భారతమాత ముద్దుబిడ్డలను భావి నాయకులను చేయండి ! విద్యార్థుల్లో దేశం పట్లగౌరవం, అంకితభావం పెంచడం, దీనికి గురువే ఆలంబన, మూలస్తంభం, అని జాతీయ విద్యావిధానం 2020 ఆకాంక్షిస్తున్నది! గురుభ్యోన్నమః! గురువులకు పదవీచ్యుతి లేదు, స్థాన భ్రంశం లేదు,ఎన్ని నూతన పరిజ్ఞాన తెన్నులు విస్తరించినా, ఆచంద్రార్కము గురువులు నక్షత్రాలు,అజ్ఞాన తిమిరాన్ని తుడిచివేసే దివ్వేలు గురుబ్రహ్మలే. ●

# ఎఐ విప్లవం కొత్త యుగానికి నాంది

సాయికృష్ణ గుమ్మడిదారి

ఒకప్పటి కలలు ఇప్పుడు వాస్తవాలు అవుతున్నాయి. మనం ఊహించిన భవిష్యత్తు ఇప్పుడు మన కళ్లముందే రూపుదిద్దుకుంటుంది. మానవ చరిత్రలో ఎన్నో మార్పులు చూసాం. ఆదిమానవుడు నిప్పు కనుగొన్నటువంటి సమయం నుండి నేటి మానవుడు రూపొందించిన కృత్రిమ మేధస్సు వరకు ఎవరు ఊహించని మార్పులు చూసాం. ఈ కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం మానవ బుద్ధిని అనుకరిస్తూ నేర్చుకుంటూ తనను తాను మెరుగుపరుచుకుంటూ అనేక రంగాల్లో అసాధారమైన వేగంతో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక ఆవిష్కరణ కాదు ఇది మన జీవన విధానాన్ని ఆలోచనలను నిర్ణయాలను అభివృద్ధి మార్గాన్ని సమూలంగా మార్చేస్తున్న శక్తి. ఇప్పుడు అన్ని రంగాలలో కృత్రిమ మేధస్సు విప్లవాలని సృష్టిస్తుంది. సాఫ్ట్‌వేర్ రంగం అనేది గత రెండు దశాబ్దాలుగా భారత దేశం వంటి దేశాలకు అభివృద్ధికి ప్రధాన నడిపిన శక్తి. కోడింగ్, డేటా ప్రాసెసింగ్, బాక్స్ ఫిక్సింగ్, డేటా ఎంట్రీ, క్లైంట్ సపోర్టింగ్ ఫోన్‌కాల్స్ అంటే విభిన్న పనులుపై ఆధారపడిన రంగం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. ఈ మార్పు ఎంతో ఉన్నప్పటికీ ఉద్యోగాల భద్రతపై గంభీరమైన ప్రశ్నలు కూడా లేవనెత్తుతుంది. ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ డెవలపర్ కావాలంటే అనేక భాషలు నైపుణ్యం అవసరం కానీ ఇప్పుడు పైలెట్ టూల్స్‌ని ఉపయోగించి ఏఐ కోడ్స్ సృష్టించడం మాత్రం చాలా సులభం. కొన్ని సందర్భాల్లో చిన్న మొబైల్ యాప్ పూర్తిగా ఏఐ సహాయంతో తయారవుతున్నాయి. వైద్యరంగంలో కూడా ఏఐ పాత్ర కీలకంగా మారింది. మానవాళి భద్రతకు కేంద్ర బిందువుగా మారింది. ఒకప్పుడు డాక్టర్ల కృషి, పరీక్ష పద్ధతులు, రోగి పరిచర్యలే వైద్యవ్యవస్థ నడిపించేది. కానీ ఇప్పుడు కృత్రిమ మేధస్సు ఈ రంగంలో నూతన అధ్యయానికి నాంది పలికింది. ఇది ఆరోగ్య పరిరక్షణకు కొత్తదారులను తీసుకొస్తూ ప్రతి దశలో వేగాన్ని కచ్చితత్వాన్ని నమ్మకాన్ని పెంచుతుంది.మానవ తప్పిదాలను తగ్గించడంతోపాటు గ్రామీణ ప్రాంతంలో సైతం వైద్య సేవలను విస్తరించినందుకు ఈ సాంకేతికత ముఖ్య భూమిక పోషిస్తుంది. వైద్యుల పరిరక్షణలో పరీక్షల ద్వారా తెలియని అంశాలను ఏఐ ఆధారిత డయాగ్నెట్ స్టూల్స్ ఉచితంగా విశ్లేషించగలుగుతుంది. ఉత్పత్తి రంగంలో కూడా ఏఐ పాత్ర ఎక్కువగానే ఉంది. సమకాలిన పరిశ్రమలు ప్రొడక్షన్ రంగం సాఫీగా సమర్థవంతంగా నడవడానికి కృత్రిమ మేధస్సు ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది. మానవ శ్రమను తగ్గించడమే కాక, ప్రతి దశలో ఖచ్చితమైన వేగవంతమైన సమాచారం అందించడం ద్వారా సంస్థల ఉత్పాదకత పెంచుతుంది. ప్రొడక్షన్ నుంచి లాజిస్టిక్స్ వరకు ఆర్థిక నిర్వహణ నుండి డేటా విశ్లేషణ వరకు ఏఐ ఆధారిత సాంకేతికత సంస్థల మరింత ఆధునికతవైపు దారితీస్తుంది.గతంలో మనుషులు చేతితో తయారు చేసిన స్టాక్ లెక్కింపు తప్పుడు గణనకు దారితీసేది. అయితే ఏఐ ఆధారిత సెన్సార్లు డివైస్ల ద్వారా నిల్వ ఉత్పత్తుల సంఖ్యను, వాటి వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చు. ఇది నిల్వ తగ్గించడం అధికంగా నిలువ పెట్టడం వంటి పొరపాట్లు నివారించి ఖర్చులను తగ్గిస్తుంది. ఉత్పత్తి దశలో ప్రగతి ఎటువంటి స్థాయిలో ఉందో ఏ ఆధారంగా సేకరించి తక్షణమే తెలుసుకోవచ్చు. సినిమా రంగంలో చలన చిత్రరంగంలో ఏఐ తెచ్చిన విప్లమాత్మక మార్పులు ప్రస్తుతం టెక్నాలజీ సామర్థ్యాలు పూర్తిగా తిరగరాస్తున్నాయి.సినిమాల రూపకల్పన నిర్మాణం ఎడిటింగ్,గ్రాఫిక్స్, డబ్బింగ్,నటీనటుల ముఖరూప సృష్టి మొదలైన విభాగంలో కృత్రిమ మేధస్సు ప్రభావం విపరీతంగా పెరిగింది. సినిమాల్లో గ్రాఫిక్స్ ఒక ముఖ్యమైన భాగం అయింది. వ్యాపార రంగంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుంది. చిన్న స్టార్ట్ అప్స్ నుండి భారీ మల్టీనేషన్ కంపెనీ వరకు ఏఐఆధారిత టూల్స్ వాడి వ్యాపారాలమరింత సమర్థవంతంగా,ఖర్చు తగ్గిస్తూ మార్కెట్లో ముందంజలో నిలబడుతున్నారు. ●

# సూడాన్ విపత్తుకు బాధ్యులెవరు?

డి జయరాం

రెండువేల ఇరవైఐదు ఆగస్టు 31న సూడాన్‌లోని మారుమూల గ్రామం తరాసిన్‌లో జరిగిన ఘోర కొండచరియల విపత్తు, కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం మాత్రమే కాదు. ఇది వాతావరణ మార్పు, అంతర్యుద్ధం, ప్రభుత్వాల నిస్సహాయ వైఖరివల్ల సంభవించిన ఒక విషాదపరిణామం. ఒకవారం పాటు కురిసిన భారీ వర్షాలు ఈ విపత్తుకు కారణమైనప్పటికీ, దాని తీవ్రత, దానిపై వచ్చిన స్పందనలు అంతర్జాతీయ, స్థానిక రాజకీయాల వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ఇలాంటి సంక్షోభాలను మనం ఎలా ఎదుర్కోవాలనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విపత్తుకు కారణాలు వర్షం, అంతర్యుద్ధం, నిస్సహాయత. తరాసిన్ గ్రామం విపత్తుకు గురికావడానికి శాస్త్రీయ కారణం స్పష్టంగా ఉంది. జెబెల్ మర్రా పర్వతంలోని తూర్పు వాలులలో ఒక వారం పాటు కురిసిన భారీవర్షాలు, అక్కడి నేలను, రాతి పొరలను పూర్తిగా తడిపివేసి, భారీగా కూలిపోవడానికి దారితీశాయి. ఇలాంటి ఘటనలువాతావరణ మార్పుల వల్ల ఇప్పుడు సాధారణం అవుతున్నాయి.అయితే, తరాసిన్ విషాదాన్ని ఇతర విపత్తుల నుండి వేరు చేసే ఒక ముఖ్యమైన అంశం ఉంది. అదే సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం. మర్రా పర్వతాలు ఒక తిరుగుబాటు గ్రూపు ఆధీనంలో ఉన్నాయి. ఈ రాజకీయ వాస్తవం సహాయక చర్యలకు పెద్ద ఆటంకంగా మారింది. ఈ ప్రాంతంలోని భద్రతా సమస్యలు ఐక్యరాజ్యసమితి, డాక్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ వంటి అంతర్జాతీయ సహాయ సంస్థలు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కష్టతరం చేశాయి. ఇలాంటి విపత్తులు సంభవించినప్పుడు, రాజకీయ నాయకులుత్వరగా ప్రకటనలు చేసి ఇతరులపై నిందలు వేయడం సహజం. తరాసిన్ విషయంలో, ప్రాంతాన్ని పాలించే తిరుగుబాటు గ్రూపు మొదట విపత్తును వెల్లడించింది. వారి తక్షణ స్పందన, సహాయం కోసం పిలుపు అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించాయి. మరోవైపు, డార్ఫర్ సైన్యంఅనుసంధాన గవర్నర్, ఈ సంఘటనను 'మానవతా విషాదం'గా అభివర్ణించారు. కానీ ఈ ప్రకటనలు, సమస్యకు మూల కారణమైన రాజకీయ, భద్రతా అంశాలను పరిష్కరించలేకపోయాయి. తరాసిన్ విషాదం రాజకీయ మాటలకు, ఆచరణకు మధ్య ఉన్న లోతైన అంతరాన్ని బయటపెట్టింది. తిరుగుబాటు గ్రూపులు లేదా ప్రభుత్వ అధికారులు తరచుగా విపత్తు స్పందనలను వారి సొంత అజెండాల కోసం ఉపయోగిస్తారు. ఈ తిరుగుబాటు గ్రూపు తమ పాలనకు చట్టబద్ధతను, అంతర్జాతీయ మద్దతును పొందాలని ప్రయత్నిస్తే, సూడాన్ ప్రభుత్వం తమ అంతర్యుద్ధ పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని స్పందించే అవకాశం ఉంది. ఈ రాజకీయ ఆటలో బాధితులైన తరాసిన్ ప్రజలు కేవలం పావులుగా మిగిలిపోయారు. ఇలాంటి విపత్తుల నుండి బయటపడాలంటే, రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలి. కేవలం లక్షణాలను మాత్రమే కాకుండా, సమస్యలకు మూల కారణాలను పరి



ష్కరించే సమగ్ర విధానాలు అవసరం. తరాసిన్ విషాదం నుండి మనం నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు కావాలంటే, కేవలం తాత్కాలిక సహాయక చర్యలు సరిపోవు. సూడాన్ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రాజకీయ అస్థిరత, అంతర్యుద్ధం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఒకేసారి పరిష్కరించే వ్యూహాలు అవసరం. సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం, అత్యవసర సహాయక చర్యలకు అతి పెద్ద ఆటంకం. తరాసిన్ వంటి ప్రాంతాలకు చేరుకోవడానికి అంతర్జాతీయ సంస్థలకు సాధ్యం కావడం లేదు. ఇది ఒక తీవ్రమైన మానవతా వైఫల్యం. ఈ సమస్యను పరిష్కరించడానికి,ఐక్యరాజ్యసమితి, ఆఫ్రికన్ యూనియన్ వంటి సంస్థలు సూడాన్ సాయుధ దళాలు, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ తో చర్చించి, విపత్తు ప్రభావిత ప్రాంతాలలో సహాయం అందించడానికి తాత్కాలికంగా కాల్పుల విరమణను ఏర్పాటుచేయాలి. మానవతా సహాయం సురక్షితంగా ప్రజలకు చేరేలా ఒక తటస్థ, మూడవ పక్షం పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఇది తిరుగుబాటు గ్రూపులు, ప్రభుత్వ దళాల మధ్య నమ్మకాన్ని పెంచేందుకు తోడ్పడుతుంది. అలాగే, మర్రా పర్వతాల వంటి తిరుగుబాటు గ్రూపుల ఆధీనంలో ఉన్న ప్రాంతాలకు సహాయం అందించడానికి, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, ప్రజల ప్రాణాలను రక్షించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. సూడాన్ తీవ్రమైన వాతావరణ మార్పుల ప్రభావాలకు గురవుతోంది. కరువులు, వరదలు, ఇప్పుడు కొండచరియల వంటి విపత్తులు సర్వ సాధారణమవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, జెబెల్ మర్రా వంటి పర్వత ప్రాంతాలలో అడవుల నరికివేతను ఆపడానికి, నేల క్షీణతను నివారించడానికి పెద్దఎత్తున అటవీకరణ కార్యక్రమాలను చేపట్టాలి. స్థానిక మొక్కలను నాటడం ద్వారా నేల స్థిరీకరణను పెంచవచ్చు. అనూహ్యంగా కురుస్తున్న భారీ వర్షాల నుండి వచ్చే వరదలను నివారించడానికి, మెరుగైన జల నిర్వహణ వ్యవస్థలను, డ్రెయినేజీ నిర్మాణాలను ఏర్పాటు చేయాలి. అంతే కాకుండా, వాతావరణ మార్పుల వల్ల సంభవించే విపత్తుల గురించి ప్రజలకు ముందుగానే హెచ్చరించడానికి, గ్రామీణ ప్రాంతాలకు చేరువయ్యేలా సరళమైన, సమర్థవంతమైన సమాచార, హెచ్చరికవ్యవస్థలను ఏర్పాటుచేయాలి. సూడాన్ వంటి దేశాలలో ప్రభుత్వ, తిరుగుబాటు గ్రూపుల మధ్య సమన్వయం లేకపోవడంవల్ల విపత్తు నిర్వహణ చాలా బలహీనంగా ఉంది. దీనిని మెరుగుపరచడానికి, తిరుగుబాటు గ్రూపుల వంటి స్థానిక పాలక సంస్థలకు విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై శిక్షణఇవ్వడానికి అంతర్జాతీయ సంస్థలు సహాయం అందించాలి. ఇది ప్రజ లకు తక్షణ సహాయం అందించడానికి వీలుకల్పిస్తుంది. శిథిలాల నుండి మృతదేహాలను, ప్రాణాలతో ఉన్నవారిని వెలికితీయడానికి అవసరమైన భారీ యంత్రాలు, శోధన, రక్షణ పరికరాలను అందించాలి. చివరిగా ఐక్యరాజ్యసమితి వంటిసంస్థలు, సూడాన్‌కు ప్రత్యేకంగా విపత్తు నిర్వహణకు నిధులు సమీకరించాలి. ఈ నిధులను అవినీతికి తావు లేకుండా, నేరుగా సహాయక చర్యలకు ఉపయోగించాలి. తరాసిన్ గ్రామం ఒక విషాదకరమైన ఉదాహరణ. కానీ అది సూడాన్ భవిష్యత్తుకు ఒక మేల్కొలుపు కావాలి. రాజకీయ నాయకులు, తిరుగుబాటు గ్రూపులు, అంతర్జాతీయ సమాజం స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి, ప్రజల భద్రత, శ్రేయస్సును మొదటి ప్రాధాన్యతగా ఉంచినప్పుడు మాత్రమే ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా ఆపగలం. ●



# భావితరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే: వీసి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్4, ప్రభాతవార్త: సమాజం ముందుకుసాగాలన్నా, అభివృద్ధి చెందాలన్నా వ్యక్తి నిర్మాణం సరిగా ఉండాలన్నా దానికి అడుగులు వేసిది ఉపాధ్యాయులేనని ఏఎన్‌యు ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. టీచర్స్ డే పురస్కరించుకుని వర్సిటీలోని అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో గురువారం ముందస్తుగా టీచర్స్ డే నిర్వహించారు. ఫ్యాకల్టీ క్లబ్ వద్ద ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణణ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



అనంతరం జరిగిన కార్యక్రమంలో వీసి గంగాధరరావు, రెక్టార్ రత్నషీలామణి, రిజిస్ట్రార్ సింహాచలంలు కేక్ కట్ చేసి అధ్యాపకులకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కొత్తకొత్త అంశాలను నేర్చుకోవాలన్నారు. డాక్టర్ సర్వేపల్లి ఎందుకు ఆదర్శవంతంగా నిలిచారే తెలియేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సి.హెచ్.లింగరాజు, ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కామర్స్ విభాగంలో పీహెచ్‌డి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్4, ప్రభాతవార్త: వర్సిటీలోని కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఆచార్య కె.శారదాదేవి పరిశోధన పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు తలకాయల అశోక్‌కుమార్‌కు పీహెచ్‌డి ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. అశోక్‌కుమార్ 'సస్టైనబుల్ లైవ్‌లీహుడ్ త్రూ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌ను కామర్స్ విభాగాధిపతి ఆచార్య ఆర్.శివరాంప్రసాద్, అధ్యాపకులు పరిశోధకులు అభినందించారు. అశోక్‌కుమార్ డిఆర్‌డిఏలోని సీడ్‌ఏపిలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## ఏఎన్‌యులో 5గురికి బెస్ట్ టీచర్ అవార్డులు
### - నేడు సిఎంచే ప్రదానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్4, ప్రభాతవార్త: వర్సిటీలో 2025 విద్యాసంవత్సరానికి ఐదుగురు అధ్యాపకులకు రాష్ట్ర బెస్ట్ టీచర్ అవార్డులు లభించాయి. ఆచార్య జి.చెన్నారెడ్డి (ఇంగ్లీష్), ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ (వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య ఆర్.రమేష్‌రాజు (కెమిస్ట్రీ),



ఆచార్య వి.దివ్యతేజో మూర్తి (రూరల్ డెవలప్‌మెంట్), డాక్టర్ పి.సుధాకర్ (బయోటెక్నాలజీ)లు శుక్రవారం విజయవాడలో జరిగే టీచర్స్ డే వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీరికి అవార్డులను ప్రదానం చేయనున్నారు. బోధన, పరిశోధన, పరిపాలన, మార్గదర్శక పేటెంట్ హక్కులు వంటి అంశాలలో వీరి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ప్రిన్సిపాల్స్ ఆచార్య వీరయ్య, సురేష్‌కుమార్, లింగరాజు, ప్రమీళారాణి, ఓఎస్‌డి, వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, డైరెక్టర్‌లు స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డులకు ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు.

## పోటాపోటీగా ఏకలవ్య గురుకుల క్రీడలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్4, ప్రభాతవార్త: వర్సిటీలో రెండు రోజులుగా జరుగుతున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలు రెండవ రోజు ఉత్సాహంగా జరిగాయి. 28 ఏకలవ్య పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారు. స్విమ్మింగ్ పోటీలలో కొటికపెంట, రంపచోడవరం, వై.రామవరం విద్యార్థులు పతకాలు పొందారు. రెజ్లింగ్ 50 కెజిల విభాగంలో డోర్నాల, జి.కె.వీధి, అడ్డతీగల, పెదబయలు విద్యార్థులు ప్రతిభ చాటారు. 100మీటర్ల రన్నింగ్‌లో అరకు వ్యాలీ, బుట్టయ్యగూడెం, దుబ్రిగూడ విద్యార్థులు విజయాలు సాధించారు. ఈ పోటీల నిర్వహణలో సంయుక్త కార్యదర్శి ప్రసాద్, అసిస్టెంట్ కార్యదర్శి హరి, ఈయంఆర్ఎస్ కన్సల్టెంట్స్ కృష్ణారావు,, రంగారావు, క్రీడాధికారి శ్యాంసుంధర్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.



## దొండపాడులో రూ.3,10,116లక్షలు పలికిన గణేషుని లడ్డూ వేలం



తుళ్ళూరు,సెప్టెంబర్ 04,ప్రభాతవార్త : తుళ్ళూరు మండలం దొండపాడు గ్రామంలో డిడిసి యూత్ ఆధ్వర్యంలో గురువారం వినాయక చవితి నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం ఆకట్టుకుంది.ఈ వేలంలో స్థానిక వ్యాపారవేత్త నెల్లూరి హరేంద్రనాథ్ చౌదరి,నెల్లూరి సురేంద్రనాథ్ చౌదరి సోదరులు రూ.3,10,116లకు లడ్డూను దక్కించుకున్నారు.వినాయక చవితి వేడుకలు ప్రతి ఏటా నిర్వహిస్తుండగా.. ఇప్పటివరకు లడ్డూ వేలం నిర్వహించలేదు. దీనితో లడ్డూ వేలం ఈ వేడుకలకే హైలెట్‌గా నిలిచింది.ఈ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు,భక్తి గీతాలాపన వంటివి కూడా నిర్వహించారు.వినాయకుని లడ్డూ దక్కించుకున్న సోదరులకు పలువురు అభినందనలు తెలిపారు.

## 'నేత్రదానం ఒక పవిత్రకార్యం.. అందరూ ముందుకు రావాలి'




గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త : నేత్రదానం అనేది ఒక మహోత్తర కార ్యమని ఒకదాత ఇచ్చని కంటిదానం ఇద్దరు వ్యక్తులకు చూపుఇవ్వడమే కాదు వారి కుటుంబాలను వెలుగుతోనింపుతుందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కార్యక్రమంలో పాలొ ్గన్న వైద్యులు,నేత్రదాన ప్రచారకులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో శంకర్ ఐ హాస్పటల్ ఐ బ్యాంక్ కోఆర్డినేటర్ ఎం.సురేంద్ర మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ఎవరైనా నేత్రదానం చేయవచ ్చని కుటుంబ సభ్యుల అంగీకారం అవసరమని ప్రతిఒక్కరూ ఈ మంచి కార్యక్రమంలో భాగసా ్వములు కావాలన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నేత్రదానం చేయడాన్ని ప్రతి ఒక్కరూ తమ బాద్యతగా తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో శంకర్ ఐ హాస్పటల్ ఐ బ్యాంక్ కోఆర్డినేటర్ సురేంద్ర ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార ్యక్రమంలో డాక్టర్ శ్వేత,పిఆర్ఓ కాళీప్రసాద్ తదితరులు ప్రసంగించారు.

## 'గొప్ప రాజనీతిజ్ఞుడు వైఎస్సార్'




గుంటూరు కల్చరల్,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త : వైఎస్సార్ మననుంచి దూరమై 16సంవత్సరాలు అయినా సంక్షేమం, అభివృద్ధి, దూరదృష్టి,విలువలు, విశ్వసనీయత ఆదర్శ రాజకీయాలు వంటి మాటలు విన్నప్పుడల్లా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గుర్తుకు వస్తారని ప్రజల మనిషి వైఎస్సార్ అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివరావు,విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్.రవిబాబు లు మాట్లాడుతూ వైఎస్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని రాష్ట్రాభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు.కార్యక్రమంలో న్యాయవాది అవధానుల హరి,అధ్యాపకులు సుబ్బారెడ్డి,శ్రీరామ్మూర్తి,వెంకటరత్నం,తదితరులు నివాళులరి ్పంచారు.

### మెగా డీఎస్సీ జిల్లాస్థాయి ఎంపిక జాబితాల కొరకు
# అభ్యర్థుల ఎదురుచూపులు

ుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: మెగా డీఎస్సీ జిల్లా స్థాయి ఎంపిక జాబితాలు కొరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. అయితే శుక్రవారం కి ఏ జిల్లాకి ఆ జిల్లాకు సంబంధించినటువంటి సెలక్షన్ లిస్ట్ సదరు జిల్లా విద్యాశాఖకు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పంపనున్నట్లు సమాచారం.తదుపరి రెండు మూడు రోజుల పాటు ఆన్లైన్ వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారని తెలుస్తోంది.ఈ నెల 10 వ తారీఖున అనంతపురంలో ప్రభుత్వము నిర్వహించనున్నటువంటి "సూపర్6 సూపర్ హిట్" కార్యక్రమంలో లక్షలాది మంది సమక్షంలో భారీ ఎత్తున నియామక పత్రాల జారీ కార్యక్రమం ఉండనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కొత్తగా నియమింపబడే ఉపాధ్యాయులకు దసరా సెలవుల్లోని మొదటి రెండు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించేలా రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

పెదనందిపాడు సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: విద్యార్థులను ఉపాధ్యాయులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని. వారి మనసెరిగి విద్యాబోధన చేయటం పట్ల ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారులు కేఎఫ్ కెనడీ పి జాకబ్ లు అన్నారు. గురువారం పెదనందిపాడు భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న. ఐ ఈ ఆర్ పి ఉపాధ్యాయులు. పూర్ణచంద్రరావు. సురభి. పరిమళలను. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అడ్వాన్స్ గా వారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. ఇదేవిధంగా మండలంలోని పలు పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎంఈఓ 1 కెఎఫ్ కెనడి. ఎంఈఓ 2. పి జాకబ్ లు ఘనంగా సత్కరించి వారికి పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన పలు కార్యక్రమాలను సూచించారు.

# తురకపాలెంకు కదిలిన అధికార యంత్రాంగం

**-మరణాలకు దారితీసిన అంశాలపై నమోదుకు చర్యలు**
**-రాష్ట్ర వైద్య,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ వెల్లడి**
**-తురకపాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మితోపాటు అధికార యంత్రాంగం పర్యటన**

**'వార్త' ప్రభావం**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 4:** గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కారణాల నమోదుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ తెలిపారు. గురువారం గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలలో 20 మరణాలకు దారితీసిన కారణాలను పరిశీలించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మితో కలసి గ్రామంలో పర్యటించారు. తొలుత గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలను , పరీక్షల వివరాలను





అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ మీడియా వారితో మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని శాఖల నుండి మెకానిజంను ఏర్పాటు చేయడం జరిగిందని , జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో ప్రతి రోజు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఇది ఒకే గ్రామంలో జరగడం వలన దినపత్రికలల్లో , టీవీ న్యూస్ ఛానెల్స్




లో ప్రసారం అవుతున్నందున ఇందుకు గల కారణాలను తెలుసుకోవడానికి నిపుణుల బృందాన్ని రెండు రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని , బృందం ప్రాధమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. నివేదిక ప్రకారం నిర్ణయానికి రావడం సాధ్యపడదని , మెలైడియోసిస్ అని , ఆల్కాహాల్ అని చెపుతున్నారని , రక్త నమూనాల పరీక్షల నివేదిక అనంతరం కారణాలను విశ్లేషించడం జరుగుతుం దన్నారు. త్రాగుడు అలవాటు ఉన్నవారు 9 మంది చనిపోయారని చెపుతున్నారని , కేవలం త్రాగుడు వలనే చనిపోయారని చెప్పడం సరికాదన్నారు. గ్రామంగురించి సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రసారం చేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు పరిస్థితి అదుపులోనే వుందని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదన్నారు. 12 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరి నుండి బ్లడ్ , యూరిన్ శాంపిల్స్ తీసుకుని 45 పారామీటర్స్ క్రింద టెస్ట్ చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎవరికైనా జ్వరం వుంటే బ్లడ్ కల్చర్ చేస్తున్నామని , ఇప్పటి వరకు 32 మందికి బ్లడ్ కల్చర్ కి శాంపిల్స్ సేకరించడం జరిగిందన్నారు. జ్వరం వున్నవారు మెడికల్ క్యాంపుకు వచ్చి రక్త నమూనాలు అందించాలని , రాలేని వారు తెలియజేస్తే వైద్య బృందం ఇంటికి వెళ్ళి రక్త సేకరణ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కోసం 14 మందితో ల్యాబ్ టెక్నీషియన్స్ తో బృందాన్ని నియమించడం జరిగిందన్నారు. కల్చర్ టెస్ట్ రిపోర్ట్ కు 72 గంటలు పడుతుందన్నారు. రిపోర్ట్స్ వచ్చిన తరువాత ఎటువంటి యాక్షన్ ప్లాన్ రూపొందించాలో నిర్ణయం తీసుకొని పకడ్బంధీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు ప్రతి నెల సాధారణ డెత్ రేట్ వుందన్నారు. జూలై , ఆగష్టు మాసాలలో ఎక్కువ మంది చనిపోయినందున అందుకు గల కారణాలను విశ్లేషించడం జరుగుతున్నదన్నారు. రెండు మూడు రోజులలో కారణాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. చనిపోయిన బాధిత కుటుంబ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్ బదులిస్తూ ప్రభుత్వం నుండి చనిపోయిన వారి మెడికల్ బిల్స్ తీసుకుని సీయంఆర్ఎఫ్ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా మరణాలు ఎక్కువగా వున్నాయని , ప్రభుత్వం మెడికల్ టీం ను పంపి గ్రామంలో ఎంత మంది చనిపోయారు , ఏ వ్యాధి కారణంతో చనిపోయారు , ఏఏ ఆసుపత్రులలో చికిత్స తీసుకున్నారు తదితర అంశాలపై నివేదిక తీసుకోవడం జరిగిందన్నారు. జనాభా ప్రాతిపదికన సంభవించే సహజ మరణాల కన్నా జూలై , ఆగష్టు మాసాలలో ఎక్కువ మరణాలు సంభవించినందున ఇందుకు గల కారణాల అన్వేషణ కోసం జీజీహెచ్ , గుంటూరు మెడికల్ కళాశాల నుండి డాక్టర్స్ ను నియమించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 14 టీములను జనరల్ మెడిసిన్ , బయోకెమిస్ట్రీ , పాథాలజీ , మైక్రో బయోలాజీ , తదితర ఆరు విభాగాల నుండి బృందాలను నియమించడం జరిగిందన్నారు. వీరితో పాటు రెగ్యులర్ మెడికల్ స్టాఫ్ , ఆశా వర్కార్లను కూడా నియమించడం జరిగిందన్నారు. ఈ టీములన్ని ఈ నెల రెండవ తేదీ నుండి గ్రామంలో ఇంటింటికి మరియు మెడికల్ క్యాంప్ వద్ద సర్వే చేపట్టడం జరుగుతున్నదన్నారు. గ్రామంలో 870 గృహాలు వున్నాయని , ఇప్పటి వరకు 400 గృహాలను సర్వే చేయడం జరిగిందని , మిగిలిన గృహాలను రెండు రోజులలో సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మరణాలు ఇక్కడే ఎక్కువగా ఎందుకు జరుగుతున్నాయో మల్టీ డిపార్ట్మెంట్ ఎనాలసిస్ చేపట్టడం జరుగుతున్నదన్నారు. వాటర్ శాంప్లిల్స్ టెస్టింగ్‌కు ఇవ్వడం జరిగిందని , కెమికల్ ఎనాలసిస్ రిపోర్ట్ సాధారణంగానే వుందన్నారు. బ్యాక్టీరియ లాజికల్ రిపోర్ట్ అందవలసి వుందన్నారు. సాయిల్ టెస్ట్ కూడా చేపట్టడం జరిగిందన్నారు. మరణాలకు గల కారణాలు తెలియాలంటే మూడు రోజులు సమయం పడుతుందన్నారు. గ్రామంలో ఎవరికైతే జ్వరం వుంటుందో వారికి బ్లడ్ కల్చర్ , యూరిన్ కల్చర్ పరీక్షలు నిర్వహించడం జారుగుతుందన్నారు. గ్రామంలో శానిటేషన్ పై యంపీడీఓ లు, డీపీఓ సిబ్బందితో ఏర్పాటు చేసిన టీములు గ్రామస్తులతో కలసి గ్రామంలోని డ్రైన్స్ , ఖాళీ స్థలాలను శుభ్రం చేసేలా అవగాహన కల్పిస్తున్నాయన్నారు. గ్రామంలోని మహిళలు కొన్ని సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని , వారు కోరిన విధంగానే బోరు వాటర్ బయటకు పంపకుండా గ్రామంలోనే వినియోగించేలా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

అదే విధంగా బెల్ట్ షాప్ లపై ఎక్సైజ్ , పోలీసు శాఖ వారిని అప్రమత్తం చేయడం జరుగుతుందని , నిబంధనలకు విరుద్దంగా వ్యహరించే వారిపై కేసులు నమోదు చేయడం జారుగుతుందన్నారు. మూఢనమ్మకాలపై ప్రజల్లో వున్న భయాలను పోగొట్టేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. క్వారీ నుండి ఏర్పడే పొల్యూషన్ ను అధ్యయనం చేయడానికి టీమును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చనిపోయిన వారికి సంబంధించి మెడికల్ బిల్స్ చెల్లింపుకు సీయంఆర్ఎఫ్ కు పంపడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా , పత్రికలలో ప్రజలను భయాందోళనకు గురి చేసే విధంగా నిరాధార వార్తలు వ్యాప్తి చేయకుండా వుండాలని కోరుతున్నానన్నారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఆర్ డి ఓ కె.శ్రీనివాస రావు , జెడ్ పీ సీఈఓ జ్యోతిబసు , డియం అండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మీ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా. శ్రావణ్ బాబు , డిపిఓ నాగసాయి కుమార్ , గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ వెంకటేశ్వర్లు గ్రౌండ్ వాటర్ , మెడికల్ , పంచాయితీ శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాపూజీ విద్యాసంస్థలలో శ్రీ బాలల సేవా సమితి ఉచిత సైకిళ్ల పంపిణీ

గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:గుంటూరు స్థానిక సంగడిగుంటలోని బాపూజీ విద్యాసంస్థలందు శ్రీ బాలల సేవా సమితి, గుంటూరు గురువారం పేద విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేసినారు.ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమానికి బాబూజీ విద్యాసంస్థల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు ముఖ్య అతిథిగా హాజరైనారు. మరియు శ్రీ బాలల సేవా సమితి ఫౌండర్ చైర్మన్ కర్పూరపు గోవర్ధిని అధ్యక్షత వహించినారు.బాపూజీ విద్యాసంస్థల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ, శ్రీ బాలల సేవా సమితి వారు ఉదారతతో పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ మరియు వస్త్ర దానం చేయడం ఎంతో సంతోషించదగిన విషయమని అన్నారు. చదువుకోవాలనే ఆసక్తి ఉండి, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఆయా కారణాలతో విద్యను కొనసాగింపలేకపోయే వారికి శ్రీ బాలల సేవ సమితి వారు చేస్తున్న అనేక కార్యక్రమాలు వెలకట్టలేనివని అన్నారు. సంస్థవారు తమకున్న కొద్దిపాటి ఆదాయములోనే ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయడం అనేకులకు మార్గదర్శకం అవుతుందని, ఇప్పుడు లబ్ధిపొందిన మీరు జీవితంలో స్థిరపడిన అనంతరం సమాజంలో మీవంటి పేదవారికి సహాయం చేయాలని అన్నారు. శ్రీ బాలల సేవా సమితి ఫౌండర్ చైర్మన్ కర్పూరపు గోవర్ధిని మాట్లాడుతూ, ఆయా అవసరములు ఉండి ఆర్థికలేమి కారణాన విద్యను కొనసాగింపలేకపోతున్న విద్యార్థులకు మావంతుగా ప్రతి నెల ఆర్థిక సహాయ సహకారాలను అందిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి రేమాండ్స్ సంస్థ అధినేత త్రిపురమల్లు అరుణ్ కుమార్ పద్మావతి తమ సహాయ సహకారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహంకాళి శ్రీనివాసరావు,రమాదేవి, సుభద్ర, వాణి వెంకట్, రాధిక, కమల, నిర్మల, విజయలక్షి ్మ, సత్యవతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్ద గొట్టిపాడు గ్రామంలో పొలంబడి



ప్రత్తిపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: మండలంలోని గొట్టిపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కేంద్రియ సస్య రక్షణా కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి కె. వీరయ్య చౌదరి మరియు మండల వ్యవసాయ అధికారి షేక్.సుగుణ బేగం హాజరైనారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్తి పొలాలను పరిశీలించడం జరిగింది. కె.వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంటలో తామర పురుగులు మరియు పేను బంక గుర్తించడం జరిగింది పురుగులను గుర్తించడం జరిగింది.వీటి నివారణకు వేప నూనె ఒక లీటర్ నీటికీ 5 ఎమ్ఎల్ చొప్పున పిచ్చికారి చేసుకోవాలి.అదేవిధంగా రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉన్న ఎడల ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ఎసిటమిప్రీడ్ 0.2 గ్రాములు లీటరునీటికి పిచ్చికారి చేసుకోవాలని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎరువుల విషయంలో ఎలాంటి ఆందోళన చందనవసరం లేదు అని తెలియజేశారు. అదేవిధంగా యూరియా మీ చెంతకు అనే కార్యక్రమం ద్వారా ఎరువుల విషయంలో రైతులందరికీ అవగాహన కల్పించడం జరిగింది.మండలంలో సాగు చేసిన పంటలకు కావాల్సిన ఎరువులు రైతు సేవ కేంద్రాలు,పిఎసిఎస్ మరియు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి. కావున రైతులందరూ ఎటువంటి ఆందోళన ఆందోళన చ్నెదనవసరం లేదు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఏ.షణ్ముఖ రెడ్డి మరియు గ్రామం రైతులు హాజరైనారు.

## జిల్లాలో 54 మంది ఉపాధ్యాయులకు బెస్ట్ టీచర్స్ అవార్డుల ప్రదానం

గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5 తేదీన జరుగు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 10 గంటలకు రెవెన్యూ కల్యాణ మండపం నందు గుంటూరు జిల్లా స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమం జరుగునని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి సి వి రేణుక తెలిపారు. గుంటూరు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన వారిలో ప్రధానోపాధ్యాయులు 9మంది, స్కూల్ అసిస్టెంట్లు సమాన కేటగిరి లో ఉన్న ఉపాధ్యాయులు 20 మంది, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 25 మంది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమానికి ఉదయం 9 గంటలకే హాజరుకావాలని డీఈవో సి వి రేణుక తెలిపారు.

## కె సి హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ శివశంకర రెడ్డికి జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు

గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: కొత్త రెడ్డిపాలెం కేసీ హై స్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ గణితం సబ్జెక్టులో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సిహెచ్ శివశంకర్ రెడ్డి గుంటూరు జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో జిల్లాస్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. 8 సంవత్సరాల పాటు కేసి ఎలిమెంటరీ స్కూల్ నందు 29 1/2 సంవత్సరాల పాటు కేసి హైస్కూల్లో మొత్తంగా 38 సంవత్సరాలు ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులను జిల్లా రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనేటట్లు చేయటమే కాకుండా వారిని విజేతలుగా నిలపడంలో శివశంకర్ రెడ్డి విశేషమైన కృషి చేశారు. పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి అంశాలలో గణితం సబ్జెక్టు నందు అత్యధికంగా విద్యార్థులు ఉత్తీర్ణతకు ఆయన చూపిన విధి నిర్వహణ శ్రద్ధ అత్యంత ప్రశంసనీయం .ఈ సందర్భంగా హై స్కూల్ లోని వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు కొండవీటి కమిటీ అధ్యక్షులు, కరస్పాండెంట్, హై స్కూలు పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు, మిగతా కమిటీ సభ్యులు శివశంకర్ రెడ్డిని అభినందించారు.

## ఘనంగా గురుపూజ మహోత్సవం

గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:గుంటూరు పట్టాభిపురం మెయిన్ రోడ్డు లోని శ్రీపూజిత స్కూలులో"4" వ తేదీన ముందస్తుగాఖిగురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం లో ఉత్సాహభరితంగా, పండుగవాతావరణంలో గురుపూజోత్సవం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కంచెర్ల పద్మావతి ఉపాధ్యాయుల ప్రాముఖ్యతనువివరించారు. "టీచర్స్ అనేవారు జ్ఞాన దీపికలు. సమాజాన్ని మలచే శక్తి గురువులదే. విద్యార్థుల భవిష్యత్తునుతీర్చిదిద్దడమే కాకుండా, సమాజాన్ని మంచి దిశలో నడిపించే బాధ్యత టీచర్స్" అని ఆమె తెలియజేశారు.ఈవేడుకలలో భాగంగా సీనియర్ టీచర్ సత్యవతి ని ఘనంగా సన్మానించారు.విద్యా రంగంలో ఆమె చూపిస్తున్న కృషి, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపుతున్న అంకితభావాన్ని పద్మావతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా స్కూల్ లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో సత్యవతి చిన్న పిల్ల మాదిరిగా మారిపోయి చురుకుదనంతో పాల్గొని అందరిలోనూ ఉత్సాహం, స్ఫూర్తిని నింపుతారని పద్మావతి కొనియాడారు. సీనియర్ అకౌంటెంట్ రమాదేవి ని సన్మానిస్తూ, ఆమె నిజాయితీ, పనిపట్ల అంకితభావం, లెక్కల్లో చూపే కచ్చితత్వాన్ని ప్రశంసించారు. అలాంటి సిబ్బంది ఉండటం పాఠశాల అదృష్టం" అని ప్రిన్సిపాల్ కొనియాడారు .తరువాత ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సరదా ఆటల పోటీలు నిర్వహించారు. నవ్వులుపూయించాయి. విద్యార్థులు తమ టీచర్స్ కోసం ప్రత్యేకంగా పాటలు, స్కిట్లు ప్రదర్శించారు.

## 'కూటమి' ప్రభుత్వంలో గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి పెద్దపీట : బాలాజీ



చిలకలూరిపేట,సెప్టెంబర్4,ప్రభాతవార్త: పల్లెప్రగతి, దేశప్రగతి అని గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో సాకారమైందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామ స్వరాజ్యానికి కృషి చేయాల్సిన గత వైసిపి ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గతంలో స్థానిక సంస్థల నిధులు ఇవ్వకుండా వాటిని ఇతర అవసరాలకు ప్రభుత్వమే మళ్లించిందని, కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సంఘం నిధులను స్థానిక సంస్థల ఖాతాలలోకి వెళ్లకుండా దారి మళ్లించిందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయడంతో ఇవి పంచాయితీ ఖాతాలలో జమకానున్నాయని, పల్లెల అభివృద్ధికి తోడ్పాటుకానున్నాయని వెల్లడించారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించి ప్రత్తిపాటి ప్రతిష్టను పెంచే విధంగా పనిచేద్దాం

### - డైరక్టర్ల తొలి సమావేశంలో యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా

చిలకలూరిపేట,సెప్టెంబర్4,ప్రభాతవార్త: నియోజకవర్గ పరిధిలోని రైతు సోదరులకు మరింత మెరుగైన సేవలు అందించి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ప్రతిష్టను పెంచేవిధంగా మనందరం పనిచేద్దామని గురువారం మార్కెట్‌యార్డ్ సమావేశమందిరంలో యార్డ్ డైరక్టర్లతో నిర్వహించిన తొలి సమావేశంలో యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా అన్నారు.



నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఈ క్రాప్ నమోదు పూర్తి స్థాయిలో జరిగేటట్లు రైతులను చైతన్యవంతం చేయాలని, అలాగే క్షేత్రస్థాయిలో అధికారులు కూడా ఈ క్రాప్ నమోదు విషయంలో పూర్తిస్థాయిలో రైతులకు సహకారం అందించాలని తెలిపారు. అలాగే గ్రామాలలో వ్యవసాయ పనుల నిమిత్తం పంటపొలాలలకు వెళ్లే పలు డొంక రోడ్లను అభివృద్ధి చేయాలని, వాటికి సంబంధించిన వివరాలను డైరక్టర్లు అందచేయాలని కోరారు. అదేవిధంగా పాత, కొత్త యార్డులతలో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలని పాలకవర్గ సమావేశంలో నిర్ణయించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో రైతులను యార్డ్ పాలకవర్గాలు గాలికి వదిలేసారని, నాటి తప్పులను సరిచేసి,రైతులకు యార్డ్ ద్వారా అందే ప్రతి ప్రయోజనాన్ని పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకొని ప్రత్తిపాటి ప్రతిష్టను ఇనుమడింపచేసేందుకు అందరం కృషి చేద్దామని చైర్మన్ వివరించారు. ఈ సమావేశంలో గౌరవ సభ్యుడు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, యార్డ్ కార్యదర్శి రాయుడు, డైరక్టర్లు అనంత వీరకుమారి, గుదె అంజలి, కూరపాటి నాగమల్లేశ్వరి,చెన్నంశెట్టి పద్మావతి,పల్లపు సుమలత, మందా దుర్గాభవాని, నెల్లూరి శాంతిప్రియ, జాష్టి రవి, షేక్ అబ్దుల్ నబీ, కాట్రు శ్రీనివాసరావు, పోపూరి హనుమంతరావు, ఆముదాల లీలాకిషోర్, మోగిలి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పసుమర్రు హైస్కూల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఒ సుభాని

చిలకలూరిపేట,సెప్టెంబర్4,ప్రభాతవార్త: పసుమర్రు గ్రామంలో ఉన్న మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌ను గురువారం నరసరావుపేట ఉపవిద్యాశాఖాధికారి మహబూబ్‌సుభాని, మండల విద్యాశాఖాధికారి బి సత్యనారాయణ సింగ్‌లు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి 10వ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయుటకు తగు సూచనలు, సలహాలు అందించారు. సాయంత్రం పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడైన బొప్పూడి వెంకటేశ్వర్లు, పాఠశాలలోని సీనియర్ గణిత ఉపాధ్యాయుడు ఎన్ శంకరరావులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు యడవల్లి హనుమంతరావు అధ్యక్షత వహించి ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత విద్యార్థులకు తెలియచేశారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను సన్మానించారు.



## 'మోడరన్ స్టెల్లార్' లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట,సెప్టెంబర్4,ప్రభాతవార్త: పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాద్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు విజయలక్ష్మి ప్రసూన సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి జీవిత విశేషాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తమ ప్రసంగాల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ చేబ్రోలు మహేష్, ప్రత్యూష, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ప్రసూన, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తకు భాజపా నేతల ఆర్థికసాయం

నాదెండ్ల,సెప్టెంబర్4,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త కంభంపాటి ఆనందరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు గురువారం గణపవరం గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, బిజెపి నాయకులు పోతురి బ్రహ్మానందం, ఆళ్ల శివకోటిరెడ్డి, గోరంట్ల పిచ్చియ్య, చేరెడ్డి విజయభాస్కరరెడ్డి, సంగారెడ్డి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పేపర్ బాయ్స్‌కు సత్కారం

చిలకలూరిపేట,సెప్టెంబర్04,ప్రభాతవార్త: వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు గురువారం పలు పేపర్లలో పనిచేస్తున్న బాయ్స్‌ను క్లబ్ సభ్యులు సత్కరించారు. ఆంధ్రజ్యోతి పేపర్‌ను పాఠకులకు అందించే పేపర్‌బాయ్ గణేష్, ప్రజాశక్తి పేపర్‌ను పాఠకులకు అందించే కిరణ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు ఎవియస్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు. వాసవీక్లబ్ అధ్యక్షుడు ఐతా వెంకటప్రసాద్, క్లబ్ సభ్యులు శనగపల్లి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం, చేవూరి కృష్ణమూర్తి, శిఖాకొల్లి రామారావు, ఆలపాటి కాలేషా, పొట్టి సుబ్బారావులు పాల్గొన్నారు.



## బిఆర్‌విజి మున్సిపల్ హైస్కూల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



చిలకలూరిపేట,సెప్టెంబర్4,ప్రభాతవార్త: పట్టణంలోని పండరీపురంలో ఉన్న బిఆర్‌విజి మున్సిపల్ హైస్కూల్‌నందు గురువారం ముందస్తు ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గేరా నాగేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి అన్ని వృత్తులలో పవిత్రమైనదని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మద్య అనుబంధం, తల్లిదండ్రులు బిడ్డలపట్ల చూపించే ప్రేమవలే పరస్పరం నిర్మలమైనదని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షనతో ఎదిగా ఉన్నతస్థానాలను అధిరోహించాలని ఎల్లప్పుడు కోరుకునే వ్యక్తి ఉపాధ్యాయుడని వివరించారు. విద్యార్థిని, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సభలో సీనియర్ ఉపాధ్యాయునీలు అయిన కే మేరిగ్రేస్, యం స్వరూపరాణి, షేక్ మహ్మద్ ఆలీలను ఘనంగా సత్కరించారు.

## ఇంటర్ విద్యార్థికి రూ.10వేల ఆర్థికసాయం

చిలకలూరిపేటటౌన్,సెప్టెంబర్04,ప్రభాతవార్త: స్థానిక స్వచ్ఛంద సేవాసంస్థ ఆర్ఆర్‌హెచ్‌డియస్ ఆధ్వర్యంలో పురుషోత్తమపట్నంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఇంటర్ పూర్తిచేసిన మానస అనే విద్యార్థినికి అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ యం సుధేవ్ ద్వారా రూ 10వేల నగదును ఆ విద్యార్థిని తండ్రి యం రమేష్‌కు అందచేశారు.



సంస్థ సిఈఓ పులిపాటి కెనడీ మాట్లాడుతూ తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. చిలకలూరిపేట ఐడిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ మహేష్, ఎబియం గోపికృష్ణ, విడదల శంకరరావు, విడదల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్ఆర్ఎంలో ఘనంగా గురుపూజోత్సవం

మంగళగిరి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం సాయంత్రం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్ ( హైదరాబాద్) ప్రొఫెసర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఎంతో గౌరవ ప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న గురువులందరూ దేశభక్తి, ఆలోచనాత్మక పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా తన గురువైన డాక్టర్ ప్రఫుల్ల చంద్ర రే జీవిత ప్రస్థానాన్ని ప



వర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా. వివరించారు. యూనివర్సిటీ ప్రోవైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే శక్తి గల టీచర్లు దేశాభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. యూనివర్సిటీ ప్రొఫెసర్లందరూ బాధ్యతగా బోధన, పరిశోధనల్లో తమకున్న ప్రతిభను విద్యార్థులకు పంచాలన్నారు. ఎస్ఆర్ఎం విద్యానం స్థల రీసెర్స్ (గ్రూప్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయులకున్న విలువ వెలకట్టలేనిదనీ, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు కలిగిన సుందర్ పీచాయ్, సత్య నాదెళ్ల వంటి వారంతా వారివారి టీచర్ల ద్వారా అభివృద్ధి పథంలో నడిచిన వారేఉన్నాడు.

### 10 మందికి అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ అవార్డులు.......

ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యం బోధనలో రాణిస్తున్న 10 మంది ప్రొఫెసర్లకు అవుట్ స్టాండింగ్ ఫ్యాకల్టీ ఆవార్డులను ప్రకటించింది. డాక్టర్ కే ఏ సునీత, డాక్టర్ తో సిఫ్ ఖాన్, డాక్టర్ ప్రద్యుల్ కుమార్ సాంకి, డాక్టర్ రమేష్ వడ్డి, డాక్టర్ జేసిపీ భగత్ సింగ్, డాక్టర్ జాకర్ అహమ్మద్ దార్, డాక్టర్ జతీష్ కుమార్ దాస్, డాక్టర్ లలిత్ మహాపాత్ర, డాక్టర్ వినీ త్ థామస్, డాక్టర్ నలేటి సుమలతలు అవార్డులను అందుకున్నారు. డాక్టర్ వీ ఎస్ రావు ఫౌండేషన్ ఏటా డాక్టర్ హెచ్పీ తివారీ పేరిట అందజేసే ప్రతిష్టాత్మక పురస్కారం ఈ ఏడాది డాక్టర్ ఆనిర్బన్ ఘోష్కు లభించింది.. వీరందరికీ ఆవార్డు కింద రూ.50 వేల నగదు పారితోషికం, ప్రశంసా పత్రం జ్ఞాపికలను ప్రదానం చేశారు. అనంతరం ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న మరో 22 మంది అధ్యాపకులను వేదికపైకి ఆహ్వానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు స్వయంగా ఎంపిక చేసిన మరో 9 మంది ప్రొఫెసర్లకు పాపులర్ బెస్ట్ ఫ్యాకల్టీ పురస్కారాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, హెచ్ ఆర్ డైరెక్టర్ సామల ఐజక్, శివరంగన్, రేవతీ బాలక్రిష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## దైవప్రవక్త ముహమ్మద్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు

మంగళగిరి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) జన్మదినోత్సవ సందర్భంగా దేశ ప్రజలందరికి నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జలీల్ మాట్లాడుతూ ప్రవక్తసౌదీ



అరేబియా దేశంలోని మక్కా పట్టణం లో జన్మించి మదీన నగరంకు వెళ్ళి ప్రపంచం లో దాదాపుగా 195 దేశాల్లో ఇస్లాం ను వ్యాపింపచేచారు. ముహమ్మద్ ప్రవక్త గొప్ప జీవితాన్ని స్మరించుకునే రోజు ఇది. ఆయన బోధనలు మనల్ని ధర్మం, శాంతి వైపు నడిపిస్తాయనినమ్ముతున్నారు. మన జీవితాన్ని ప్రేమ, ఆనందాలతో నింపాలని ఆకాంక్షి స్తున్నాను. ఇస్లాం అనేది శాంతి కి చిహ్నం. మొదట మానవుడు, ప్రవక్త ఆదమ్, హవ్వా నుండి చివరి దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) 1,24,000 ప్రవక్తలు కృపాశీలుడు, అనంత కరుణామయుడు సృష్టికర్త అయిన అల్లాహ్ ఒక్కడే ప్రపంచ మానవాళికి ఆరాధ్యదైవం దీన్, దునియా, అఖిరాత్, షరియత్, తరిఖత్, మారిఫత్ హఖీఖత్ సూక్తులను ఆచరించారు. హఫీజ్, ఆలిం, ముఫ్తీ, ఫాజిల్ ఖురాన్ గ్రంధాని అనువాదం చేసి ప్రతి విశ్వాసి అనుసరించే విధంగా చేశారు. అదేవిధంగా ఇస్లాంను స్వీకరించిన ప్రతి విశ్వాసి తౌరాత్ జబూర్,ఇంజీల్, ఖురాన్ గ్రంథాలను అల్లాహ్ పంపబడిన గ్రంధాలుగా విశ్వసించాలన్నారు. వాటితో పాటు ముఖ్యంగా కల్మే , తయ్యిబ ,నమాజ్ రోజ ,హజ్జ్ ,జకాత్ ను ఆచరించిన వ్యక్తి నిజం అయిన ముస్లిం అని దైవప్రవక్త ముహమ్మద్ ప్రచారం చేశారు. అల్లాహ్ పంపించబడిన దైవదూత జీబ్రాయిల్ అలైహి సలాం ఆకాశం నుండి వచ్చిన ఖురాన్ ను ఆచరించాలని హితబోద చేసేవారు. మానవుని పుట్టుక సముద్రం లోని ఒక్క బిందువు లాంటిది. ముస్కీర్, నక్కీర్ ద్వారా చనిపోయిన ప్రతి మానవుడిని తను చేసిన పాపపుణ్యాలను లెక్కించబడతాయి, మనిషి చనిపోయినాక ,మన్ రబ్బుక, మన్ దీనుక, మన్ నబ్బీయుక ఈ మూడు ప్రశ్నకు సమాధానం చేప్పిన వ్యక్తి స్వర్గంకి చెప్పని వ్యక్తి నరకానికివెళ్తారని అని ముహమ్మద్ ప్రవక్త వారు హితబోద చేసేవారు. ముహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు జరుపుకోవటం ఆనందముగా, సంతోషంగా ఉందని జలీల్ పేర్కొన్నారు. ఈ పండుగరోజున మీపై, మీ కుటుంబ సభ్యులందరిపై అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జలీల్ తెలియజేశారు.

## కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ బ్రాంచ్ కార్యాలయాన్ని తనిఖీ

### చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆగ్రహం..



మంగళగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మంగళగిరి బ్రాంచ్ ఇంచార్జ్ పని తీరుపై వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వారి కిరణ్ చంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న మంగళగిరి బ్రాంచ్ కార్యాలయాన్ని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ గురువారం తనిఖీ చేశారు. రైతులకు యూరియా బస్తాలను సక్రమంగా అందించాలని, రైతుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయని, పని తీరు మార్చుకోకపోతే ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. రైతుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని అధికారులను సూచించారు.

## మైనార్టీల అభ్యున్నతికి కృషి : లోకేష్ ధన్యవాదాలు

మంగళగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: ఏపీ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన టిడిపి సీనియర్ నాయకుడు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ను గురువారం మంగళగిరి పట్టణంలోని ఎంఎస్ఎస్ భవన్ టిడిపి కార్యాలయంలో మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఇబ్రహీం ని కలిసి శాలువా కప్పి,



పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆయన, "ఇబ్రహీం నియామకం మైనారిటీలకు గర్వకారణం. ఆయన కృషి, పట్టుదలతో నియోజకవర్గ అభివృద్ధి మరింత బలపడుతుంది. మైనారిటీ వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషికి ఇది సరైన గుర్తింపు" అని అన్నారు. ఇబ్రహీం నియామకం టిడిపి బలోపేతానికి తోడ్పడుతుందనీ తెలియజేసారు...సత్కరించిన వారిలో ఏఎంసీ డైరెక్టర్ వీరిశెట్టి శ్రీనివాసరావు, మాదాల రమేష్ బాబు తదితరులు సత్కరించారు.

## స్వచ్ఛ ఆంధ్ర మిషన్ డైరెక్టర్ భూలక్ష్మికి అభినందన

మంగళగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: మంగళగిరి పార్క్ రోడ్డు యాదవపాలెంలో ఇటీవల రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఆరుద్ర భూలక్ష్మి మ్మని ఆమె కార్యాలయంలో టీడీపీ పట్టణ బీసీ సెల్ ఆధ్వర్యంలో గురువారం టీడీపీ బీసీ నాయకులు కలసి



అభినందించారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, నాయకులు భూలక్ష్మి మ్మని శాలువాతో సత్కరించి బోకే అందజేశారు. అనంతరం యాదవ్ మాట్లాడారు. నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలుగా భూలక్ష్మి మ్మ మహిళలను సమన్వయం చేస్తూ పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో ముందంజలో ఉండి, పార్టీలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, గుంటూరు పార్లమెంటు పద్మశాలి సాధికార సమితి కార్యదర్శి జొన్నాదుల బాలకృష్ణ, టీడీపీ బీసీ నాయకులు రుద్రు కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, మురళి, దానబోయిన రామారావు, తన్నీరు కృష్ణబాబు, ఓడిశా నరేష్, కలవకొల్లు వీర రాఘవులు, కొత్త శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నవులూరులో తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్ వేడుకలు



మంగళగిరి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: నవులూరులో టీడీపీ నాయకులు కొల్లి వెంకట్రావు కార్యాలయంలో బుధవారం రాత్రి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బోగి వినోద్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రుద్రు శ్రీనివాసరావు, మర్రి ఏసుబాబు, బత్తుల నాగరాజు, పేరుబోయిన వెంకటేశ్వరరావు, ఊదారపు శేషగిరిరావు, తోట శ్రీనుబాబు, మూరకొండ ఉమా, తోట సాంబ, పానకాలరావు, శ్రీకాంత్, రుద్ర గోపి, బత్తుల హనుమంతరావు, కాటా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీటింగ్స్ పంచుతున్న ఎస్ఎఫ్ఐ సంఘ నాయకులు

పెదనందిపాడు, సెప్టెంబర్ 4 , ప్రభాతవార్త: భారతీయ విద్యార్థి ఫౌండేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు అనంతరం పెదనందిపాడు కాకుమాను మండలాలలోని వివిధ స్కూల్స్, పాఠశాలలు. కాలేజీల అధ్యాపకులకు. ఉపాధ్యాయులకు



గ్రీటింగ్ కార్డు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు . ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్ అభిలాష్ లు మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని వృత్తులు ఉన్న వారి అందరినీ తయారు చేసే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని.అందుకే ఆ వృత్తి అంటే మాకు ఎంతో గౌరవం అనే నినాదంతో ఉన్న గ్రీటింగ్ కార్డును ఉపాధ్యాయులకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశామన్నారు . కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం 2020 వల్ల భవిష్యత్తులో ఉపాధ్యాయులు ఉండే వాళ్ళని చరిత్రలో చెప్పుకునే రోజులు రాబోతున్నాయని వారు విమర్శించారు. ఎన్ ఈ పి వ్యతిరేకిస్తేనే భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి ఉంటుందని లేకపోతే కనుమరుగైపోయే ప్రమాదం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రదీప్, శ్యామ్, భాగ్యరాజు ,తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికలకు సమాన హక్కులు అవకాశాలు కల్పించాలి

పెదనందిపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: సమాజంలో బాలబాలికలకు స్త్రీ పురుషులకు సమాన అవకాశాలు సమాన గౌరవాలు కల్పించడం.లింగ వివక్షతను తగ్గించడం వలన న్యాయమైన సమాజాన్ని నిర్మించగలమని చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారిని జి విజయలక్ష్మి మ్మ అన్నారు. వరగాని సబ్ సెంటర్లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.



అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాతే వివాహం చేయటం ఆరోగ్యపరమే కాకుండా అన్ని విధాల మంచిదని. బాల్య వివాహాలు వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. అమ్మాయిలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు పొందాలని వారి శారీరకంగా మానసికంగా పురుషులతో సమానంగా గౌరవించాలని అప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి సూపర్వైజర్ ఎండి జరీన. లావణ్య. అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

పెదనందిపాడు సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: విద్యార్థులను ఉపాధ్యాయులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని. వారి మనసెరిగి విద్యాబోధన చేయటం పట్ల ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పెదనందిపాడు మండల విద్యాశాఖ అధికారులు కేఎఫ్ కెనడీ పి జాకబ్ లు అన్నారు. గురువారం



పెదనందిపాడు భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు పాఠాలు బోధి స్తున్న. ఐ ఈ ఆర్ పి ఉపాధ్యాయులు. పూర్ణచంద్రరావు. సురభి. పరిమళలను. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అడ్వాన్స్ గా వారి కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు ఘనంగా సత్కరించారు. ఇదేవిధంగా మండలంలోని పలు పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎంఈఓ 1 కెఎఫ్ కెనడి. ఎంఈఓ 2. పి జాకబ్ లు ఘనంగా సత్కరించి వారికి పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన పలు కార్యక్రమాలను సూచించారు.

## పెద్ద గొట్టిపాడు గ్రామంలో పొలంబడి

ప్రత్తిపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: మండలంలోని గొట్టిపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కేంద్రీయ సస్య రక్షణా కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి కె. వీరయ్య చౌదరి మరియు మండల వ్యవసాయ అధికారి షేక్.సుగుణ బేగం హాజరైనారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్తి పొలాలను పరిశీలించడం జరిగింది. కె.వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంటలో తామర పురుగులు మరియు పేను బంక గుర్తించడం జరిగింది పురుగులను గుర్తించడం జరిగింది.వీటి నివారణకు వేప నూనె ఒక లీటర్ నీటికీ 5 ఎమ్ఎల్ చొప్పున పిచ్చికారి చేసుకోవాలి.అదేవిధంగా రసం పీల్చే పురుగులు ఎక్కువగా ఉన్న ఎడల ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా ఎసిటమిప్రిడ్ 0.2 గ్రాములు లీటరునీటికి పిచ్చికారి చేసుకోవాలని తెలియ ేశారు.మండల వ్యవసాయ అధికారి మాటా



డుతూ రైతులు ఎరువుల విషయంలో ఎలాంటి ఆందోళన చందనవసరం లేదు అని తెలియజేశారు. అదేవిధంగా యూరియా మీ చెంతకు అనే కార్యక్రమం ద్వారా ఎరువుల విషయంలో రైతులందరికీ అవగాహన కల్పించడం జరిగింది.మండలంలో సాగు చేసిన పంటలకు కావాల్సిన ఎరువులు రైతు సేవ కేంద్రాలు,పిఎసిఎస్ మరియు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి. కావున రైతులందరూ ఎటువంటి ఆందోళన ఆందోళన చ్నెదనవసరం లేదు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఏ.షణ్ముఖ రెడ్డి మరియు గ్రామం రైతులు హాజరైనారు.

## కెఎల్ యూనివర్సిటీలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన

తాడేపల్లి,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త : యువతలో మాదక ద్రవ్యాల అలవాటు పెద్ద సవాలుగా మారిందని,మొదట స్నేహితుల ఒత్తిడి లేదా ఆసక్తితో మత్తు పదార్థాలతో మొదలై తర్వాత డ్రగ్స్‌కి బానిసై జీవితాన్ని పూర్తిగా నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఈగల్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఆకే రవికృష్ణ అన్నారు.విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒకసారి ఈ చీకటి లోకంలోకి అడుగు పెట్టాక,బయటకు రావడం చాలా కష్టం అన్నారు.ప్రభుత్వం,పోలీసులు,సమాజం



కలసి ఈ సమస్య నుండి అధిగమించే దిశగా పయనిస్తూ మాదక ద్రవ్యాలను అరికడుతున్నామని,అదేవిధంగా విద్యార్థులు "డ్రగ్స్ ఒద్దు బ్రో" అనే నినాదంతో ముందుకు సాగి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.గంజాయి,డ్రగ్స్ పై ఉక్కుపాదరం మోపుటకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చి ఏపిలో గంజాయిసాగు పూర్తిగా అరికట్టడం జరిగిందన్నారు.ఓడిస్సాలో 5జిల్లాల నుండి ఏపి లోకి గంజాయి రవాణా జరుగుతుందని దీన్ని అరికట్టడానికి ఇంటర్ స్టేట్ చెక్ పోస్టు ఏర్పాటు చేశామన్నారు.గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఏటివి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దు ష్ప్రలితాల గురించి అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని కోరారు.వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ తమ వర్సిటీలో ఎటువంటి ర్యాగింగ్ లేకుండా ప్రతి విద్యార్థి ఎంతో సంతోషంగా,భద్రంగా ఉంటున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ ప్రసాద్,ఈగల్ డిఎస్పీ సింగయ్య,ఇన్‌స్పెక్టర్ విక్టర్,ఎస్సై సునీల్,ఈగల్ సిబ్బంది,1000మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కెఎల్‌యులో మరో సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రారంభం

తాడేపల్లి,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త : కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో నెట్ వర్కింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,సైబర్ సెక్యూరిటీ వంటి రాబోయే తరాలకు చెందిన సాంకేతికతలలో నైపుణ్యాభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళే దిశగా ఒక ముఖ్యమైన అడుగు సూచిస్తుందని జునిఫర్ అకాడమీ గ్లోబల్ హెడ్ అర్చన యాదవ్ తెలిపారు.వర్సిటీలో జునిఫర్ ఏఐ డ్రివెన్ క్యాంపస్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రారంభించి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గౌరవాతిథిగా ఎడ్యూ స్కిల్స్ సిఈఓ శుభజిత్ జగదేవ్



హాజరుకాగా విసి డాక్టర్ కె.రాజశేఖరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. అర్చన యాదవ్,శుభజిత్ జగదేవ్,రాజశేఖరరావు లు మాట్లాడుతూ ఇది పరిశ్రమ ఆధా రిత జ్ఞానం,ప్రపంచ ప్రామాణిక శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయులు,అధ్యాపకులకు సాధికార వరదంలో కెఎల్‌యు నిరంతర నిబద్ధత ప్రతిబింబిస్తుందన్నారు.ఒక ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించి అందులో 60మంది శిక్షణ పొందుతున్నారన్నారు.కార్య క్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జిపిఎస్ వర్మ,ప్రొఫెసర్ డాక్టర్ జివిఎస్ వర్మ,డాక్టర్ ఎవియస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డాక్టర్ రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు హాజరయ్యారు.

## అన్నిదానాల్లో కెల్లా అన్నదానమే మిన్న



పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: అన్ని దానముల కన్న అన్నదానమె మిన్నయని, ప్రతి ఒక్కరూ ఆకలిగా ఉన్నవారికి పట్టెడన్నము పెట్టాలన్న ఆర్యోక్తిని ఆచరణలో పెట్టాలని టిడిపి నియోజకవర్గ నాయకుడు సుఖవాసి సుధీర్‌చంద్ అన్నారు. నిడుబ్రోలు రైలుపేటలో రెల్లి కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక మండపం వద్ద గురువారం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్‌చంద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇక్కడ మట్టి వినాయకున్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినియక చవితి సందర్భంగా నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ఏదో ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయాలన్న తలంపుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడుబ్రోలు పట్టణాధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయవృత్తి ఉన్నతమైంది

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: వృత్తులన్నింటిలోకి ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు బేతాళ ఝాన్సీరాణి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సాయి ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గౌరవభావంతో ఉండి క్రమశిక్షణాయుతమైన విద్యను అభ్యసించాలని కోరారు. చదువు ద్వారానే సమాజంలోని అంతరాలు తొలగుతాయన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యనభ్యసించి ఉన్నతులుగా ఎదగాలన్నారు. లయన్స్‌క్లబ్ రీజినల్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించిన ఉపాధ్యాయులు ఎన్నటికీ గౌరవింపబడతారన్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్‌వి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధన చేస్తున్నామన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా తమ స్కూల్‌లోని ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. అనంతరం ఇరువురు ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి, కార్యదర్శి జి.శోభ కలూష, కోశాధికారి పి.నిర్మలాదేవి, క్లబ్ సభ్యులు కె.నరసింహాచారి, జి.కృష్ణకుమారి, పరాశరం శేషుకుమారి, పి.ఉమాకుమారి, టి.శ్రీలక్ష్మి, పి.మోహనలక్ష్మి, విమల తదితరులు పాల్గొన్నారు.




## వైకాపా నాయకుడు డక్కుమళ్ళకు పితృవియోగం

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి డక్కుమళ్ళ రవి తండ్రి డక్కుమళ్ళ మృత్యుంజయరావు(83) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. మృత్యుంజయరావు మృతి వార్త విన్న నాయకులు, కార్యకర్తలు నిడుబ్రోలు రవి ఇంటికి వెళ్ళి మృత్యుంజయరావు మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో వైకాపా నాయకులు వడ్రాణం ప్రసాదరావు, బొనిగల రాజారావు, షేక్ నాజర్, మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, ఆకుల వెంకటేశ్వరరావు, బోయిన శివనాగరాజు, షేక్ షఫాయితుల్లా, చింతలపూడి మురళీకృష్ణ, అమిరినేని సాంబశివరావు, ఎందేటి వెంకటసుబ్బయ్య తదితరులున్నారు.

## ఇలా ఉంటే.....వర్షపాతం నమోదు ఎలా...?

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: పొన్నూరు మండలంలో ఎంత మేరకు వర్షం కురిసింది అని తెలుసుకునేందుకు స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వర్షపాతం నమోదు చేసుకొనేందుకు రెయిన్‌పాల్ గేజ్‌ని ఏర్పాటు చేశారు. దానికి భద్రత కల్పించేందుకు చుట్టూ పెన్సింగ్ వేశారు. ఈ ఏర్పాటు చేసిన గేజ్‌లోకి పశువులు, మనుష్యులు ఇతర జంతువులు ఏవీ వెళ్లకుండా ఉండేందుకు ప్రగడ్బందీ చర్యలు తీసుకున్నారు. అంత వరకు బాగానే ఉంది. రెయిన్‌పాల్ గేజ్ చుట్టూ అడవిని తలపించేవిధంగా పిచ్చి మొక్కలు పెరిగి రెయిన్‌పాల్ గేజ్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. ఈ విధంగా చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ఉంటే రెయిన్ పాల్ గేజ్‌లోకి వర్షం ఎలా పడుతుంది....? వర్షం ఎంత కురిసింది ఖచ్చితమైన కొలత వస్తుందా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు రెయిన్ గేజ్ చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి సక్రమంగా వర్షపాతం నమోదు చేసేందుకు వీలుగా చూడాలని పలువురు కోరుతున్నారు.



## ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్స్‌కు 70వ ర్యాంకు

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ(ఎంహెచ్ఆర్‌డీ) గురువారం విడుదల చేసిన 2025వ సంవత్సరం ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్(నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి జాతీయస్థాయిలో 70వ ర్యాంకు లభించిందని యూనివర్సిటీ వైస్ చాన్ ్సలర్, కన్వీనర్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి 70వ ర్యాంకు లభించిందన్నారు. అదేవిధంగా ఇంజినీరింగ్ విభాగంలో కూడా80వ రా ్యంకు సాధించినట్లు చెప్పారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100పాయింట్లు స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకి ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుండి గ్రాంట్లు అందుతాయన్నారు. విజ్ఞానిక్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల ప్రముఖ బహుళ జాతి కంపెనీలు వర్శిటీ విద్యార్థులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయన్నారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సమాజంలోని అన్ని రంగాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, పరిశోధనలను ప్రోత్సహించడం వల్లే జాతీయస్థాయిలో మెరుగైన ర్యాంకును సాధించామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఈ ర్యాంకును సాధించడానికి ముఖ్య కారణం వర్సిటీ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్, స్టూడెంట్స్ అని అన్నారు. యూనివర్సిటీలో పరిశోధనలను ప్రోత్సహించడానికి దేశంలోని ప్రముఖ రీసెర్చ్ ఆర్గనైజేషన్ సంస్థలతో అవగాహన ఒప్పందాలను కూడా ఏర్పరచుకున్నామన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు ప్రత్యేకంగా అభినందించారు.



## ఎన్నికల హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని ఏపీటీఎఫ్ అధ్యక్షుడు ఎంఎం



ఖుద్దూస్ డిమాండ్ చేశారు. మండలంలో ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖుద్దూస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మేరకు న ఆలుగు డీఏలను తక్షణమే విడుదల చేసి మాట నిలబెట్టుకోవాలన్నారు. పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, పీఆర్సీ కమిషన్ ఆలస్యం అయితే 30శాతం మధ్యంత భృతి ప్రకటించాలన్నారు. జిల్లా కార్యదర్శి గడ్డిపాటి శివరామకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యాప్‌ల పని భారం తగ్గించాలని, అసెస్మెంట్ పుస్తకాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకున్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిషోర్‌షా, ఎ.శ్రీనివాసరావు, బాలకృష్ణ, నాయక్, రమేష్, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రాణత్యాగం చేసినఉమేష్‌చంద్ర -మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త) : ప్రజల కోసం ప్రాణం ధారపోసిన పోలీస్ అధికారిగా ఉమేష్‌చంద్రను తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ సందర్భంగా నిజాయితీ, ధైర్యం ప్రజాసేవ ఆయన మనకు అందించిన వారసత్వం వంటివని కొనియాడారు. దివంగత ఐపిఎస్ అధికారి చదలవాడ ఉమేష్‌చంద్ర 26వ వర్ధంతి కార్యక్రమం గురువారం తెనాలి చెంచుపేటలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య




అతిథిగా హాజరైన మనోహర్ మాట్లాడుతూ ప్రజాసేవ పరమ ధర్మమని చదలవాడ జీవితం చాటి చెప్పిందని, ఆయన చరిత్ర నేటి పోలీస్ అధికారులకు, యువతకు స్పూర్తిగా నిలుస్తోందన్నారు. ధైర్యానికి పర్యాయపదంగా అరాచక శక్తులను అణిచివేసారన్నారు. ఫ్యాక్షన్ గడప కడపలో ప్రజల మనిషిగా గుర్తింపు పొందలిగారన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి ఆయుధం లేకుండా సాయిధ నక్సలైట్లకు ఎదురు వెళ్ళటం ఉమేష్ చంద్ర ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఆఖరి శ్వాస వరకు తన పోరాటం ఆపలేదన్నారు. బుల్లెట్లు శరీరాన్ని చిద్రం చేస్తున్నా నక్సలైట్లను నిలువరించే ప్రయత్నం చేసారన్నారు. కేవలం మృత్యువు మాత్రమే ఆయన సాహసాన్ని నిలువరించగలిగిందని, ఆ క్షణాలే పోలీస్ చరిత్రలో అమర గాధగా నిలిచాయని ఆలపాటి వివరించారు. ఉమేష్‌చంద్ర మరణం రాష్ట్రాన్ని కదిలించగా సంఘటన జరిగిన సంజీవరెడ్డి నగర్ సెంటర్‌తో పాటు తెనాలిలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఉమేష్‌చంద్ర సతీమణి, పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిజాయితీ పరుడైన ఒక పోలీసు అధికారిని ప్రజలు ఎప్పటికీ గుర్తు ఉంచుకుంటారనటానికి ఈ వర్ధంతి కార్యక్రమమే నిదర్శనమన్నారు. స్వచ్ఛందంగా నివాళులు అర్పించేందుకు తరలి వచ్చిన ప్రజలకు చదలవాడ కుటుంబీకురాలిగా కృతజ్ఞతులు తెలుపుతున్నానన్నారు. తెనాలి సబ్ కలెక్టర్ సంజనసింహ మాట్లాడుతూ తన తండ్రి నుండి దివంగత ఉమేష్‌చంద్ర గురించి తెలుసుకుని ప్రేరణ పొందానన్నారు. తెనాలి డిఎస్పీ జనార్ధన్ మాట్లాడుతూ పోలీస్ అంటే ఎలా ఉండాలన్న దానిని ఉమేష్‌చంద్ర చూపారని, ప్రతి ఒక్క పోలీసు అధికారి, సిబ్బంది అదే బాటలో పయనిస్తే ప్రజల మెప్పును పొందగలుగుతారన్నారు. ప్రత్యేకించి ఉమేష్‌చంద్ర ఎస్పీగా ఉన్న కాలంలో ఆయన దగ్గర పనిచేసిన అధికారులు చెప్పిన మాటలు ఆహుతులను ఆలోచించేసాయన్నారు. తొలుత నాదెండ్ల, ఆలపాటి, చదలవాడ తదితరులు ఉమేష్‌చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చిన్నారులు నుండి గౌరవ వందనం స్వీకరించారు. సభాకార్యక్రమం తదుపరి కలెక్టర్ నాగరణి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పుర ప్రముఖులు, పోలీసు సిబ్బంది ఉమేష్‌చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో చదలవాడ కుటుంబీకులు భుజంగరావు, క్రాంతి, ఉమామహేశ్వరరావు, సాంకేతిక విద్యాశాఖ అధికారులు, కోస్తా జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. చదలవాడ కటుంబీకుల భావోద్వేగాలు, అభిమానులు, స్థానిక విద్యావేత్తల ప్రసంగాలు పలకరింపులు అక్కడి వాతావరణాన్ని మరింత గంభీరంగా హృద్యంగా మార్చాయి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త): తెనాలి నియోజకవర్గంలోని 15 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. గురువారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 15 మంది లబ్ధిదారులకు 10



లక్షల ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా లక్షలాదిమంది పేదల వైద్యానికి సహాయం అందించి వారి జీవితాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ పేదలు కూడా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సహాయం పొందలేని స్థితిలో ఉండకూడదని కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా వారికి ఆర్థికంగా ఆరోగ్యపరంగా భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. దీని ద్వారా పేదలు కార్పొరేట్ వైద్యశాలలో కూడా వైద్యం చేయించుకునే సౌకర్యం కల్పించింది కూటమి ప్రభుత్వమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దుస్, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యంలో బంగారు పతకం సాధించిన తెనాలి యువతి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త): పట్టణంలోని నందుల పేటకు చెందిన కొండవీటి సాయి శ్రీనిజ ఆయుర్వేద వైద్యం తుది పరీక్షల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించింది. డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన బీఏఎంఎస్ (బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ) తుది పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి, డాక్టర్ నూరి రామశాస్త్రి ఆయుర్వేద కళాశాల బెస్ట్ అవుట్ గోయింగ్ స్టూడెంట్ గా ఎంపికయింది. మొత్తంగా మూడు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించి సెప్టెంబర్ 9న నిర్వహించే స్నాతకోత్సవంలో అందుకోనుంది. ఆమేరకు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి ఆహ్వానం అందినట్లు సాయి శ్రీనిజ తండ్రి శంకర్ సాయి శర్మ గురువారం తెలిపారు. సాయిశ్రీనిజ పట్టణంలోని సెయింట్ జాన్స్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివి, ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసి, ప్రస్తుతం తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద విద్యాలయంలో ఎండి కోర్సు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పలువురు సాయిశ్రీనిజ ని అభినందించారు.



## శ్రీ భావనాఋషి ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం:

తెనాలి టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త): పట్టణంలోని షరాఫ్ బజారులో వేంచేసిన శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనాఋషిస్వామి వారి దేవస్థానం నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణా ధికారిణి శారదాదేవి సమక్షంలో, కమిటీ



చైర్మన్ గా చిన్నం హరిగోపాల్ ప్రమాణ స్వీకారం చేయగా, సభ్యులుగా జొన్నాదుల మదన్మోహన్రావు, ఆకురాతి శ్రీనివాసరావు, తాడిపర్తి శ్రీనివాసరావు, గుంటి ధనలక్ష్మి ్మ, బాధ్యతలు స్వీకరించారు. నూతన కమిటీని రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ ఇతర పద్మశాలి సంఘ సభ్యులు అభినందించారు.

## ఎల్ఐసి ఆర్థిక భద్రతకు భరోసా

తిరువూరు, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) 69వ భీమా వార్షికోత్సవ సదస్సు తిరువూరు శాటిలైట్ కార్యాలయంలో మేనేజర్ ఎం.రమేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ ఉదయ్ భాస్కరరావు మాట్లాడుతూ ఎల్ఐసి ఆర్థిక భద్రతకు భరోసాలాంటిదని, ఒకనాడు నా చేత బలవంతంగా పాలసీ చేయించారని అనుకున్నాను. కానీ నా పిల్లల చదువులకు ఎంతో ఉపయోగపడిందని, అత్యవసర సమయంలో ఆర్థిక లోటు భర్తీ చేయడానికి ఎల్ఐసి బాండ్ మీద లోన్ తీసుకుని ఆర్థిక ఇబ్బందుల నుండి తప్పించుకొనవచ్చాన్నారు. ఆ క్రమంలో పోటీల్లో గెలిచిన విద్యార్థులకు మరియు వార్షికోత్సవం సందర్భంగా ఏజెంట్లకు బహుమతులు అందచేశారు. కార్య క్రమంలో కార్యాలయ ఏవోలు వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, క్లియాలు, డివోలు, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.



## సుపరిపాలన కూటమితోనే సాధ్యం

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: రాష్ట్రంలో సుపరిపాలన అందించే సత్తా ఒక్క కూటమి ప్రభుత్వానికే ఉందని ప్రజానీకం నమ్మారని, అందుకు కనీ వినీ ఎరుగని రీతిలో ఫలితాలను అందించారని టిడిపి నియోజకవర్గ నాయకుడు చెన్నుపాటి భాస్కర్ అన్నారు. స్థానిక ఆరవ వార్డులో రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రేషన్ నిర్వహణను సక్రమంగా నిర్వహించలేదన్నారు. కార్డుదారులకు నిత్యావసరాలు ఇవ్వడంలో కూడా పూర్తిగా విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత రేషన్ కార్డుల స్థానంలో కొత్తగా స్మార్ట్‌కార్డులను మంజూరు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా అధికార ప్రతినిధి తానికొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్డుదారులందరికీ ఇంటింటికి తిరిగి కార్డులను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎవరూ కార్డు రాలేదని చింతించాల్సిన అవసరం లేదన్నారు. అర్హులందరికీ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం నూతన అధ్యాయానికి నాంది పలికిందన్నారు. గత ప్రభుత్వం ఒక్కరికి కూడా కొత్త కార్డు ఇవ్వలేదన్నారు. ఇక రేషన్ అయితే బియ్యాన్ని వారి ఇష్టం వచ్చినట్లు మాఫీక చేతుల్లోకి వెళ్ళిపోయిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ రేషన్ మాఫీయాపై ఉక్కుపాదం మోపారన్నారు. ఇప్పటికే రెవెన్యూ, పోలీసు శాఖాధికారులకు అక్రమ రేషన్‌పై ఉక్కుపాదం మోపాలని ఆదేశించారన్నారు. గత పాలకులు పేదలకు చెందాల్సిన బియ్యాన్ని పందికొక్కుల్లా మెక్కారన్నారు. రానున్న రోజుల్లో కార్డుదారులకు వివిధ రకాలైన నిత్యావసరాలు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్వో భరణి, నాయకులు లింగమల్లు మోహన్, తోట శ్రీనివాసరావు, నన్నపనేని మురళీ, గోవాడ వెంకటకృష్ణారావు, ధరణికోట సాయి, నరసింహారావు తదితరులున్నారు.



## యూరియాపై ఆందోళన వద్దు

పొన్నూరు, సెప్టెంబరు 4,ప్రభాతవార్త: యూరియా ఇతర ఎరువులపై రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని కోరారు. చేబ్రోలు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు అవగాహన సదస్సులు, గ్రామసభలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని మాట్లాడుతూ అని ్న రైతే సేవా కేంద్రాలలో ఎరువులు ఉన్నాయన్నారు. రైతులు కూడా ఈ పంటకు అవసరమైన ఎరువులను మాత్రమే తీసుకోవాలన్నారు. కొంత మంది రైతులు వచ్చే సీజన్‌కు కూడా ముందే తీసుకోవడం వల్ల కొంత ఇబ్బంది అనేది కలుగుతుందన్నారు. ఎవరైనా రైతులు ఎరువులను అక్రమంగా నిల్వ చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండలంలో ఇప్పటికే 1100మెట్రిక్ టన్నుల సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇంకో 4300మెట్రిక్ టన్నులు జిల్లాకు రానున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ఎరువులపై సమీక్ష చేస్తున్నారన్నారు. రైతులు అవసరమైన మేరకు మాత్రే ఎరువులు తీసుకోవాలన్నారు. రైతుల్లో అపోహలు తొలగించేందుకు గ్రామసభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు.




## జైజై గణేషా...గణపతి పప్పా మోరియా...

కొల్లిపర, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: జై గణేషా..జైజై గణేషా...గణపతిపప్పా మోరియా..అంటూ భక్తులు గ్రామాల్లో మారు మ్రోగించారు. మండల కేంద్రం కొల్లిపర బ్రహ్మణ ఐక్య వేదిక భవనం నందు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 9 వ రోజున పుణ్య దంపతులు గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు. కుడుములు, ఉండ్రాళ్ళు, పొంగళ్ళు, పానకం వంటివి గణేష్ మహరాజ్‌కు నైవేద్యం పెట్టి ఘనంగా పూజలు నిర్వహించి ట్రాక్టరుపై ఊరేగించి కృష్ణానదిలో నిమజ్జనం చేసారు. గణపతి ఉత్సవాల్లో భక్తులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఇదేవిధంగా మండలంలోని వల్లభాపురం, మున్నంగి, దావులూరు, తూములూరు, చక్రాయపాలెం, కొల్లిపర తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సుందరంగా తీర్చిదిద్ది గత 9 రోజులుగా ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫణిమాస్టరు, కల్వకుంట్ల వీరభద్రయ్య, పోగుల రామలింగేశ్వరశర్మ, పరాశరం జగన్నాధాచార్యులు, రమణశర్మ, నిరంజ్‌శర్మ, చిలుకూరి వెంకటేశ్వశర్మ, కొల్లిపర రాంబాబు శర్మ, భక్తులు పాల్గొన్నారు.



## తడిచెత్త..పొడిచెత్తను తప్పనిసరిగా వేరు చేయాలి

కొల్లిపర, సెప్టె ంబరు 4 ప్రభాతవార్త: తడిచెత్త..పొడిచెత్తను తప్పనిసరిగా వేరు చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మీ అన్నారు. గురువారం మండల పరిధిలోని అత్తోట పంచాయతీ దగ్గరలో స్వచ్ఛ సంపద తయారీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి సిబ్బందికి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ స్వచ్ఛ సంపద ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహాన కలిగించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీఓ భార్గవ్, కార్యదర్శి లక్ష్మీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

కొల్లిపర, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులను తీర్చిదిద్దాలని ఎంఈవో ఝాన్సీలత అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా గురుపూజోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దినోత్సవ గ్రీటింగ్ కార్డులను ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా ఝాన్సీలత మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.ధనలక్ష్మీ, పాధ్యాయులు రాము, వెంకాయమ్మ, శ్రీలక్ష్మీ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.




## పురపాలకసంఘం ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరం

తెనాలి మున్సిపాలిటీ . సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త): పురపాలకసంఘ పరిధిలో 23వ వార్డు, చంద్రబాబు నాయుడు కాలనీలో పురపాల సంఘ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసుబాబు, అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొని షుగర్ బీపీ మలేరియా టైఫాయిడ్ వంటి రక్త పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలుబు దగ్గు జ్వరం వంటివి వచ్చినప్పుడు వెంటనే వైద్యం సంప్రదించాలని డాక్టర్ మొవ్వ ఏసుబాబు సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు దోమల వల్ల వస్తాయి అని అందువలన ప్రజలు దోమలు కొట్టకుండా దోమతెరలు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సరోజిని, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వినాయకునికి ప్రత్యేకపూజలు నిర్వహించిన ఆలపాటి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త): వినాయక నవరాత్రులు ముగింపు సందర్భంగా, ఎంఎల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల గ్రామం కొలకలూరులోని బీసీ కాలనీలో గత పాతిక సంవత్సరాల నుండి అబ్బయ్య అబ్బమ్మ పేరంటాల గౌడ సంఘం వినాయక చవితి ఉత్సవాలను అతి వైభవంగా నిర్వహిస్తున్న సందర్భంగా గురువారం తొమ్మిదోరోజు కావడంతో స్వామివారి ఊరేగింపు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కాలనీలో ఉన్నవాళ్ళందరూ ఎంతో సామరస్యంగా ఉత్సవాలు నిర్వహించుకుంటూ ఆదర్శంగా నిలవటం చూస్తుంటే చాలా ముచ్చటగా ఉందన్నారు. అనంతరం ఎంఎల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పంది నారాయణ, పెద్దబాబు, వేముల సుమంత్, పంది నరేష్, హరికృష్ణ, ధర్మారావు, పంది శ్రీనివాస్, బత్తిన నరసింహారావు, పంది ప్రసాద్, ఎస్.కే అజీజ్, ఎస్ కే జిలాని, గ్రామతెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి పార్టీల నాయకులు నాయకులు కార్యకర్తలు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు



## 'పరబ్రహ్మ తత్వాన్ని బోధించే వ్యక్తి గురువు'

యడ్లపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరం/తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురువే నమః. ఇంతటి విస్తృత అర్థాన్ని ఏ గురుపూర్ణిమ రోజో మనం గుర్తు తెచ్చుకోవడం సమంజసం. ఈ రోజు ఉపాధ్యాయ దినోత్సవం గనుక. జ్ఞాన శక్తినిచ్చి భుక్తి ప్రదాతలుగా నిలుస్తున్న ఉపాధ్యాయులని గౌరవించే సాంప్రదాయాన్ని విద్యార్థుల్లోనూ, పూర్వ విద్యార్థుల్లోనూ



పాదుకోల్పేలా జగతి జాగృతమైతే ఇంకొన్ని తరాలపాటు వ్యక్తులు ఉన్నతంగా జాతులు ఉన్నతంగా, తద్వారా దేశాలు ఉన్నతంగా ప్రభాసించే రోజులు కొనసాగుతూనే ఉంటాయి.

..గురు/శిష్య సంబంధమన్నది మనదేశ సంస్కృతిలో అనాదిగా పవిత్రంగా కొనసాగుతూ వస్తోంది. అదిగురువు శివుడైనా దక్షిణామూర్తి అయినా, వేదవ్యాసుడైనా, వశిష్టుడైనా, గీతాచార్యుడైనా, శంకరాచార్యుడైనా తన ఉపదేశాలలో అసక్తిగల విద్యార్థులకు సందేహనివృత్తి చేసి వారి జీవనగమనాలను సన్మార్గం వైపు పయనించేలాచేసి శిష్యులను గొప్పవారిగా తయారు చేయగలిగిన వారందరూ ఈ రోజే కాదు..నిత్య పూజ్యులే. పురాణాలను పక్కనపెడితే మనలో కూడా మన పాఠశాల స్థాయిలో ఎవరో ఒక ఉత్తమ ఉపాధ్యాయుని నుండి స్ఫూర్తి పొంది, ప్రేరణ పొంది, మన జీవన పురోగతికి అయన లేదా అమె సలహాలతో పైకి వచ్చిన వాళ్ళు ఎందరో ఉంటారు. టీచర్ అనగానే మొదటగా వారి రూపమే మన మనసులో కదలాడుతూ ఉంటుంది. అలాగే నేటి విద్యార్థులు కూడా తమ తమ ఉపాధ్యాయుల్లో ఎవరో ఒకరి నుండి ప్రేమని, అనురాగాన్ని చూపుతూ ఉండడం ఇప్పటికీ గమనిస్తాం. అ విధంగా బాల్య కౌమార దశల్లోని తరానికి ఒక స్ఫూర్తి ప్రదాత తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుడే అన్నది నిర్వివాదాంశం. అందుకనే ఉపాధాయుల సామాజిక ప్రవర్తన ఎంతో బాధ్యతాయుతంగా సమాజ హితంగా నైతిక విలువలతో అదర్శ సమాజస్థాపనకి ఏ ఏప్రవర్తనా నియమాలు ఉన్నాయో అవన్నీ అచరించే విధంగా ముందుటి తరం వరకూ ఉంటూ వచ్చింది. మన కథల్లో, నాటకాల్లో, సినిమాల్లో కూడా ఉపాధ్యాయ పాత్రులు ఎంతో ఉదాత్తంగా చిత్రీకరింపబడి ఉండడం సమాజంలో ఉపాధ్యాయ వృత్తిపై ఉన్న గౌరవానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. ఒక ఉపాధ్యాయుడైన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమ ఉద్యోగజీవితం పర్యంతము విశేష గౌరవప్రతిష్టలు పొందడంతోపాటు, దేశ ప్రథమపౌరుడిగా ఎన్నికవడానికి కారణం, అయన ఉదాత్త జీవనవిధానమే..దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కూడా తనకు చదువు చెప్పిన ఉపాధ్యాయుడిని ఎంతో గౌరవించడం మనం చూశాం, వృత్తిరిత్యా శాస్త్రవేత్త అయినప్పటికీ విద్యార్థుల కోసం అయన అచార్యులవడం అలా బోధనలోనే తుదిశ్వాస విడవడమూ చూశాం.

..కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి పవిత్రస్థానం ఇంకా సమాజంలో ఉందని అంగీకరించే ముందు కొన్ని అనుమానాలు తలెత్తుతాయి. దానికి బీజాలు పడింది తొంభయ్యవ దశకంలో టెలివిజన్ రంగంలో ప్రైవేటు చానల్స్ రాకతో అయ్యాయని, తర్వాత స్మార్ట్ ఫోన్ల రాకతో నియంత్రణలేని అంతర్జాల మాయాజాలంతో. గతంలో విద్యార్థుల విషయ సంగ్రహణ కేవలం ఉపాధ్యాయుల వద్ద నుండే జరిగేది. వార్తాపత్రికల్లో తెలుసుకున్న విషయాలను సైతం తమ తమ ఉపాధ్యాయులను సంప్రదించే విద్యార్థులు రూఢీ చేసుకునేవారు. కానీ నేడు అవసరానికి మించిన సమాచారం అహర్నిశమూ అరచేతిలో దొరుకుతున్నప్పుడు సబ్జెక్ట్ అంశాలు సైతం ఉపాధ్యాయుడికి తెలిసినదానికంటే ఎక్కువగా దర్శనమిస్తున్నప్పుడు, ఇంకో దార్శనికుడి అవసరం విద్యార్థులకు కనిపించడం లేదు. ఈ చాలేంజింగ్ సమయంలోనే ఉపాధ్యాయలోకం మరింత జాగ్రత్త పడాలి. తమ ఉనికిని చాటుకోవడానికి పాత పద్ధతుల్లో నుంచి కొత్త కొత్త పద్ధతులు వెతుక్కోవాలి. నిరంతరం రూపాంతరం సాంకేతికతకు తమ కళ్లేలు వేసి అదుపులోకి తెచ్చుకోవాలి. తమ మస్తిష్కాలు గూగుల్ సెర్చ్ ఇంజన్ల కంటే మెరుగైనవనీ, విషయాన్ని వడపోసి అవసరమైన మేరకు అందజేసి, అవాంఛనీయ ఉత్పాతాలను అరికట్టే సంస్కారాన్ని, మంచి చెడుల తారతమ్యాన్ని గుర్తెరిగి, కేవలం యుక్తమైన దానినే స్వీకరించే విచక్షణని విద్యార్థులకు నేర్పించాలి, అలవాటు చేయాలి. అనవసరమైన కాలక్షేప, వ్యామోహభరిత అంశాలపై విముఖతని ప్రదర్శించే పరిణితిని విద్యార్థుల్లో కలిగించాలి. అప్పుడే ఉపాధ్యాయుడు సఫలీకృతుడైనట్లు. అలా చేయడానికి ఉపాధ్యాయులకు కావలసిన ఏకైక అర్హత..తాము కూడా అంతర్జాల వినియోగంపై స్వీయ నియంత్రణ పాటించడం ద్వారానే వస్తుంది. ఎందరో ప్రముఖులు తమ కుటుంబ నేపథ్యానికి, సామాజిక స్థితికి సంబంధంలేని విధంగా ఎదిగి, తమ గురువుల వల్ల ఉన్నత భవిష్యత్తును నిర్ణయించుకోవడం మనం సమీప గతంలోనే చూసి ఉన్నాం. శ్రవణం వల్ల మాత్రమే శ్రోత యొక్క మనసుకి భావుకత్వ అలోచనలు కలగడానికి అస్కారం ఉంటుందని, తన ఉహాశక్తితో ఉన్న విషయానికికంటే పదింతలు ఉహించుకోవచ్చునని, పిల్లల్లో ఈ ఉహాశక్తి అపారం కాబట్టి విద్యార్థుల మేధక్షవికాసం, శ్రవణ బోధన వల్ల వృద్ధి చెందుతుందని, అదే దృశ్యాత్మక జ్ఞానం వల్ల అలోచించే అవసరం కల్పించలేమని, చూస్తున్నది స్వీకరించడం మాత్రమే మెదడు చేస్తుందని, ఉహాశక్తి క్షీణించి ఫలితంగా క్రియేటివ్ థింకింగ్ అనే అలవాటే లేనితరం సమాజానికి అందివ్వబడుతుంది. అనే వాదనలు కూడా త్రోసిపుచ్చలేము. ఉపాధ్యాయులు కేవలం వీడియో పాఠాల ద్వారానే బోధన ముగించాలనుకుంటే, తమ సామాజిక బాధ్యత నుండి తిరోగమించినట్టే అవుతుంది. ఈ ప్రస్తుత కాలంలో రేపటితరాలనీ, భావి భారతదేశాన్ని క్రమశిక్షణకలిగిన స్వీయ నియంత్రణ కలిగిన వ్యక్తులుగా పరిపూర్ణమూర్తిమత్వ ప్రతీకలుగా రేపటి పౌరులను తయారు చేసుకోవాల్సిన బాధ్యత నేటితరం ఉపాధ్యాయులపై ఎంతో ఉందని, గతంలో కంటే ఇంకా ఎక్కువ జాగరుకతతో ఉండాల్సిన అవసంర ఎంతైనా ఉందని అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయా చక్షురున్మీలితం.. అన్న వేదవాక్కుకి సార్ధకత లభిస్తుందని తమ అలోచనను ఈవిధంగా తెలియ పరిచారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత జివి హేమత, ఎంపీపీఎస్ మైదవోలు గ్రామం యడ్లపాడు మండలం ఉపాధ్యాయిని.

## బిసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'కామినేని'



యడ్లపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త : అంధ్రప్రదేశ్ విద్య మరియు సంక్షేమ సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌గా మాజీ మంత్రి, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అశీస్సులతో బీసీ నేత యడ్లపాడు మండల టీడీపీ అధ్యక్షుడు,మాజీ జెడ్పీటీసీ కామినేని సాయిబాబు నియమితులు అయిన సందర్భంగా అయనకు పలువురు మండల, నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## జగన్ తన పాలనలో రైతులకు చేసిన మోసం

### ఆకాశమంత - చేసిన సాయం గుప్పెడంత : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,సెప్టెంబర్04,(ప్రభాతవార్త): జగన్ తన పాలనలో రైతు ఆత్మహత్యలలో రాష్ట్రాన్ని దేశంలో రెండవ స్థానంలో నిలిపిన ఘనత అతనికే దక్కుతుందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందంటే నేలతల్లి సిగ్గుతో తలదించుకుంటుందని ప్రత్తిపాటి అన్నారు. రైతు భరోసా కేంద్రాలను రైతు బాధిత కేంద్రాలుగా మార్చి చిన్న చిన్న అవసరాలకు కూడా రైతులను యాచించే స్థితికి తీసుకువచ్చిన రైతు



ద్రోహి జగన్ అని ప్రత్తిపాటి తెలిపారు. న్యాయంగా రైతులకు దక్కాల్సిన విత్తనాలు, ఎరువులు, యంత్రపరికరాలు, టార్పిలిన్‌లు కూడా వైసిపి నేతలు దారి మళ్లించి సొమ్ము చేసుకుంటున్నా జగన్ ఏనాడు నోరెత్తలేదని అన్నారు. ధరల స్థిరీకరణ నిధిపేరుతో రైతులను వంచించిన జగన్ కాదా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం సకాలంలో రైతులకు ఎరువులు అందించిందన్న జగన్ మాటలు వట్టి అబద్దాలని అన్నారు. ఆనాడు కట్ట యూరియా కోసం రైతులు వైసిపి నేతలను బ్రతిమాలుకుంటూ, ఆర్‌బికేల వద్ద పడిగాపులు పడ్డారని అన్నారు. రైతులను కూడా కుల, మత, ప్రాంతాల ప్రాతిపదికన విభజించిన కుహనా రాజకీయనాయకుడు జగన్ అని ప్రత్తిపాటి అన్నారు. దాన్యం కొనుగోలులో రైతులను మోసగించి ఆఖరికి వారికి చెల్లించాల్సిన డబ్బులు బకాయి పడితే, కూటమి ప్రభుత్వం వచ్చాక రూ 1647 కోట్లు రైతుల ఖాతాలలోజమచేసింది వాస్తవం కాదా అని అన్నారు. కరువు మండలాల ప్రకటనలో కేంద్రాన్ని తప్పుదోవ పట్టించి రైతులను మోసం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే దక్కుతుందని అన్నారు. పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వాలు అందించే పసల్‌బీమా(పంటల బీమా) సొమ్మును జగన్ ప్రభుత్వం మూడేళ్లపాటు చెల్లించలేదని, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్వయంగా పార్లమెంట్‌లో చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించారు. జగన్ రైతులక చేసిన మోసం ఆకాశమంత ఐతే వారికి చేసిన సాయం మాత్రం గుప్పెడంతే అని ప్రత్తిపాటి వివరించారు.

**2029లో జగన్ కొత్త నినాదం వైనాట్ 11**

జగన్ నరనరాన విద్వేషం, అబద్ధాలు అహంకారమే అని ప్రత్తిపాటి తెలిపారు. అందుకే కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉండటాన్ని జగన్ జీర్ణించుకోలేక పోతున్నాడని అన్నారు. నిత్యం తన అనైతిక మీడియాలో, పేటీయం బ్యాచ్‌తో ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ముతూనే జగన్‌కు మంచినీళ్లు కూడా మింగుడుపడవని అన్నారు. తన హయంలో సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్, నేడు ఏ ముఖం పెట్టుకొని చంద్రబాబు కష్టంతో పులివెందులకు చేరిన కృష్ణ జలాలకు హారతులు ఇచ్చాడో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు వైనాట్ 175 అన్న జగన్, ఇప్పటికి తన పద్ధతి, విధానాన్ని మార్చుకోకుంటే 2029 ఎన్నికలలో వైనాట్ 11 అనే కొత్త నినాదం ఎత్తుకోవడం ఖాయమని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు.

## కేంద్రీయ విద్యాలయానికి స్థలాన్ని పరిశీలించిన అధికారులు

మాచర్ల, సెప్టెంబర్ 4 (ప్రభాతవార్త): మాచర్ల మండలంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కేంద్రీయ విద్యాలయాల అసిస్టెంట్ కమిషనర్ ఎ.ఇజ్రాయేలు బృందం గురువారం స్థలాన్ని పరిశీలించారు. జిల్లా



పరిషత్ బాలుర పాఠశాల, ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ఏర్పాటుకు అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. ఆయనతోపాటు కేంద్రీయ విద్యాలయం బృందం ఆదిశేష శర్మ, విజయకుమార్, స్థానిక మండల అధికారులు, నాయకులు ఉన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే

నరసరావుపేట , సెప్టెంబరు4 ప్రభాతవార్త : స్థానిక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని గురువారంపలువురు రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. జిల్లా



ప్రభుత్వ వైద్యశాలలో క్రిటకల్ కేర్ విభాగం నిర్మాణం శంకుస్థాపనకు రావాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌ను ఎమ్మెల్యే ఆహ్వానించారు. రూ.30కోట్ల ప్రణాళికలతో ఈ ప్రాజెక్టు జరుగుతుందన్నారు. ఇందులో రూ.18కోట్లు భవన నిర్మాణం కోసంటెండర్లు పిలిచి కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ పూర్తి చేసామని ఎమ్మెల్యే తెలిపారు.

**కోటప్పకొండ ఘాట్ రోడ్డు బలోపేతంకు నిధులు కోరిన ఎమ్మెల్యే ...**

కోటప్పకొండ ఘాట్ రోడ్డు బలోపేతంకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు -భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు.కోటప్పకొండ డౌన్ హిల్ నుండి టాప్ హిల్ వరకు 5కి.మీ పొడవునా ఉన్న ఘాట్ రోడ్డు భారీ వర్షాల కారణంగా దెబ్బతింటుందని తెలిపారు. దీంతో భక్తులకు తీవ్ర అసౌకర్యం కల్గుతుందన్నారు. కాంక్రిట్‌తో సిసిరోడ్డుఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే డా.అరవిందబాబు మంత్రికి వినతిపత్రం అందించారు.

**పురపాలక సంఘానికి ఆగ్రోస్ పరికారాలను ఇవ్వాలి:**

నరసరావుపేట మున్సిపాలిటీకి ఆగ్రోస్ పరికరాలను ఇవ్వాలని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ మాలపాటి సుబ్బనాయుడుకు వినతిపత్రం అందించారు. పురపాలకసంఘ పరిధిలోని పార్కులు, డివైడర్‌లు నిర్వహణ కోసం గడ్డి కట్టర్లు, చెట్ల కోత యంత్రాలుఆగరింగ్ యంత్రాలు, మొక్కల కత్తెరలు వంటి అవసరమైన పరికరాలను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. దీనిపై ఛైర్మన్ సుబ్బనాయుడు సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిపై అక్రమకేసులు ఎత్తివేయాలి

### -జిల్లా వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట , సెప్టెంబరు4 ప్రభాతవార్త : గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని వైఎస్సార్‌సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేసారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.





వినాయక నిమజ్జనంలో కుంకుమ పడిందని సంతగుడిపాడు గ్రామంలో 8మంది పై పోలీస్ కేసులు పెట్టారని అస్సలు ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అక్రమ కేసుల బనాయింపు తీవ్రస్థాయికి చేరిందన్నారు. ఇటువంటి కేసులు భవిష్యత్‌లో తీవ్రంగా ఉంటాయని గుర్తు పెట్టుకోవలన్నారు. ఇది సమాజానికి మంచిది కాదన్నారు. ఈ రోజు మీరు కర్రలతో మాపైకి వస్తే రేపు మా వాళ్ల గొడ్డళ్లతో వచ్చే అవకాశం ఉంటుందని కాసు మహేష్‌రెడ్డి అన్నారని గుర్తు చేసారు. ఎదుట వారి దౌర్జన్యాల తీరుపై చేసిన వ్యాఖ్యాలపై పోలీస్‌లు కేసులు పెట్టటం మంచి సంప్రాదాయం కాదన్నారు. వినాయక మండపాలలో సైతం పోలీస్‌లు టిడిపి వారికి లేని నిబంధనాలు వైఎస్సార్‌సిపికి పెట్టటం దారుణమన్నారు.జొన్నలగడ్డ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు తమ హాస్పిటల్ ముందు గంటసేపు డీజెలు పెట్టి రోగులకు ఇబ్బంది కల్పించిన పోలీస్‌లు పట్టించుకోలేదన్నారు. అదే విధంగా తమ పార్టీ నాయకులు పుట్టినరోజు కేక్‌లు కట్ చేసిన కేసులు పెట్టటం విడ్డురంగా ఉందన్నారు. ఇప్పుడు ఎంత అన్యాయంగా కేసులు పెడుతున్నారో రేపు ఆ కేసులలో ఇబ్బందులు పడి ఉన్న తమ నాయకులు, కార్యకర్తలు ఎవరిని వదిలి పెట్టారని, అప్పుడు వారిని తాము సైతం నియంత్రించలేమన్నారు. తక్షణమే కాసు మహేష్‌రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు తొలిగించాలని జిల్లా వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట , సెప్టెంబరు4 ప్రభాతవార్త : స్థానిక నియోజకవర్గంలోని పురపాలకసంఘం, రొంపిచర్ల మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయకపోస్టుల ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసిడియస్ ప్రాజెక్టుఅధికారి ఎన్ కాంత కుమారి గురువారం తెలిపారు. మండలంలోని కొత్తపల్లి, పురపాలక సంఘ పరిధిలోని 4,6,9వార్డులలో మండలంలోని ఇక్కుర్రు, యల్లమంద, పెద్ద తురుకపాలెం, యక్కలవారిపాలెం, రొంపిచర్ల మండలంలోని సుబ్బయపాలెం,తురిమెళ్ల, సంతగుడిపాడు, కర్లకుంట, కొత్తపల్లి, రొంపిచర్లలోని అంగన్‌వాడీ సెంటర్‌లలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. నిబంధనల మేరకు అర్హత ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా అధికారి కాంతకుమారి కోరారు.

## భావన డిగ్రీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట , సెప్టెంబరు4 ప్రభాతవార్త : భావన డిగ్రీ కళాశాలలో (విక్టరి డిగ్రీ) గురువారం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. అభ్యర్థులకు ఆయా ఉద్యోగాలకు సంబంధించి బృందచర్చ,టెక్నికల్ రౌండ్, ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. హాజరైన అభ్యర్థులలో 60మందిని ఉద్యోగాలకు సంస్థ ప్రతినిధులు ఎంపిక చేసారు. ఎంపికైన వారికి ఇంటర్న్‌షిప్‌తో పాటు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, కళాశాల సెక్రటరీ ఒద్దుల సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ వేణు గోపాల్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన వారికి ఏడాదికి వార్షిక వేతనం రూ.2.2లక్షల నుండి 4.2లక్షల వరకు ఉంటుందని ప్లేస్‌మెంట్ అధికారి శివ గణేష్ తెలిపారు.

## గోల్డ్ మెడల్ విజేతకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే వినతి

నరసరావుపేట, సెప్టెంబరు4 ప్రభాతవార్త : మండలంలోని గురవాయపాలెం గ్రామానికి చెందిన నాగ రవీంద్రకుఉద్యోగ అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. ఇండో-నేపాల్ అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థికి సియం ఈ కార్యక్రమంలో అభినందించారు. సాగర్‌లోని ఎపీఆర్‌డిసి డిగ్రీ కళాశాలలో బీప చివరి సంవత్సరం చదువుతున్న రవీంద్ర పేద కుటుంబానికి చెందిన వారని తెలిపారు. 2025 జులై 24 నుంచి 26వరకు నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయఅథ్లెటిక్స్ పోటీలలో 200 మీటర్ల రన్నింగ్‌లో



గోల్డ్ మెడల్ సాధించారని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థిక పరిస్థితి సహకరించక పోవటంతో ఏషియన్ గేమ్స్ సెలక్షన్‌కు వెళ్ల లేకపోయారని పేర్కొన్నారు. రవీంద్రకు ప్రభుత్వం తరుపునతగిన ప్రోత్సాహం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఈ సందర్భంగా వివరించారు.

## ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు

నరసరావుపేట, సెప్టెంబరు4 ప్రభాతవార్త : పట్టణంలోని ఎరువుల దుకాణాలు, గోడౌన్లలో జిల్లా వ్యవసాయశాఖ ధికారి ఎం జగ్గారావు, ఏడిఎ శ్రీనివాసరావు, ఏఓ శాంతి వారి సిబ్బంది బ్రహ్మయ్య తదితరులు తనిఖీలు నిర్వహించారు. గురువారం వారు మాట్లాడుతూ జిల్లాలో



రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు అనవసరంగా అవసరానికి మించి ఇళ్లలో ఎరువులు స్టాకు పెట్టుకోవద్దన్నారు. రైతుల కొనుగోళ్లకు రసీదులు డీలర్లు ఇవ్వాలన్నారు. ఎరువులు అమ్మిన వెంటనే ఈపాస్ మిషన్ ద్వారా స్టాక్‌ను అప్డేట్ చేయాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు.

## మార్కెట్ యార్డులో ఉల్లి విక్రయాలు : ఛైర్మన్ శ్రీనివాసరావు



నరసరావుపేట, సెప్టెంబరు4 ప్రభాతవార్త : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఉల్లి పాయల విక్రయాలను యార్డు ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమానికి మార్కెటింగ్ జిల్లా అధికారిఉపేంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 100రూపాయాలకు 6కేజీలు వినియోగదారులకు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కర్నూల్ రైతులను అదుకునే కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్నీ మార్కెట్ యార్డులలో ఉల్లిపాయలు అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు. మంచి నాణ్యతతో తక్కువ ధరకు అందుబాటులో ఉన్న ఉల్లి వినియోగదారులకు ఎన్ని కేజీలుకోరితే అన్నా ఇచ్చేందుకు అవసరమైన స్టాకును యార్డుకు దిగుమతి చేసుకోవటం జరుగుతుందని ఛైర్మన్ పూనాటిశ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో యార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భవిత పాఠశాలలో గురుపూజోత్సవం

నరసరావుపేట , సెప్టెంబరు4 ప్రభాతవార్త : పట్టణంలోని పాతూరు భవిత పాఠశాలలో గురువారం గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు



వేసి నివాళి తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖులు కర్నాటి కృష్ణమూర్తి, అద్దెపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, నరసింహరావు, కృష్ణంశెట్టి గోవిందు పాల్గొని పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు పద్మజ, మేరీ కుమారి, పి అర్జున్ తదితరులను సత్కారించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చేసే కృషిని వారు గుర్తు చేసారు. అదే విధంగా రాధాకృష్ణన్ సాధారణ ఉపాధ్యాయుడిగా తన జీవితం ప్రారంభించి రాష్ట్రపతిగా ఎదిగి దేశానికి అందించిన సేవలను ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులతో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని తహాశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఎంఈఓలు అనిల్‌కుమార్, రవికుమార్‌లు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహాశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు పెడుతున్న భోజనం సక్రమంగా, నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. దీనిపై స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలన్నారు. విధి నిర్వహణలో సమయపాలనపాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, విద్యాకమిటీ ఛైర్మన్ బాలునాయక్, హెచ్‌ఎం శేషురెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల దిశగా కారంపూడి?

కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: కారంపూడి మండలంలో స్థానిక ఎన్నికలపై ఆసక్తికర చర్చ సాగుతోంది. గత వైసీపీ ప్రభుత్వంలో మండలంలో జరిగిన ఎన్నికలు ప్రజల ఓట్లతో కాకుండా





ఏకగ్రీవాలతో ముగిశాయి. ఆ సమయంలో 12 ఎంపీటీసీ స్థానాలు, 15 సర్పంచ్ పదవులు పోటీ లేకుండా ఏకగ్రీవంతో ముగించడం గమనార్హం. ప్రజాభిప్రాయానికి అవకాశం లేకుండా పోయిందని గ్రామాల్లో అసంతృప్తి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పరిస్థితులు మారుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రజల్లో కొత్త ఆశలు రేపుతోంది. ఈసారి మాత్రం ఓటేసి నాయకులను ఎన్నుకోవాలని ఉంది అని కారంపూడి మండలంలోని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**నిర్ణయం మే నెల వరకే:** కారంపూడి మండలంలో ఈసారి నిజమైన పోటీ జరుగుతుందా? లేక మళ్లీ ఏకగ్రీవాల బాటలోకి వెళ్తుందా అనేది ప్రస్తుతం చర్చనీయాంశం. ప్రజలు ఓటు వేసి తమ ప్రతినిధులను తామే ఎంచుకునే సమయం వచ్చిందని ఆశ పడుతున్నా, చివరికి ఈసీ ఆధ్వర్యంలో జరిగే జనవరి ఎన్నికలు ఏ దిశలో నడుస్తాయన్నది అప్పటి వరకు వేచి చూడాల్సిందే.

## గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: స్థానిక ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేణుగోపాల్, ఉపాధ్యయలు, సిబ్బంది సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా విద్యార్థుల



సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు.

## అక్షర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





కారంపూడి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: స్థానిక కారంపూడిలోని అక్షర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులను ఉద్దేశించి యాజమాన్యం ప్రసంగించారు. పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ ఔకు ప్రసాద్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత చరిత్ర, వారు చేసిన కృషిని వివరించారు. వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ రాధాకృష్ణన్ బిరుదులు, పెరిగిన విధానం, జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ఎరువుల దుకాణాల్లో తనిఖీ

మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: మాచర్ల మండల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి ఆధ్వర్యంలో మాచర్ల మండలంలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. మండలంలో 152 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరుపుతున్నట్లు తెలిపారు. అధిక ధరలకు



అమ్మఇతే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మాచర్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న జీడీసీఎంఎస్‌లో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు తనిఖీ చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డులు



మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, సెయింటాన్స్ తెలుగు మీడియం, కేజీబీవీ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డులను బహూకరించారు. ఉత్తమ ఉపాధ్యాయులు వీర్నాల కొండలు, షేక్ అలీంబి, ముళ్లపూడి వెంకట సుబ్బారావు, అందుగుల రాజీవ్‌రత్నకుమారిలను సన్మానించారు. కార్యక్రమంలో మాచర్ల రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుమ్మల ప్రసాద్, కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, రోటరీక్లబ్ కోశాధికారి యనమదల వెంకట్రామయ్య, రోటరీ సభ్యులు డాక్టర్ రామకోటయ్య, నాగూర్‌వలి, సిద్ధంరాజు, రామ్మూర్తి, శంకర్ సత్యనారాయణ, నరసింహారావు, చెరుకూరి నరసింహారావు, నాగార్జునరెడ్డి, పంతంగి నరసింహారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.


## మాచర్ల మార్కెట్‌యార్డును పరిశీలించిన టీడీపీ నేతలు

మాచర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: మాచర్ల మార్కెట్ యార్డులోని గోడౌన్‌ను గురువారం మార్కెట్ యార్డు ఛైర్మన్ మధుయాదవ్, మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావులు పరిశీలించారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న యూరియా నిల్వలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధుయాదవ్ మాట్లాడుతూ రైతులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది 40 శాతం అదనంగా మన రాష్ట్రానికి యూరియా నిల్వలు వచ్చాయన్నారు. రైతులు ఆందోళన



చెందాల్సిన పనిలేదన్నారు. మాజీ ఛైర్మన్ యాగంటి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి రైతులను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. రైతులను తప్పుదారి పట్టించే విధంగా రాష్ట్రంలో మందు కట్టలు లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కేంద్రం, కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ రేటును తగ్గించడం రైతులకు సంబంధించిన యంత్ర పరికరాలపై, మధ్య తరగతి వారికి, పేదవారికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్, సింగపూర్ సంబంధాలు బలోపేతం




ప్రధాని మోడీతో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ భేటీ

ఆధునిక సాంకేతికత దిశగా ఉభయదేశాల పయనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శర వేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీస్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోడీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా ప్రధానిమోడీ మాట్లాడుతూ, 'భారత్ యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దు తామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐపేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్ణీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## టారిఫ్‌ల కేసు విచారణ తక్షణమే జరపండి



### 'సుప్రీం'ను ఆశ్రయించిన అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** ప్రపంచ దేశాలపై ఇబ్బడిముబ్బడిగా పన్నులు విధించేందుకు బ్రేకులు పడుతుండటంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫెడరల్ చట్టం ప్రకారం అధ్యక్షుడికి దిగుమతులపై సుంకాలు విధించే హక్కు ఉందని పేర్కొంటూ ఈ కేసును అత్యవసరంగా విచారణ జరపాలని కోరింది. ఎమర్జెన్సీ అధికార చట్టం ప్రకారం ట్రంప్ సుంకాలు విధించారని ఇటీవల అప్పీల్స్ కోర్టు తీర్పునిచ్చింది. ఆ సుంకాలు చట్ట విరుద్ధమని పేర్కొనడంతో ట్రంప్ యంత్రాంగం తాజాగా సుప్రీం తలుపుతట్టింది. దీనిపై గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. నవంబరు ప్రారంభంలోనే ఈ కేసుపై వాదనలు వినాలని సొలిసిటర్ జనరల్ డి.జాన్ సావర్ న్యాయమూర్తిని కోరారు. 'అప్పీల్స్ కోర్టు నిర్ణయం అధ్యక్షుడు ఐదు నెలలుగా విదేశాలతో కొనసాగిస్తున్న చర్చలను అనిశ్చితిలోకి నెడుతుంది. ఇప్పటికే పూర్తయిన చర్చలను, జరగబోయే చర్చలను ప్రమాదంలో పడేస్తుంది' అని వ్యాఖ్యానించారు. ఈ వాదనను లిబర్టీ జస్టిస్ సెంటర్ వ్యాజ్య డైరెక్టర్, సీనియర్ న్యాయవాది జెఫ్రీ ష్వాబ్ తోసిపుచ్చారు. 'చట్టవిరుద్ధమైన సుంకాలు చిన్న వ్యాపారాలకు తీవ్ర హానీ కలిగిస్తున్నాయి. వాటి మనుగడ ప్రమాదంలో పడుతోంది. ఈ కేసులో మా క్లయింట్లకు సత్వరం పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై వ్యాపారవర్గాలు ఇప్పటికే రెండు న్యాయస్థానాల్లో పైచేయి సాధించాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాలు విధించడంతో ప్రపంచ మార్కెట్లు వణికిపోయాయి. అమెరికాతో దూరం పాటిస్తున్న దేశాలు, మిత్ర దేశాలు ధరలు పెరుగుతాయని, ఆర్థికవృద్ధి మందగిస్తుందని భయాందోళనకు గురయ్యాయి. అయినప్పటికీ ట్రంప్ వెనక్కి తగ్గకుండా పన్నులతో ఐరోపా యూనియన్‌పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. దీనిపై తాజాగా ట్రంప్ మాట్లాడుతూ రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై ఇంకా పూర్తి స్థాయిలో ఆంక్షల మోత మోగించలేదని వ్యాఖ్యానించారు. ఇప్పటికే సెకండరీ సుంకాలను విధించానని, రెండు, మూడు విడతలను చేపట్టలేదని స్పష్టం చేశారు. సుంకాలతో అమెరికాను భారత్ చంపేస్తోందని ఆరోపించారు.



## సిసికెమెరాల పనితీరుపై సుప్రీం సుమోటో పిల్ విచారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశ వ్యాప్తంగా ఉన్న పలు పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాలు పని చేయకపోవటం లేదంటూ తాజాగా వెలువడిన వార్తా కథనాలపై సుప్రీంకోర్టు స్పందించింది. వెలువడింది. ఇందుకోసం సుమోటోగా పిల్‌ను స్వీకరించి సుమోటో పిల్ విచారణ చేపట్టడానికి సిద్ధమైంది. ఈ ఏడాది ఎనిమిది నెలల్లో ఒక్క రాజస్తాన్‌లోనే 11 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయని బెంచ్‌లోని న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతా వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని సుమోటోగా పిల్‌ను స్వీకరించినట్లు తెలిపారు. 2020లోనే కీలక ఆదేశాలు జారీచేసిన సుప్రీం కోర్టు వాటి అమలును పునఃపరిశీలనచేసింది. నైట్ విజన్, ఆడియో రికార్డింగ్ ఉన్న సీసీటీవీ కెమెరాలను మాత్రమే వాడాలని స్పష్టం చేసింది. సీసీటీవీ ఫుటేజీ రికార్డులను కనీసం 18 నెలలపాటు భద్రపరచాలని తెలిపింది. కస్టోడియల్ వేధింపులు, మరణాలకు సంబంధించిన దర్యాప్తు సమయంలో ఆ సీసీటీవీ కెమెరాల రికార్డులు అందుబాటులో ఉండేలాగా చూసుకోవాలని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పోలీస్ స్టేషన్లలో సీసీటీవీ కెమెరాల బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలదే. సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా దేశవ్యాప్తంగా ఉన్న చాలా పోలీస్ స్టేషన్లు పని చేయని సీసీటీవీ కెమెరాలతోటే కాలం వెళ్లదీస్తున్నాయి. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేక దర్యాప్తునకు ఆటంకం ఏర్పడుతోంది. కస్టోడియల్ వేధింపుల సమయంలో సీసీటీవీ ఫుటేజీలు లేకపోవటం, టెక్నికల్ సమస్యలు దర్యాప్తునకు ఆటంకం కలిగిస్తున్నాయని పోలీస్ ఎజెన్సీలు తరచుగా చెబుతూ ఉన్నాయి.

## పౌరసత్వం రాకముందే సోనియాకు భారత్‌లో ఓటు హక్కు


### ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కేసు దాఖలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. సోనియా గాంధీ పేరును 1980లో ఓటర్ల జాబితాలో చేర్చారని, 1983లో ఆమె భారత పౌరసత్వం పొందారని పిటిషనర్ పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందే ముందు ఓటరు హోదాను పొందేందుకు నకిలీ పత్రాలను సృష్టించారని ఆరోపించారు. గురువారం అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వైభవ్ చౌరాసియా పిటిషన్‌పై వాదనలు ఆలకించారు. ఆ తర్వాత సెప్టెంబర్ 10న తదుపరి విచారణకు ఆదేశించారు. ఈ పిటిషన్‌ను న్యాయవాది వికాస్ త్రిపాఠి దాఖలు చేశారు. 1983 ఏప్రిల్‌లో సోనియా భారత పౌరురాలు కావడానికి ముందే ఆమె ఓటు ఎలా వేయగలిగారనే దానిపై విచారణ చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు అనిల్ సోని, పవన్ నారంగ్ ఫిర్యాదుదారుడి తరపున హాజరయ్యారు. మొదట ఇటాలియన్ పౌరురాలు అయిన సోనియా గాంధీ 1983 ఏప్రిల్ 30న పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 5 కింద భారతీయ పౌరురాలు అయ్యారు. అయితే ఆమె పేరు 1981-82 నాటికే న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో కనిపించింది. ఆ సమయంలో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాల గురించి ప్రశ్నలు తలెత్తాయి. 1982లో సోనియాతోపాటు ఆమె దివంగత మరిది సంజయ్ గాంధీ పేరును ఎన్నికల జాబితా నుంచి తొలగించారని న్యాయవాది నారంగ్ ఎత్తి చూపారు. అలాంటి తొలగింపు ఆమె మునుపటి ఓటర్ల జాబితాలో నమోదు సక్రమంగా లేదని సూచిస్తుందని తెలిపారు. ఎందుకంటే భారతీయ పౌరులు మాత్రమే ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులు అని ఆయన వాదించారు. పిటిషన్ పత్రాలను ఉటంకిస్తూ, ఆమెకు పౌరసత్వం మంజూరు చేయడానికి ముందు నకిలీ లేదా తప్పుడు పత్రాలను ఉపయోగించి ఓటర్ల జాబితాలో చేర్చి ఉండవచ్చని ఆరోపించారు. ఒక ప్రభుత్వ అధికారిని తప్పుదారి పట్టించారని, మోసం జరిగినట్లు కనిపిస్తోందని కోర్టుకు తెలిపారు. పోలీసుల విచారణకు అర్హమైన కేసు, అది నేరమని ఆయన చెప్పారు. ఢిల్లీ పోలీసులు, సీనియర్ అధికారులను సంప్రదించినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని, పిటిషనర్ కోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదని ఆయన వాదించారు. అందువల్ల, ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆరోపించిన నేరాలపై దర్యాప్తు కోసం దిశానిర్దేశం చేయాలని పిటిషనర్ కోరుతున్నట్లు తెలిపారు. 1985 అలహాబాద్ హైకోర్టు రాకేష్ సింగ్ వర్సెస్ సోనియా గాంధీ కేసులో ఇచ్చిన తీర్పుపై కూడా పిటిషన్ ఆధారపడి ఉందని చెప్పారు. 1983ఏప్రిల్ 30న రిజిస్ట్రేషన్ ద్వారా భారత పౌరురాలిగా మారిందని కోర్టు అప్పుడు తీర్పు ఇచ్చినప్పటికీ, ప్రస్తుత పిటిషన్ ఆ తేదీకి ముందు జరిగిన ఓటరు నమోదు చట్టవిరుద్ధమని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన పత్రాలను దర్యాప్తు చేయడానికి, రికార్డులను పరిశీలించడానికి పోలీసులను ఆదేశించాలని పిటిషనర్ కోర్టును కోరారు.

## వారు ఏకమవుతున్నారు.. సిద్ధంగా ఉండండి


### పెంటగాన్‌కు యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తరకొరియా అధినేత జోంగ్‌ఉన్ ఒకే వేదికపై కనపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీ స్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈ మేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్‌వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం బీజింగ్‌లో విక్టరీ డే పెరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన తర్వాత ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## ట్రంప్‌తో అలాస్కా చర్చలనే మోడీకి వివరించా..

### కారులో గుసగుసలపై స్పందించిన పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** షాంఘై సహకార సంస్థ సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒకే కారులో ప్రయాణిస్తూ మాట్లాడుకున్న విషయం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ ఏకాంత భేటీలో వారిద్దరూ ఏం చర్చించుకున్నారనే దానిపై నెలకొన్న ఉత్కంఠకు పుతిన్ తాజాగా తెరదించారు. ఆ సంభాషణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తావన వచ్చినట్లు ఆయన వెల్లడించారు. చైనా పర్యటన ముగించుకున్న అనంతరం పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి, మోడీతో కారులో జరిగిన సంభాషణ గురించి ప్రశ్నించగా, అందులో దాచిపెట్టాల్సిన రహస్యమేమీ లేదు. అలాస్కాలో డొనాల్డ్ ట్రంప్‌తో నాకు జరిగిన చర్చల గురించి ప్రధాని మోడీకి వివరించానని పుతిన్ స్పష్టం చేశారు. ఇటీవల ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే అంశంపై పుతిన్, ట్రంప్ అలాస్కాలో సమావేశమయ్యారు. ఆ భేటీ వివరాలను కూడా పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ కేవలం 30సెకన్ల పాటు బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. 'ట్రంప్‌ను ఆరోగ్యంగా చూసినందుకు సంతోషంగా ఉందని ఆయనతో చెప్పానని పుతిన్ పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సు సందర్భంగా పుతిన్ తన కాన్వాయ్‌తో వచ్చి, మోదీ కోసం దాదాపు పది నిమిషాలు వేచి చూశారు. అనంతరం మోదీని తన కారులోనే సదస్సు ప్రాంగణానికి తీసుకెళ్లారు. దాదాపు 45 నిమిషాల పాటు ఇరువురు నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ వర్గాలు అప్పట్లో తెలిపాయి. ఈ ప్రయాణం తర్వాత మోడీకూడా వేదికగా స్పందిస్తూ, పుతిన్‌తో చర్చలు ఎప్పటిలాగే అద్భుతంగా సాగాయని పేర్కొన్నారు. అమెరికా సుంకాల ప్రభావం ఎక్కువగా ఉన్న సమయంలో ఈ భేటీ జరగడం గమనార్హం.

## సంక్షిప్తంగా..

### జిఎస్టీ తగ్గించేందుకు ఎనిమిదేళ్లు పట్టిందా?: చిదంబరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్ర ప్రభుత్వం వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి ఎనిమిదేళ్లు ఎందుకు పట్టిందంటూ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇది ఎనిమిదేళ్ల ఆలస్యంగా తీసుకున్న నిర్ణయమని ఆయన వ్యాఖ్యానించారు. సోషల్‌మీడియా వేదికగా చిదంబరం స్పందిస్తూ ప్రస్తుత జీఎస్టీ విధానాన్ని, ఇప్పటిదాకా ఉన్న రేట్లను మొదట్లోనే ప్రవేశపెట్టి ఉండాల్సింది కాదని అభిప్రాయపడ్డారు. 2017లో జీఎస్టీని తీసుకొచ్చినప్పటి నుంచి తాము దీని డిజైన్, రేట్లపై హెచ్చరిస్తున్నా ప్రభుత్వం తమ మాటలను పెడచెవిన పెట్టిందని ఆయన ఆరోపించారు. ఇంతకాలం తర్వాత ప్రభుత్వం హఠాత్తుగా ఈ మార్పులు చేయడానికి గల కారణాలపై ఆయన పలు అనుమానాలు వ్యక్తంచేశారు. మందగించిన ఆర్థికవృద్ధి, పెరుగుతున్న కుటుంబ అప్పులు, పడిపోతున్న పొదుపు, త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికలు లేదా అమెరికా టారిఫ్‌ల ఒత్తిడి, వీటన్నింటిలో ఏదో ఒక కారణం ఉండి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## అమరత్వం,ఆయుష్షులపై జిన్‌పింగ్ పుతిన్‌ల ముచ్చట్లు

### అంతర్జాతీయ మీడియాలో వీరి చిట్‌చాట్ వైరల్



**బీజింగ్, సెప్టెంబరు 4:** ప్రపంచ రాజకీయాల్లో ఇద్దరు బలమైన నేతలుగా ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ చోటుచేసుకుంది. మనిషి ఆయుష్షు, అమరత్వం వంటి అంశాలపై వారిద్దరూ మాట్లాడుకోవడం చర్చనీయాంశం అయింది. చైనా రాజధాని బీజింగ్‌లోని తియానన్మెన్ స్క్వేర్‌లో నిన్న జరిగిన సైనిక పరేడ్‌ను చూడటానికి వెళుతున్న సమయంలో ఈ ఇద్దరు నేతల మధ్య ఈ మాటామంతీ నడిచింది. ఈ సంభాషణలో పుతిన్ మాట్లాడుతూ, బయోటెక్నాలజీ అభివృద్ధి వల్ల అవయవ మార్పిడులు సర్వసాధారణ మవుతాయని, దాని ద్వారా యవ్వనంగా ఉంటూ అమరత్వం సాధించవచ్చని వ్యాఖ్యానించారు. దీనికి జిన్‌పింగ్ స్పందిస్తూ, ఈ శతాబ్దంలో మానవులు 150 ఏళ్ల వరకు జీవించగలరనే అంచనాలు ఉన్నాయని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఈ సమయంలో ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ వారిని చూసి నవ్వుతూ కనిపించినప్పటికీ, వారి సంభాషణలో పాలుపంచుకున్నారా లేదా అనే దానిపై స్పష్టత లేదు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఈ భారీ ఆయుధ ప్రదర్శనను నిర్వహించింది. దాదాపు 50 వేల మంది సందర్శకుల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో హైపర్‌సోనిక్ క్షిపణులు, అత్యాధునిక డ్రోన్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ, ప్రపంచానికి యుద్ధం కావాలో, శాంతికావాలో తేల్చుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి ముందు జరిగిన షాంఘై సహకార సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోడీతో పాటు 20 దేశాల అధినేతలు పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, జిన్‌పింగ్ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతంచేసే దిశగా 20 ఒప్పందాలపై సంతకాలు చేశారు. కృత్రిమ మేధ, గ్యాస్ పైప్‌లైన్ సహా పలు రంగాల్లో కలిసి పని చేయాలని నిర్ణయించారు.

## ఎనిమిదేళ్లకు మోడీ ప్రభుత్వానికి జ్ఞానోదయం

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ సంస్కరణల విషయంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జ్ఞానోదయం కలిగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర వీడి మేల్కొనడం మంచి విషయమేనంటూ ఆయన గురువారం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జీఎస్టీ కౌన్సిల్ ఇటీవల పన్ను స్లాబులలో కీలక మార్పులు చేసిన నేపథ్యంలో ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. గత దశాబ్ద కాలంగా జీఎస్టీని సరళీకరించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూనే ఉందని ఖర్గే గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం ఒకే దేశం, ఒకే పన్ను అనే నినాదాన్ని ఒకే దేశం, 9 పన్నులుగా మార్చేసిందన్నారు. సరళమైన పన్నుల విధానంతో జీఎస్టీ 2.0ను తాము 2019, 2024 మేనిఫెస్టోలలోనే ప్రతిపాదించామని తెలిపారు. ఒకప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీనే జీఎస్టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఖర్గే ఆరోపించారు. 2011లో అప్పటి ఆర్థిక మంత్రి ప్రణబ్‌ముఖర్జీ జీఎస్టీ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ అడ్డుపడింది. కానీ ఇవాళ అదే బీజేపీ ప్రభుత్వం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు జరిగాయని సంబరాలు చేసుకుంటోంది. సామాన్యుల నుంచి పన్నులు వసూలు చేయడం గొప్ప ఘనత అన్నట్లుగా వ్యవహరిస్తోందని ఆయన దుయ్యబట్టారు. వసూలవుతున్న మొత్తం జీఎస్టీలో 64 శాతం పేద, మధ్యతరగతి ప్రజల నుంచే వస్తోందని, కేవలం 3 శాతం మాత్రమే కుబేరుల నుంచి వస్తోందని ఆయన ఆరోపించారు. తాజాగా చేపట్టిన సంస్కరణల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున, 2024-25ను ఆధార సంవత్సరంగా తీసుకుని ఐదేళ్లపాటు పూర్తి పరిహారం చెల్లించాలని ఖర్గే డిమాండ్ చేశారు. అలాగే, సంక్లిష్టమైన జీఎస్టీ నిబంధనలను తొలగిస్తేనే ఎంఎస్ఎంఇరంగానికి నిజమైన ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రారంభించిన వెంటనే సముద్రంలో మునిగిన పర్యాటక నౌక



**అంకారా, సెప్టెంబరు 4:** తుర్కియేలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. కొత్తగా నిర్మించి ప్రారంభించిన నిమిషాల్లోనే ఓ లగ్జరీ నౌక సముద్రంలో మునిగిపోయింది. ప్రసిద్ధ పర్యాటక ప్రదేశమైన జోంగుల్డక్ తీరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. దాదాపు పది లక్షల డాలర్లతో ఈ లగ్జరీ నౌకను నిర్మించారు. దీని ఖరీదు భారత కరెన్సీలో దాదాపు 8.74 కోట్లన్నమాట. 24 మీటర్ల పొడవున్న ఈ లగ్జరీ నౌకకు 'డోల్స్ వెంటో' అని పేరు పెట్టారు. తుర్కియేలోని మెడ్ యిల్మాజ్ షిప్‌యార్డ్‌లో ఈ నౌకను గ్రాండ్‌గా ప్రారంభించారు. కొంత మంది ప్రయాణికులు, సిబ్బందితో నౌక సముద్రంలో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. అయితే ప్రారంభమైన 15 నిమిషాలకే ఈ నౌక సముద్రంలో మునిగి పోయింది. ఊహించని ఈ ఘటనతో భయాందోళనకు గురైన ప్రయాణికులు, సిబ్బంది వెంటనే సముద్రంలోకి దూకేశారు. అనంతరం సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. యజమాని, కెప్టెన్ కూడా సముద్రంలో దూకి ప్రాణాలు కాపాడుకున్నారు.


## నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులు చేస్తున్న పాక్



**కరాచి, సెప్టెంబరు 4:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న కీలకమైన నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌కు మరమ్మతులుచేస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో దెబ్బతిన్న అన్ని ఎయిర్‌బేస్‌లను పాక్ ఇప్పుడు పునర్నిర్మిస్తోంది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం జరిపిన దాడుల్లో ధ్వంసమైన నూర్‌ఖాన్ ఎయిర్ బేస్ పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్స్ ఉన్న రావల్పిండిలో ఈ ఎయిర్‌బేస్ ఉంది. అంతేకాదు దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అందుకే ఈ ఎయిర్‌బేస్ రాజకీయంగా, సైనిక పరంగా ఎంతో సున్నితమైందిగా చెప్తారు. అన్ని ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్లకు ఈ వైమానిక స్థావరమే అడ్డా.

## భారత్, చైనాలపై యుఎస్ స్వరం సరికాదు

### రష్యా అధినేత పుతిన్



**మాస్కో, సెప్టెంబరు 4:** భారీ సుంకాల విధింపు నేపథ్యంలో భారత్-అమెరికాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. దీనిపై తాజాగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, చైనాలపై అమెరికా చర్యలు సరైనవి కావన్నారు. ఎస్ఇఒ సదస్సు, మిలిటరీ పెరేడ్‌లో పాల్గొనేందుకు ఆయన చైనాలో పర్యటించిన సంగతి తెలిసిందే. తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ట్రంప్ పరిపాలన ఆసియాలోని రెండు అతిపెద్ద శక్తులనూ అణగదొక్కేందుకు ఆర్థిక ఒత్తిడిని ఒక సాధనంగా ఉపయోగిస్తుందని ఆరోపించారు. భారత్-చైనాలు భాగస్వాములని పేర్కొంటూ వీరి ద్వైపాక్షికాన్ని ట్రంప్ బలహీనపరిచే ప్రయత్నం చేస్తున్నారు. '1.5 బిలియన్ల మంది జనాభా కలిగిన భారత్, చైనాలు శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలు. ఆయా దేశాలకు ప్రత్యేక రాజకీయ వ్యవస్థలు, దేశీయ చట్టాలు ఉన్నాయి. టారిఫ్‌లతో వారిని శిక్షించే ప్రయత్నాలు చేస్తే అవి ఆ దేశ నాయకులను క్లిష్టతరంలోకి నెట్టేస్తాయి. ఈ క్రమంలో వారిలో ఎవరైనా బలహీనపడితే.. అతని రాజకీయ జీవితం ముగిసిపోతుంది. ఇరు దేశాల చరిత్రలో వలసవాదం వంటి కష్టతరమైన కాలం నడిచింది. వారి సార్వభౌమాధికారంపై చాలాకాలం పాటు పన్ను విధించారు. ఇప్పుడు వాటన్నింటికీ కాలం చెల్లింది. ఇంకా వాటిని అణగదొక్కేలా మాట్లాడటం సరైనది కాదు. భాగస్వాములతో మాట్లాడేప్పుడు సరైన పదాలు ఉపయోగించాలి' అని పుతిన్ పేర్కొన్నారు. కాగా ఈ ఉద్రిక్తతలు త్వరలో ముగుస్తాయన్నారు. మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాల భారాన్ని మోపారు. ఈ క్రమంలో అమెరికాలోని కొందరు నాయకులు భారత్‌పై నోరు పారేసుకుంటున్నారు. దీంతో ఇరు దేశాల మధ్యసంబంధాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. అయితే, భారత్‌పై విధించింది సెకండరీ సుంకాల మాత్రమేనని ట్రంప్ అన్నారు. ఆ దేశంపై రెండు,మూడు విడతలు ఉన్నా యన్నారు. ఈ క్రమంలోభారత్‌తో కలిసే ఉన్నా మంటూనే ఆదేశం ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు వసూలు చేస్తుందని ఆరోపించారు.

## టారిఫ్ వార్ నిలిపివేయక పోతే భారీ మూల్యం తప్పదు

### అమెరికాకు శశిథరూర్ హెచ్చరిక



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో అనుసరిస్తున్న సుంకాల యుద్ధాన్ని అమెరికా తక్షణమే విరమించుకోకపోతే భవిష్యత్తులో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశి థరూర్ హెచ్చరించారు. ఒకప్పుడు చైనాను ఎవరు కోల్పోయారు అని వాషింగ్టన్‌లో చర్చ జరిగినట్టు, భవిష్యత్తులో భారత్‌ను ఎవరు కోల్పోయారని బాధపడే పరిస్థితిని తెచ్చుకోవద్దని అని ఆయన అమెరికాకు హితవు పలికారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలు ఇరు దేశాలకే కాక, ప్రపంచానికి కూడా మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఆంగ్ల పత్రికలో రాసినవ్యాసంలో శశిథరూర్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి దిగుమతులపై అమెరికా 50శాతం వరకు సుంకాలు విధించడం,ముఖ్యంగా రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు అదనంగా 25శాతం సుంకం వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.

## లారీని ఢీకొన్న కారు: ఐదుగురు వ్యాపారులు మృతి



**పాట్నా, సెప్టెంబరు 4:** వేగంగా వెళ్తున్న కారు లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. అందులో ప్రయాణించిన ఐదుగురు వ్యాపారులు ఈ ప్రమాదంలో మరణించారు. ఈసంఘటన బీహార్‌లో జరిగింది. రాజధాని పాట్నాతో పాటు పరిసర జిల్లాల్లో పురుగుమందులు, వ్యవసాయ ఉత్పత్తుల వ్యాపారం చేస్తున్న వీరు బిజినెస్ పని కోసం ఫతుహాకు కారులోవెళ్లారు. బుధవారం అర్థరాత్రి దాటిన తర్వాత పాట్నాకు తిరిగి వస్తున్నారు. పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుయా మోర్ సమీపంలో జాతీయ రహదారి నంబర్ 83పై వేగంగా వెళ్తున్న ఆ కారు లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం లారీ కిందకు చొచ్చుకెళ్లి ఇరుక్కు పోయింది. పెద్ద శబ్దం విన్న స్థానికులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. గ్యాస్ కట్టర్లు, క్రేన్ సహాయంతో రెండు గంటలు శ్రమించిన తర్వాత మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు.

05-09pg6exHMNWJQE 10_05-09pg6exHMNWJQE.qxd 9/5/2025 12:31 AM Page 1



# రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా

## వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సాఫీగా యూరియా సరఫరా సాగుతుందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక , మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు ప్రకటించారు."ఎక్స్" వేదికగా ఆయన చేసిన పోస్టులో ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని , వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని కూటమి ప్రభుత్వం అణిచివేత పనులు చేయదని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు .యూరియా సరఫరా లో గత ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను మార్క్ ఫెడ్ ద్వారా రైతులకు పంపిణీ చేశామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని తెలిపిన మంత్రి అచ్చెన్నాయుడు.. గత ప్రభుత్వం లో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే... కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసాం.యూరియా సరఫరా, పంపిణీ పూర్తి పారదర్శకంగా అమలు చేస్తూ, గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ పనిచేస్తుందన్నారు.ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచాం. మార్క్ ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20 ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.2021- 22 నుండి 23 - 24 వరకు గత ప్రభుత్వం మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్సరం (2025 26) లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామన్నారు.గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31 శాతం గతం కంటే ఎక్కువ..విజిలెన్స్, రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీలు ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా ఉందన్నారు.. ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో బఫే మాదిరిగా అన్న పదానికి వైసీసీ నేతలు వక్రభాష్యం పలకటం వారి చౌక బారుతనానికి నిదర్శనం..ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపిస్తూ ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందన్నారు.

.ఇదే సమయానికి గత సంవత్సరాల కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు,.నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయంలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్రబాబు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి మంత్రి అచ్చెన్నాయుడు గుర్తించాలన్నారు.

# టోక్యో అంతర్జాతీయ గిఫ్ట్ షోలో ఆంధ్ర హ్యాండ్లూమ్స్

**విజయవాడ సెప్టెంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో ) జపాన్‌లోని అతిపెద్ద లైఫ్‌స్టైల్, గిఫ్ట్ ప్రదర్శన అయిన టోక్యో ఇంటర్నేషనల్ గిఫ్ట్ షోలో రాష్ట్ర చేనేత అద్భుత వారసత్వాన్ని ఆవిష్కరిస్తోంది. సెప్టెంబర్ 5 వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శనలో ఆప్కో ప్రత్యేకంగా మహిళల దుస్తులు (టాప్స్, డ్రెస్సులు, జాకెట్లు, స్విమ్‌గౌన్లు - పులగుర్త, ఇస్కపల్లి, పొందూరు), పురుషుల షర్టింగ్ మరియు వస్త్రాలు (ప్లెయిడ్స్, గింగం - ఎథముక్కల, యెమ్మింగన్నూరు, అంపోలు, ఇస్కపల్లి), గృహోపకరణాలు (కుషన్స్, కర్టెన్స్ - ఇస్కపల్లి), వంటింటి వస్త్రాలు (బ్లాక్ ప్రింటెడ్, ఎంబ్రాయిడరీ టేబుల్‌క్లోత్‌లు, రన్నర్లు, ప్లేస్‌మ్యాట్స్ - ఇస్కపల్లి, అంపోలు) ప్రదర్శిస్తోంది. సాంప్రదాయ వీవర్లను శక్తివంతం చేసి, వారికి గ్లోబల్ మార్కెట్లతో అనుసంధానం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోంది. ఈ అంతర్జాతీయ వేదికలో ఆంధ్రప్రదేశ్ చేనేతలను ప్రదర్శించడంలో చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, కమిషనర్ రేఖా రాణి కీలకపాత్ర పోషించారు.

# చేనేత ఉత్పత్తులపై క్యూఆర్ కోడ్‌తో కూడిన వీవర్ కార్డు

## - చేనేత మంత్రి సవిత



**విజయవాడ.సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో అన్ని ప్రాంతాల నుంచి విభిన్న రకాల చేనేత వస్త్రాలను నగర ప్రజలకు అందుబాటులో ఉండేలా చేనేత మరియు హస్తకళల ప్రదర్శనలో ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ల మంత్రి ఎస్. సవిత తెలిపారు. నగరంలో శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన "గాంధీ బునకర్ మేళా" (జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025) ను గురువారం మంత్రి ఎస్. సవిత, ఆంధ్రప్రదేశ్ గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. నేతన్నల అభివృద్ధికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోనూ, జాతీయ స్థాయిలోనూ చేనేత బజార్లు ఏర్పాటు చేయిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నేతన్నలను ఆదుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి నెలా చేనేత, హస్తకళల అభివృద్ధికి ఎగ్జిబిషన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా తయారీదారులే ప్రత్యక్షంగా చేనేత ఉత్పత్తులను అమ్ముకునే విధంగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు తక్కువ ధరలకే చేనేత వస్త్రాలు లభిస్తాయన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టీ రామారావు దగ్గర నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరకు చేనేతకు ఆదరణ కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నేతన్నలకు నెలకు రూ. 4,000 పెన్షన్ ను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా 90 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందించటంతోపాటు లేటెస్ట్ డిజైన్స్ కు సంబంధించి శిక్షణ కూడా అందిస్తున్నామన్నారు. ఆప్కో ద్వారా పలు డిజైన్స్ ను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రజల్లో కూడా చేనేత వస్త్రాలు ధరించేలా అవగాహనకు వస్తున్నారన్నారు. నేతన్నలను ఆదరించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి వారం చేనేతను ధరిస్తున్నారన్నారు.

# గుత్తి, తాడిపత్రి స్టేషన్లలో ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం

**అనంతపురం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం పార్లమెంట్ పరిధిలో గుత్తి , తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా, రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది.ఈ నిర్ణయం అనంతపురం పార్లమెంట్ పరిధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. రాబోయే రోజుల్లో రైళ్ల గుత్తి , తాడిపత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది.గుత్తి రైల్వే స్టేషన్లో నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెంబర్ 16351) ఉదయం పూట 10.54 గంటలకు, ముంబై నుంచి నాగర్ కోయిల్ వెళ్ళు ఎక్స్‌ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 16352) తెల్లవారుజామున 2. 14 గంటలకు గుత్తి స్టేషన్ లో ఇకనుంచి నిలబడుతుంది అని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. అదేవిధంగా తాడిపత్రి రైల్వే స్టేషన్లో ముంబై సి ఎస్ ఎం టి నాగర్ కోయిల్ ఎక్స్‌ప్రెస్ (16352) హాల్ట్ కల్పించిన రైళ్లు: తెల్లవారుజామున 1.29 గంటలకు తాడపత్రి రైల్వే స్టేషన్లో ఇకనుంచి నిలబడుతుంది అని ఎంపీ తెలిపారు. ఉంటుంది. తిరుపతి నుంచి ఔరంగాబాద్ వెళ్లే వారాంతపు ఎక్స్‌ప్రెస్ ( ట్రైన్ నెంబర్ 17622) 2.09 గంటలకు ఇకనుంచి తాడపత్రి లో నిలబడుతుంది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ నుంచి ఆమదాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్) ట్రైన్ నెంబర్ (20953) ఉదయం పూట 4.39 గంటలకు తరపతి టు నిలబడుతుందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.అదేవిధంగా, అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఎంపీ అంబికా గారు చేసిన మరిన్ని విజ్ఞప్తులు కూడా రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నాయి. వాటికి కూడా త్వరలో అనుకూలమైన నిర్ణయాలు వస్తాయని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రజల అవసరాలు నెరవేర్చడం నా ధ్యేయం. రైల్వే హాల్ట్‌ల ద్వారా గుత్తి, తాడిపత్రి ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. మిగతా విజ్ఞప్తులపై కూడా త్వరలో శుభవార్త రాబోతుంది" అని పేర్కొన్నారు. అనంతపురం, రాయల చెరువు పలు రైల్వే స్టేషన్లలో రైళ్ల హాల్ట్ కి సంబంధించిన ప్రతిపాదనలు అందించగా, రైల్వే శాఖ ఆమోదానికి సిద్ధంగా ఉంది ఆయన వెల్లడించారు..

# పారదర్శకతతో రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర

## - ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** నెల్లూరు బారాషాహీద్ దర్గా ఎదురుగా ఉన్న నెల్లూరు క్లబ్ సమావేశ మందిరంలో జిల్లాలోని ముఖ్యమైన తాసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ పాల్గున్నారు ఈ కార్యక్రమంలో, తాసిల్దార్లు ఎదుర్కొంటున్న, పలు సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి తీసుకొని రాగా రాష్ట్ర అధ్యక్షులు రెవెన్యూ శాఖలో జవాబుతారీ వేగమంతపైన మరియు పారదర్శకతతో కూడిన రెవెన్యూ పాలన గురించి సుదీర్ఘం గా వివరించడం జరిగింది. రెవెన్యూ శాఖలో కీలకమైన తహసిల్దార్లు ప్రజల హక్కుల పరిరక్షణకు, భూసంబంధిత రికార్డుల నిష్పక్షపాత నిర్వహణకు, పారదర్శకతతో, సేవా నిబద్ధతతో, అంకిత భావంతో ప్రజలకు సేవలందించేందుకు, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, విధుల పట్ల నిజాయితీతో, నిష్ఠతో పని చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మద్దతు గా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని అందరు తహసిల్దారులతో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్ నెల్లూరు నగరంలోని నెల్లూరు క్లబ్‌లోని సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జవాబుదారీ, వేగవంతమైన మరియు పారదర్శకత తో కూడిన రెవెన్యూ పాలనలో తహసీల్దారుల పాత్ర" పై పూర్తి స్థాయి లో చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ఆర్ ఎస్ ఏ జిల్లా ప్రెసిడెంట్ అల్లం పాటి పెంచల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డేనియల్ పీటర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మురళితో పాటు పలువురు తాసిల్దార్లు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించండి

## కేంద్రానికి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా శీతారామన్‌ను గురువారం కలిసి వినతిపత్రం సమర్పిం చారు. వ్యవసాయ యంత్రాలు, పరిక రాలు, ఉద్యానవనాల కోసం మైక్రో ఇరిగేషన్ పరికరాలపై విధిస్తున్న 12 జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న ఈ జీఎస్టీ వల్ల ముఖ్యంగా చిన్న, సన్న రైతులు ఆధునిక పరికరాలను కొనుగోలు చేయలేకపోతు న్నారన్నారు. అలాగే ఇటీవల క్రూడ్ పామ్ ఆయిల్‌పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 27.5 నుంచి 16.5 కి తగ్గించడం రైతులకు తీవ్ర సమస్యగా మారిందని చెప్పారు. దీని వల్ల దేశీయ ధరలు క్షీణించి రైతులకు చెల్లించే ఎఫ్‌ఎఫ్‌బీఎస్ ధరలపై ప్రతికూల ప్రభావం చూపుతోందని తెలిపారు. 2018లో ఉన్నట్లుగా 44 దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఉత్పత్తి వ్యయం ఎక్కువగా ఉండడంతో పాటు, హ్యాండ్లూమ్ ఉత్పత్తులపై 5 జీఎస్టీ విధించడం నేతన్నల ఉత్పత్తులు మార్కెట్లో పోటీ తట్టుకోలేని పరిస్థితిని తెచ్చిందని పేర్కొన్నారు.

# మద్యం సేవించి పాఠశాలకు ఉపాధ్యాయుడు!

## సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరయ్యాడు. పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపా ధ్యాయుడు తప్పటడుగులు వేయడం తో అధికారులు సస్పెండ్ చేసి చర్యలు తీసుకు న్నారు. ఆసిఫాబాద్ జిల్లా లోని జైనూరు మండల పరిధిలోని సుకుతు పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉంది. ఇదే పాఠ శాలలో జె విలాస్ అనే వ్యక్తి ఉపాధ్యా యుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. గత కొంతకాలంగా ఉపాధ్యాయుడు మద్యం సేవించి పాఠశాలకు హాజరవు తున్నాడు.



రైల్వే జీఎంకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న ఇఓ

# దుర్గమ్మ ఆలయంలో తిరుమల తరహాలో భక్తులకు సేవలు

## - మంత్రి ఆనం రామనారాయణ

ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త దుర్గమ్మ ఆలయంలో ఈ ఏడాది జరగబోయే దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన దసరా ఉత్సవాల ఏర్పాట్లపై జమ్మిదొడ్డి కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రోజుల పాటు జరిగే దసరా ఉత్సవాల్లో తిరుమల తరహాలో భక్తుల రద్దీ నియంత్రణ, సేవలందించాలన్నారు. మూలా నక్షత్రం రోజున ముఖ్యమంత్రి శ్రీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని దానికి తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూం ద్వారా భక్తులకు సేవలందించడానికి ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఉత్సవాల్లో ఎప్పటికప్పుడు సరైన సమాచారం అందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నందున మహిళా భక్తులు పెరుగుతారని అంచనా వేస్తున్నామని ఆమేరకు వారికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలో రెవెన్యూ, దేవదాయ, హోం, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ముందుకెళతామన్నారు ఈనెల 15లోగా అన్ని పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో అన్ని అనుమతులు త్వరితంగా ఇస్తున్నట్లు కమీషనర్ రామచంద్ర మోహన్ తెలిపారు. భక్తుల సంఖ్య పెరిగే అవకావం వుండడంతో వెస్ట్ బైపాస్ వినియోగించుకుని ట్రాఫిక్ ఇబ్బంది అధిగమిస్తామన్నారు. ఈ సమీక్షలో విజయవాడ సిపి రాజశేఖర్ బాబు, దేవదాయ శాఖ కమీషనర్ రామచంద్ర మోహన్, ఇఓ వికె శీనా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కించగా రు.4,57,31,258ల నగదుతో పాటు 400 గ్రాముల బంగారం, 7కెజిల 650 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ 524 యుఎస్ఎ డాలర్లు, 70 ఇంగ్లాండ్‌పౌండ్లు, 52 సింగపూర్ డాలర్లు, 60 ఆస్ట్రేలియా డాలర్లు, 590 యుఎఇ దిర్హమ్స్, 300 ఓమన్ బైసాలు, 73 ఖతార్ రియాల్స్, 210 మలేషియా రింగట్స్, 115యురోలు, 6.1/3 కువైట్ దినార్లు, 10 న్యూజిలాండ్ కరెన్సీ, 100 హాంకాంగ్ డాలర్స్,

270 కెనడా డాలర్లు లభించినట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీ దుర్గమ్మవారి భక్తులు, ఎస్‌పిఎఫ్, ఒన్‌టౌన్ పోలీస్, ఆలయ సిబ్బంది, దేవదాయ ఎశాఖ అదికారులు, సిబ్బంది పాల్గొనగా ఇఓ పర్యవేక్షించారు.

దుర్గమ్మవారిని దక్షిణమధ్య రైల్వే నూతన జిఎం సందీప్ మాథుర్ గురువారం దర్శించుకున్నారు. ఆయనకు ఇఓ వికె శీనా నాయక్ శ్రీ అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి

## కేంద్ర మంత్రి కుమారస్వామితో రామచంద్రయాదవ్ భేటీ



**ప్రభాతవార్త ప్రతినిధి పుంగనూరు, సెప్టెంబర్ 4** విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల తరుపున బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పోరాటానికి సన్నద్ధమయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు తొలి అడుగు వేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమారస్వామితో గురువారం భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ వ్యవహారాన్ని ఆయన కుమారస్వామి దృష్టికి తీసుకువచ్చారు. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల మనోవేదనను వినతిపత్రం రూపంలో కుమారస్వామికి అందజేశారు. రామచంద్రయాదవ్ చేసిన విజ్ఞప్తికి మంత్రి కుమారస్వామి సానుకూలత వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న తాజా పరిణామాలతో పాటు ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై వివరాలు కావాలని ఆయన వెంటనే అధికారులను ఆదేశించారు. కాగా,ఇటీవల రామచంద్రయాదవ్ విశాఖ పర్యటనలో భాగంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మిక సంఘాల నేతలు భేటీ అయ్యారు. తమ సమస్యను రామచంద్రయాదవ్ కు వివరించారు. తీసుకువచ్చారు. దీంతో అప్పుడే రామచంద్రయాదవ్ ఉద్యోగ సంఘ నాయకులకు మాట ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా బిసివై పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు. అందులో భాగంగా ఆయన గురువారం కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా ఆపాలను విజ్ఞప్తి చేశారు. రామచంద్రయాదవ్ తీసుకుంటున్న చొరవ పట్ల స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చెవిరెడ్డి ఇంట్లో కొనసాగిన సిట్ అధికారుల సోదాలు

## - ఆరు కంపెనీల రికార్డ్స్ స్వాధీనం చేసుకున్న సిట్ అధికారులు

**తిరుపతిరూరల్,సెప్టెంబర్04 ప్రభాతవార్త:** లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొని, రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఇంట్లో సిట్ అధికారుల బృందం సోదాలు నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి సిట్ అధికారుల బృందం దాదాపు 20మంది తుమ్మలగుంటలో ఉన్న చెవిరెడ్డి ఇంట్లో సోదాలు చేస్తున్నారు. మధ్యాహ్నం వరకు చెవిరెడ్డి కుటుంబ సభ్యులు, తనయులు మోహిత్‌రెడ్డి, హర్షిత్‌రెడ్డిలను మౌఖికంగా ప్రశించినట్లు సమాచారం. అనంతరం రికార్డ్స్ పరిశీలించి, వ్యాపార లావాదేవీలకు సంబందించి రికార్డ్స్ పరిశీలించి, కొన్ని రికార్డ్సును స్వాధినం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. నిన్న చెవిరెడ్డి కంపెనీలలో సోదాలు నిర్వహించి, తుమ్మలగుంటలో కూడా సోదాలు నిర్వహించటానికి రాగా కుటుంబ సభ్యులు ఇంట్లో లేనందున సిట్ అధికారులు వెనుతిరిగిన విషయం తెల్సిందే. మద్యం కుంభకోణం కేసులో 38వ ముద్దాయిగా 79రోజులుగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న విషయం తెల్సిందే. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చెందిన ఆరు రకాల కంపెనీలకు సంబంధించిన రికార్డ్స్‌ను స్వాధీనం చేసుకుని సిట్ కార్యాలయానికి పంపుతామని సిట్ అధికారి తెలిపారు. తిరిగి ఎప్పుడు విచారణ చేస్తామనేది ఇంకా తెలియరాలేదన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సిట్ అధికారి

సిట్ అధికారులకు సహకరించాం : తుడ మాజీ ఛైర్మెన్ మోహిత్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంతో కష్టపడి ఒకస్థాయికి వచ్చాడని, మీడియాలో లేనివి ఉన్నట్లుగా చూపించడం బాధాకరమని తుడ మాజీ ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వాపోయారు. సిట్ అధికారుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చామని, కొన్ని రికార్డ్స్ సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

# గణనాథునికి వైభవంగా అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకం



**కాణిపాకం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం జరిగిన తిరుకళ్యాణం, అశ్వవాహనసేవ సందర్భంగా ఉభయదారులైన వేర్వేరు వంశస్థులచే వేర్వేరుగా స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు తిరుకళ్యాణం ఉభయదారులైన కాణిపాకం, తిరువణంపల్లె వణిగవంశస్థులు, అశ వ్వాహనసేవ ఉభయదారులైన బొమ్మసముద్రం, తిరువణంపల్లె, చింతమాకులపల్లె, కారకాంపల్లె, గ్రామాధుల గోనుగుంట బలిజ వంశస్థులు వేర్వేరుగా స్వామివారికి అష్టోత్తర శత కలశ క్షీరాభిషేకంను నిర్వహించారు. వీరు స్థానిక మణికంఠేశ్వరాలయం నుండి మంగళవాయిద్యాలు, వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ అష్టోత్తర శత కలశాలను గ్రామపురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో అర్చకస్వాములు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై వుంచి ఊరేగింపుగా తీసుకువచ్చిన అష్టోత్తర శత కలశాలలోని పాలతో అభిషేకించారు. అలాగే పలురకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి, అలంకరించి ప్రత్యేక పూజలు చేసి ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. ఈసందర్భంగా వేదపండితులు మంత్రపుష్పం గావించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.దీనితో ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, ఏఈఓలు ఎస్వీ.కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, ధనపాల్, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబు,స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ లీలా సుధీర్‌లతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లలను హతమార్చి తండ్రి ఆత్మహత్య!

**కల్వకుర్తి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కన్నబిడ్డలను కంటికిరెప్పలా చూసుకోవాల్సిన ఆ తండ్రి.. ఆ చిన్నారులను పెట్రోల్ పోసి అతికిరాతకంగా కాల్చి చంపాడు. ఆ తర్వాత తాను ఆత్మహత్య చేసు కున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఎర్రగుంట పాలెం మండలం పెద్దబోయపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు(35)కు, భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యతో గొడవపడిన గుత్తా వెంకటేశ్వర్లు కాలయముడిగా మారాడు. వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపం లోని చెరువు వద్ద వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకోవడం తో ఈ నెల 2న వెల్దండ ఎస్సై కురుమూర్తి సంఘటన స్థలాన్నికి చేరుకొని గుర్తుతెలియని శవంగా భావించి పంచా నామా నిర్వహించిన అనం తరం గుత్తా వెంకటేశ్వ ర్లుగా గుర్తించారు. ఈ క్రమంలో హాజీపూర్ నుంచి పలు ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలించి అచ్చంపేట, ఉప్పు నుంతల, వెల్దండ పోలీసులు బృందాలుగా ఏర్పడి పిల్లల కోసం వెతికారు. అల్లారు ముద్దుగా చూసు కోవాల్సిన తన ముగ్గురు పిల్లలను కుటుంబ సమ స్యల కారణంగా గత నెల 3న వారితో దోర్నాల మీదుగా డిండికి బైక్‌పై వచ్చి వర్షిణి(6), శివధర్మ(4) లను అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం సూర్య తండా సమీపం లోని గుంటల ప్రాంతంలో తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగులబెట్టాడు. మరో కుమార్తె మోక్షిత(8)ను కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ శివారులో పెట్రోల్ పోసి హతమర్చాడు.



# వరద నష్ట నివేదికలు జాగ్రత్తగా సిద్ధం చేయండి

## నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం విధానాలకు అనుగుణంగా వరద నష్ట నివేదిక తయారించాలని ఏ మాత్రం పొరపాటు జరిగినా విపత్తు సహాయం బాధితులకు అందకుండా పోతుందని అధికారులను నిజామాబాద్ ఇన్‌చార్జి మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనలో క్షేత్రస్థాయి లో, జిల్లా సమీక్షా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ ప్రజల కష్టాలలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రి శుక్రవారం కామారెడ్డిలో పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ తక్కువ సమయంలో భారీ వర్షం కురవడం వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయని, ప్రభుత్వం అలర్ట్ చేసిన వెంటనే అధికారులు, నాయకులు కలిసికట్టుగా పని. చేయడం వల్ల 300 పైగా ప్రజల ప్రాణాలు కాపాడ గలిగామని అన్నారు. హైవే దెబ్బ తినడం వల్ల ఇబ్బందులు పడిన ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందని అన్నారు .పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ, వరదల సమయంలో ముఖ్య మంత్రి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ప్రజలను ఆదుకున్నామని అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా గతంలో రాలేకపోయామని, పోచారం, నిజంసాగర్ ప్రాజెక్టు వరద ఉధృతి ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టామని అన్నారు.జహీరాబాద్ ఎంపి సురేష్‌షెట్కార్ మాట్లాడుతూ, వరదల వల్ల కామారెడ్డి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని, ముఖ్యమంత్రి వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తం చేసి ప్రజల కష్టాల తొలగించేందుకు చర్యలు చేపట్టారని, దీని కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, వరదల సమయంలో అధికారులు బాగా పనిచేసే ప్రజల ప్రాణాల సంరక్షి ంచుకున్నారని అన్నారు. కామారెడ్డి ప్రజలలో ఆత్మస్థైర్యం నింపేందుకు ముఖ్యమంత్రి పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, ఇక్కడే సమస్యలను శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జి మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఉన్నతాధికారు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ కాళ్లు హరీశ్‌రావు మొక్కారనడం సరికాదు

## పద్మాదేవేందర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** కాళేశ్వరంపై శాసనసభలో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ డిప్యూటి స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేస్తూ మాజీ సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని అన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి కాళ్లను హరీష్ రావు మొక్కారనడం బాధ కలిగించిందని, హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కవిత రౌండ్‌టేబుల్ భేటీపెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదని, రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో కవిత ఉన్నారని మండిపడ్డారు. కెసిఆర్ కుమార్తెగా కవిత గౌరవాన్ని నిలుపుకోలేకపోయారని, కవిత తనకు తానే గొయ్యి తవ్వుకు న్నారని పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శలు గుప్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇటి నర్సింహ

# రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడే జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలి

## ఎంపిలకు సిపిఐ నేత ఇటి నర్సింహ విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాజ్యాంగం, ప్రాథమిక హక్కులను సమర్థించే ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎన్నుకోవాలని పార్లమెంట్ సభ్యులకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ విజ్ఞప్తి చేశారు. నిరంకుశ, నియంతృత్వ పాలన నుంచి దేశాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి రాజ్యాంగం, న్యాయవ్యవస్థలో అనుభవం ఉన్న వ్యక్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఉపరాష్ట్రపతి పదవికి అన్ని విధాల అర్హుడని ఆయన చెప్పారు. గురువారం సిపిఐ హైదరాబాద్ జిల్లా ఆధ్వ ర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని జరుగుతున్న పోరాటంలో నిజాయితీగా ఆయన తన బాధ్యతను నిర్వహి స్తారని, గతంలో ఆయన న్యాయ మూర్తిగా ఉన్న సందర్భంలో ప్రజాస్వామ్య దృక్పథం కలిగి రాజ్యాం గాన్ని, పౌరుల హక్కులను కాపాడటం కోసం తీర్పులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో అత్యంత విశిష్టమైన, ప్రగతిశీల న్యాయనిపుణులలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఒకరన్నారు. ఇటీవల జరిగిన సిపిఐ రాష్ట్ర మహా సభలలో పార్టీ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఇ.టి.నర్సింహను హైదరాబాద్ జిల్లా సమితి గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించింది.

# వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 24వ ర్యాంక్

## ప్రభుత్వ మద్దతు, సిబ్బంది కృషి ప్రధాన కారణం

## ఉపకులపతి అల్దాస్ జానయ్య

**అత్తాపూర్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే నివేదిక ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమవర్క్ -2025 గురువారం విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశంలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015 లో పీజెటీఏయూ ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆ ర్యాంక్ 37కు పడిపోయింది.ఇప్పుడు పనితీరు మెరుగుపరుచుకుని 24 ర్యాంకు సాధించిందని పీజెటీఏయూ ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో 4వ స్థానంలో పీజెటీఏయూ నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను పీజెటీఏయూ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ యేడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక



ఉపకులపతి అల్దాస్ జానయ్య

పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. సహజ వనరుల పరిరక్షణ, యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఖిఖిరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అనే వినూత్న కార్యక్రమాన్ని అమలుచేసి సుమారు 1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్ర వేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవగాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు 11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ( ఐసీఏఆర్), ముఖ్యమంత్రి రేవంత్ ఒడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026 లో 10వ ర్యాంకు, 2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్దాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.



బిసి భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, చిత్రంలో రాజ్ కుమార్, నీల వెంకటేష్ తదితరులు

# ఫీజు బకాయిలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండం: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వారం రోజుల్లో కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుం దని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం బిసి భవన్‌లో 14 బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో మంత్రులు, ఎమ్మెల్యేలను ఘెరావ్ చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి 14 బీసీ సంఘాలు ప్రతినిధుల సంతకాలతో లేఖ రాశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిరక్ష ్యం చేయడం తగదన్నారు.ఫీజులు కట్టాలని విద్యార్థులపై కళాశాల యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 20 నెలల్లో రూ.20లు కూడా విడుదల చేయలేదని విమర్శించారు.ఏపీలో 1500 కోట్లు విడుదల చేశారు. మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సమావేశంలో బిసి సంఘాల ప్రతినిధులు రాజ్‌కుమార్, లాల్ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, మోడీ రాందేవ్, రేగుల మధుసూదన్ రావు, లింగయ్య యాదవ్, నిఖిల్ పటేల్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి తగ్గింపు.. సామాన్యులకు ఎంతో ఊరట

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** న్యూఢిల్లీలో జరిగిన 56వ వస్తుసేవల పన్ను (జిఎస్‌టి) మండలి సమావేశంలో, దేశవ్యాప్తంగా సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జిఎస్‌టి స్లాబ్‌లను సులభతరం చేసి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు మేలు జరిగేలా జిఎస్‌టి ట్యాక్స్ తగ్గిస్తూ కౌన్సిల్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. 12శాతం, 28శాతం పన్నుస్లాబ్‌లను పూర్తిగా రద్దు చేసిందని, 12శాతం స్లాబ్ రద్దు చేయడంతో, ఆ పరిధిలో ఉన్న అనేక నిత్యావసర వస్తువులు ఇప్పుడు 5శాతం స్లాబ్‌లలోకి రానున్నాయి. మరికొన్ని వస్తువులపై జిఎస్‌టి శాతం జీరోకు తగ్గించబడిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో, జిఎస్‌టి రేట్ల తగ్గింపు ద్వారా సామాన్యులు, రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కల్పిస్తుందన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. మోడీ ప్రభుత్వం వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల వేళ బహుమతిగా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వస్తువులపై ట్యాక్స్ తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తూ, ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని ఆత్మనిర్భర అభివృద్ధి

పరచిన భారత్‌గా తీర్చిదిద్దుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతమేదీ సాధించలేక, ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై విమర్శలు చేస్తుందన్నారు. మోడీ తల్లిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీకి జిఎస్‌టి తగ్గించినందుకు, పండుగ సమయంలో ఊరట ఇచ్చినందుకు బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో పాలభిషేకం కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలోని భాగ్యనగరం గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా హాజరు రానున్నారు. మొజంజాహి మార్కెట్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆహ్వానానికి అనుగుణంగా శోభాయాత్రలో పాల్గొని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నారని తెలిపారు. భారతదేశం అమెరికా, రష్యా వంటి దేశాలపై ఆధారపడే దేశం కాదు. అమెరికా విధించే టారిఫ్ వల్ల ప్రపంచ దేశాలు భయపడుతున్నా, భారత్ మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియాను ముందుకు తీసుకుని జిఎస్‌టి రేట్లు తగ్గించిందన్నారు. తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టిస్తుందని, మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అవసరమైన యూరియాను పంపిణీ చేస్తుందని, రాష్ట్రంలో బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోలేకపోతుందన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ప్రొ. జి.హరగోపాల్

# కాల్పుల విరమణతోపాటు మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలి

## ప్రజాస్వామికవాదుల విజ్ఞప్తి

**హైదరాబాద్ (సైఫాబాద్), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో కాల్పుల విరమణ ప్రకటించి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఇప్పటికే 7,500 మంది ప్రముఖులు, పౌరులతో సంతకాలను సేకరించామని పలువురు ప్రజాస్వామిక వాదులు తెలిపారు. ఇంకా సేకరించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పిస్తామన్నారు. పూర్వవిప్లవవిద్యార్థి వేదిక ఆధ్వర్యలో గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రజాస్వామికవాదులు మాట్లాడారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ బిజెపి కూటమి తప్ప మిగతా అన్ని రాజకీయ పార్టీలు కూడా మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని కోరుతున్నాయన్నారు. మావోయిస్టులు లేవదీసిన సామాజిక సమస్యలను పరిష్కారించాలేగాని, అణిచివేత పరిష్కారం కాదన్నారు. తెలంగాణ పౌర సమాజం అభిప్రాయాన్ని కూడగట్టడానికి పూర్వ విప్లవ విద్యార్థి వేదిక రెండు నెలల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టందని ఆయన వివరించారు. మావోయిస్టులపై కాల్పుల విరమణ ప్రకటన చేయాలని ఆయన ప్రభుత్వాన్ని, ఆపెరేషన్ కగార్ నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని, బిజెపేతర ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కోరారు. దేశ పౌరులందరికి రాజ్యాంగం కలి ్పంచిన జీవించే హక్కును కాపాడటానికి కాల్పుల విరమణ ప్రకటించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని హరగోపాల్ విజ్ఞప్తి చేశారు. ప్రముఖులు సజయ్, నాగయ్య, ఎ.కె.ప్రభాకర్, మేల్కో మార్గరేట్, దొంతం చరణ్, రెహెమాన్, ప్రహ్లద్, విరహత్‌ఆలీ, నరేష్‌కుమార్, అనుశ్రీ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాజ్యాంగంపైన ప్రమాణం చేసి, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, జీవించే హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు.

# అడ్వొకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుచేయాలి

## సిఎంకు న్యాయవాదుల పోస్ట్‌కార్డుల ఉద్యమం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా విన్నవించాలని రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శేరి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి భాశెట్టి కార్తీక్ లు న్యాయవాద సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యక్ష సమా వేశం లో వారు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దౌర్జన్యాలు జరుపడమేగాక వారిని హత్య మారున్నన్నారని ఆవేదనను వ్యక్త పరిచారు. న్యాయవాద వృతి లో భాగంగా న్యా యం కోసం పోరాడుతున్న న్యాయవాదుల ప్రా ణాల కు రక్షణ లేకుండా పో యిందని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పం దించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలుపరచాల ని డిమాండ్ చేశారు.




రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించిన ప్రత్యక్ష సమావేశంలో ప్రసంగిస్తున్న న్యాయవాదులు




తెలంగాణ ప్రజారాజ్యం కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

# కెసిఆర్ కుటుంబం అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి

## టిపిపి వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబ అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ డిమాండ్ చేశారు. కెసిఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కేవలం మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్‌కుమార్‌పైనే ఆరోపణలు చేసిందని, కేటీఆర్, కెసిఆర్‌లు కూడా అవినీతి అక్రమాలలో భాగస్వాము లేనని ఆయన ఆరోపించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కవితకు అవినీతి అక్రమాలు కనిపించలేదని, ఇప్పుడు నీతులు చెప్తుందని ఆయన ధ్వజం మెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలతో పాటు కెసిఆర్ పాలనలో జరిగిన అన్ని అక్రమాలపై సమగ్రదర్యాప్తు జరిపిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఇసుక మాఫియాను నడిపించి ఎంతోమంది అమాయకుల ప్రాణాలు తీశారని దీనిపై కూడా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రూ.4 కోట్ల విలువైన ఇంటిని యాదగిరీశుడికి విరాళమిచ్చిన భక్తుడు

## దాత ముత్తినేని వెంకటేశ్వర్లును అభినందించిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తిలక్‌నగర్ లో నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట ఇఒ వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీ+3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు.
రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన, ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

# గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మతో బిజెపి నేతల భేటీ

## రజాకార్ సినిమా ప్రత్యేక ప్రదర్శనకు హాజరుకావాలని కోరిన నేతలు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబరు 17న నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట చరిత్ర ఆధారంగా రూపొందిన రజాకార్ సినిమాను సెప్టెంబర్ 11న ప్రసాద్ సినీ థియేటర్‌లో ప్రత్యేక ప్రదర్శనగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి హాజరు కావాలని గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కోరారు. గురువారం తెలంగాణ విమోచన కమిటీ సభ్యులు, తెలంగాణ విమోచన కమిటీ చైర్మన్ సి. అంజి రెడ్డి నేతృత్వంలోని బృందం గవర్నర్‌ను కలిసారు. గవర్నర్‌ను కలిసిన వారిలో కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, గూడూరు నారాయణ్ రెడ్డి,గోలి మధుసూదన్ రెడ్డి, పి. విక్రం రెడ్డి, నందకం దివాకర్, పాతూరి కరుణ పాల్గొన్నారు. గవర్నర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రముఖులను కూడా ఆహ్వానిస్తామని విమోచన కమిటీ చైర్మన్ అంజిరెడ్డి తెలిపారు.



# సజ్జనార్ ఎన్నో సంస్కరణలు చేపట్టారు!

## ఆర్టీసి ఎండిగా నాలుగేళ్లు పూర్తిచేసుకున్న ఆయనకు ఉన్నతాధికారుల సన్మానం

**హైదరాబాద్ సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టిసి) వైస్ చైర్మన్, ఎండీగా విసి సజ్జనార్ పలు సంస్కరణలు తీసుకొచ్చారని ఆర్‌టిసి ఉన్నతాధి కారులు అన్నారు. సంస్కరణల మూలంగా ఆర్‌టిసి ముందుకు సాగుతోందని అన్నారు. సజ్జనార్ ఆర్‌టిసి వైస్ చైర్మన్, ఎండిగా బాధ్యతలు స్వీకరించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్‌టిసి ఉన్నతాధికారులు, అధికారులు గురువారం అభినందనలు తెలిపారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురు వారం హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మన్, ఎండిగా సంస్థలో సజ్జనార్ ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలను ఉన్నతాధికారులు, అధికారులు గుర్తుచేసుకున్నారు.

# బాలికపై అత్యాచారం కేసులో 22 యేళ్ల జైలు, జరిమానా

**చండూరు రూరల్, ప్రభాతవార్త:** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగుడికి కోర్టు 22 ఏళ్ళ జైలుశిక్షతో పాటు 35వేల జరిమాన విధించిన ఘటన మండల పరిధిలో దోనిపాముల గ్రామంలో చోటుచేసుకుంది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలంలో గల దోనిపాముల గ్రామానికి చెందిన తిప్పర్తి యాదయ్య తండ్రి లింగయ్య,ఒక మైనర్ బాలికపై ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడటం జరిగిందిజ బాధితురాలు తల్లి తేది 18 /12/2016 న ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడిపైన నసీఆర్‌నెం:139/2016 ఎస్సీ. పీఓసీఎస్ నెం : 214/2018 యూ/ఎస్ 452,506,376(1)(ఎన్) ఐపీసీ సెక్షన్ 5(హెచ్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్2012 మరియు చండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయగా గురువారం రెండో అడిష నల్ కమ్ ఎస్సీ ఎస్టీ కోర్టు, అత్యాచారం, ఫోక్సో కేసుల కోర్ట్ నిందితునికి దోషిగా నిర్ధారించి, 1) సెక్షన్ ఐపీసీ ఫోక్సో చట్టం(సెక్షన్ 3 ఆర్/డబ్ల్యూ 4 ఆఫ్ ఫోక్సో యాక్ట్ 2012) ప్రకారం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.25,000 జరిమానా, 2) ఐపీసీ సెక్షన్ 4521 సంవత్సరం కారా గార శిక్ష మరియు రూ.5,000 జరినామ, 3) ఐపీసీ సెక్షన్ 506 (క్రిమినల్ ఇంటిమిడేషన్)కు గాను 1 సంవత్సరపు కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించగా మొత్తం కలిపి 22 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.35,000/జారీనామా బాధితురాలికి రూ.10 లక్షల రూపా యల పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని తీర్పు వెలు వడించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవర్ తెలిపారు.
ఈ కేసులో సరైన సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన సీఐ రమేష్ కుమార్,ఎస్సై భాస్కర్‌రెడ్డి అలాగే ప్రాసెక్యూషన్‌కు సహకరించిన నల్లగొండ డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, చండూరు సిఐ ఆదిరెడ్డి, యస్.ఐ నర్సింగ్ వెంకన్న, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ వేముల రంజిత్ కుమార్,దిదీవీ రామాంజనేయులు, లైజన్ అధికారులు, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కె.కల్పన, శి.నరేందర్, వి.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా సేవా కార్యాక్రమాలు చేపట్టాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షంలో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమంలో నిమగ్నం కావాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు పిలుపు ఇచ్చారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ శ్రేణులకు మార్గదర్శనం చేశారు. స్వచ్ఛ భారత్, పర్యావరణ పరిరక్షణ కోసం జన్మ ఇచ్చిన తల్లి కోసం ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, రక్తదాన శిబిరం వరకు అనేక సేవా కార్యక్రమాల గురించి వారికి వివరించారు. పార్టీ కార్యక్రమాలతో పాటు సామాజిక, సేవా కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంస్థాగత చంద్రశేఖర్ తివారి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, శాసనమండలి సభ్యులు మల్క కొమరయ్య, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, గీతామూర్తి, గణేష్ జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

MN 12 GNT_05-09pg10exHMNWJQE.qxd 9/4/2025 11:48 PM Page 1



# వరల్డ్ నం.1 బుమ్రా



**న్యూఢిల్లీ:** బౌలింగ్‌లో భారత్‌తో పాటు, వివిధ దేశాలకు ప్లేయర్లు టాప్ రేపారు. ఐసీసీ విడుదల చేసిన బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ముగ్గురు ప్లేయర్లు సత్తాచాటారు. ఈసారి మూడు ఫార్మాట్‌లు టెస్ట్, వన్డే, టీ20లలో ముగ్గురు వేర్వేరు బౌలర్లు ప్రపంచంలో నంబర్ 1 స్థానానికి చేరుకున్నారు. టెస్టుల్లో భారత్‌కు చెందిన జస్ప్రీత్ బుమ్రా, వన్డేల్లో దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్, టీ20లో న్యూజిలాండ్‌కు చెందిన జాకబ్ డఫీ అగ్రస్థానంలో ఉన్నారు. భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం టెస్ట్ క్రికెట్‌లో నంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. అతడి వద్ద 889 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బుమ్రా కెరీర్‌లో అత్యధికంగా 908 రేటింగ్ పాయిం ట్లను 2025లో ఆస్ట్రేలియాపై సిడ్నీ టెస్టులో సాధించాడు. తన స్పెషల్ బౌలింగ్ శైలి, పర్ఫెక్ట్ యార్కర్లకు బుమ్రా ప్రసిద్ధి. అతని బౌలింగ్‌తో ఎన్నోసార్లు మ్యాచ్‌ను మలుపు తిప్పి భారత్‌కు విజయాన్ని అందించాడు. ముఖ్యంగా విదేశీ పిచ్‌లపై అతడి ప్రదర్శన టీమిండియాకు పెద్ద బలంగా మారింది. ఇక వన్డేలో కేశవ్ మహారాజ్ సత్తా చూపించాడు. వన్డే ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా స్పిన్ బౌలర్ కేశవ్ మహారాజ్ నంబర్ 1 స్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం అతనికి 671 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 741 రేటింగ్ పాయింట్లను 2023లో కోల్‌కతాలో ఆస్ట్రేలియాపై సాధించాడు. మహారాజ్ తన కంట్రోల్డ్ బౌలింగ్, బ్యాట్స్‌మెన్‌లపై ఒత్తిడి పెంచేందుకు పేరుగాంచాడు. వన్డే క్రికెట్‌లో తన ఖచ్చితత్వం, ఓర్పుతో అనేక కీలక మ్యాచ్‌లలో తన జట్టుకు ఆధిక్యాన్ని అందించాడు. అలాగే టీ20లో నంబర్ 1 స్థానాన్ని జాకబ్ డఫీ కైవసం చేసుకున్నాడు. టీ20 అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ జాకబ్ డఫీ మొదటి స్థానానికి చేరుకున్నాడు. అతని ఖాతాలో 717 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అతని కెరీర్‌లో అత్యధికంగా 750 రేటింగ్ పాయింట్లను 2025లో హరారేలో దక్షిణాఫ్రికాపై సాధించాడు. డఫీ తన వేగవంతమైన బౌలింగ్, స్వింగ్, డెత్ ఓవర్లలో కంట్రోల్డ్ కు పేరుగాంచాడు. అతని బౌలింగ్‌లో వైవిధ్యం బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెడుతోంది.

**బౌలర్ల ఐసిసి ర్యాంకింగ్స్**

**టాప్ లేపిన ముగ్గురు హీరోస్**





## వరల్డ్ నంబర్ 1గా షూటర్ సురుచి



**న్యూఢిల్లీ:** ప్రపంచ నంబర్ 1 మహిళా ఎయిర్ పిస్టల్ షూటర్‌గా 19 ఏళ్ల సురుచి సింగ్ నిలిచింది. తాజా ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ షూటర్‌గా రికార్డుకెక్కింది. ప్రపంచ కప్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత, భారత యువ షూటర్ సురుచి తన కెరీర్‌లో తొలిసారిగా మహిళల ఎయిర్ పిస్టల్‌లో ఈ ర్యాంక్‌ను సాధించింది. 4162 పాయింట్లతో సురుచి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో ఉన్న ముగ్గురు చైనా షూటర్లను అధిగమించింది. ఈ సంవత్సరం ఆమె సీనియర్ అంతర్జాతీయ అరంగేట్రం చేసి వరుసగా 3వ్యక్తిగత ప్రపంచకప్ టైటిళ్లను గెలుచుకోవడంద్వారా తన కెరీర్‌కుఅద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. ఈ విజయం భారత షూటర్ సురుచికి తన తొలి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు సిద్ధమవుతున్న తరుణంలో ఆత్మవిశ్వాసాన్ని మరింతగా పెంచుతుంది. ఇకపారిస్ ఒలింపిక్స్ పతక విజేత మనుభాకర్ ప్రస్తుతం మహిళల ఎయిర్ పిస్టల్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 1988 రేటింగ్‌తో ఆరో స్థానంలో ఉంది. అలాగే ఆసియా ఛాంపియన్ అయిన సిఫ్ట్ కౌర్ సమ్రా, మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్ విభాగంలో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మొదటి మూడు స్థానాల్లో ఉన్న ఏకైక భారతీయ షూటర్. ఆమె ప్రస్తుతం 3034 రేటింగ్‌తో ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. నార్వేకు చెందిన మ్యూనిచ్ ప్రపంచ కప్ ఛాంపియన్ జీనెట్ హెగ్ డ్యూస్టాడ్ తర్వాత ఆమె ఉంది.




## హాకీ ఆసియా కప్.. కొరియాతో భారత్ మ్యాచ్ డ్రా

**న్యూఢిల్లీ:** హాకీ ఆసియా కప్-2025, సూపర్ 4లో కొరియాతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 2-2తో డ్రా చేసుకుంది. పురుషుల ఆసియా కప్ రాజ్‌గిర్ 2025లో భారత పురుషుల హాకీ జట్టు విజయయాత్రకు అవాంతరం ఏర్పడింది. కొరియా తమ తొలి సూపర్ 4 గేమ్‌ను 2-2తో డ్రాగా ముగించింది. భారత్ తరపున హార్దిక్ సింగ్ (8), మన్‌దీప్ సింగ్ (53) గోల్స్ సాధించగా, కొరియా తరపున జిహున్ యాంగ్ (12), హ్యెయోన్ హాంగ్ కిమ్ (14) గోల్స్ చేయడంతో, భారత్ ఒకే ఒక్క పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రెండవ మరియు ఏడవ నిమిషాల్లో వరుసగా రెండు పెనాల్టీ కార్నర్‌లను గెలుచుకోవడం ద్వారా భారత్ ఆరంభాన్ని ఇచ్చింది.

8వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ మిడ్‌ఫీల్డ్‌లో బంతిని గెలిచి హార్దిక్ సింగ్ (8)కి ఆడాడు. కొరియా వరుసగా 2 గోల్స్ చేసి పోటీలో ఆధిక్యాన్ని సంపాదించుకుంది. 12వ నిమిషంలో జుగ్‌రాజ్ సింగ్ చేసిన ఫౌల్ కారణంగా కొరియాకు పెనాల్టీ స్ట్రోక్ లభించింది. జిహున్ యాంగ్ (12) షాట్‌తో కొరియా పెనాల్టీ కార్నర్‌ను గెలుచుకుంది. రెండవ క్వార్టర్ రెండు జట్ల మధ్య హోరాహోరీగా సాగింది. 22వ నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ లాంగ్ పాస్ ఆడగా కొరియా గోల్ కీపర్ బలమైన సేవ్‌తో ఎదుర్కొన్నాడు. మూడవ క్వార్టర్ కూడా కొరియా స్వల్ప ఆధిక్యంలో నిలిచింది.

53వ నిమిషంలో, సుఖ్జీత్ సింగ్ కొరియా రక్షణ ద్వారా మన్‌దీప్ సింగ్ (53) కు సరైన పాస్ ఇచ్చి ఆటను మళ్ళీ సమం చేశాడు. ఆ తర్వాత భారతదేశం మరియు కొరియా రెండింటికీ పెనాల్టీ కార్నర్లు వచ్చాయి, కానీ వారు విజయ గోల్ సాధించలేకపోయారు. రెండు జట్లు చాలా పోటీతత్వంతో నాలుగు క్వార్టర్ల తర్వాత డ్రాగా ముగించాయి.

## యుఎస్ ఓపెన్‌లో సెమీఫైనల్‌కు బాంబ్రీ జంట

**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025లో పురుషుల డబుల్స్ విభాగంలో యుకీ భాంబ్రీ-వీనస్ జోడీ తొలి గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్‌కు చేరుకుంది. న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్‌తో కలిసి భంబ్రీ అనుభవజ్ఞులైన ద్వయం నికోలా మెక్టిక్-రాజీవ్ రామ్‌లపై 6-3, 6-7, 6-3 తేడాతో మూడు సెట్ల విజయాన్ని నమోదు చేశాడు. ఇండో కివీ జంట నాల్గవ గేమ్‌లో తొలి బ్రేక్ సంపాదించి, ప్రత్యర్థులపై ప్రారంభంలోనే ఒత్తిడి పెంచడంతో మ్యాచ్‌కు మంచి ఆరంభం లభించింది. వారు మ్యాచ్‌లో తొలి బ్రేక్ పాయింట్‌ను వదులుకోవడంతో తదుపరి ఆటలోనే వారికి సవాలు ఎదురైంది, కానీ చివరికి వారు దానిని కాపాడుకుని తమ ఆధిక్యాన్ని కొనసాగించారు. తొమ్మిదవ గేమ్‌లో ఇండో కివీ జంట మరో బ్రేక్ పాయింట్ అవకాశాన్ని కాపాడుకుంది. కొద్ది పోరాటం తర్వాత మ్యాచ్ యొక్క ప్రారంభ సెట్‌ను కైవసం చేసుకున్నారు. రెండు జతలు ఒక్కొక్క బ్రేక్ కోల్పోవడం, ఇతర సర్వింగ్ గేమ్‌లలో కూడా సుఖంగా కనిపించకపోవడంతో రెండవ సెట్‌లో కూడా సర్వ్‌లతో ఈ పోరాటం కొనసాగింది. అయితే, రెండు జతలు ఒకరి బలమైన రిటర్న్ గేమ్‌ను మరొకరు రద్దు చేసుకున్నారు మరియు రెండవ సెట్‌లో టైబ్రేక్‌ను బలవంతంగా సాధించారు, దీనిని రాజీవ్ మరియు మెక్టిక్ 8-6 తేడాతో గెలుచుకున్నారు. చివరి సెట్‌లో ఏడవ గేమ్ వరకు ఎటువంటి బ్రేక్‌లు ఇవ్వలేదు. కానీ, పరిస్థితులు మారిపోయాయి, ఇండోకివీ జంట చివరి సెట్‌ను గెలుచుకుని కీలకమైన 5-3 ఆధిక్యాన్ని సాధించింది, ఏడు బ్రేక్ పాయింట్లను కాపాడుకుని చివరికి గేమ్‌ను కైవసం చేసుకుని చివరి నాలుగు స్థానాల్లో చోటు సంపాదించాడు.



## క్వాలిఫయర్స్‌లో విజయంతో ప్రారంభించిన భారత్

### 2-0 తేడాతో బహ్రైన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి అండర్ 23, ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్ ప్రచారాన్ని భారత్ విజయంతో ప్రారంభించింది. ఖతార్‌లోని దోహాలో గురువారం జరిగిన మ్యాచ్‌లో బహ్రెయిన్‌పై 2-0 తేడాతో భారత్ ఫుట్‌బాల్ జట్టు గెలుపొందింది. గ్రూప్ బీ యొక్క మొదటి ఆటలో భారత్ మూడు పాయింట్లను నమోదు చేయడంతో ముహమ్మద్ సుహైల్, చింగాంగ్‌బామ్ శివల్డో సింగ్ రెండు గోల్స్ చేశారు. 31వ నిమిషంలో సుహైల్ అద్భుతమైన సోలో స్ట్రైక్‌తో భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, సయ్యద్ మహమూద్ అల్మూసావి ఆఫ్‌సైడ్ కారణంగా గోల్ చేయకపోవడంతో, బహ్రెయిన్ ఈక్వలైజర్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. చివరి నిమిషంలో శివల్డో చేసిన గోల్‌తో భారత్ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. కాగా బ్లూ కోల్ట్స్ ఈ టోర్నమెంట్‌కు ఎప్పుడూ అర్హత సాధించలేకపోయింది. చరిత్ర సృష్టించే ప్రతిభ ఉన్న భారత జట్టుకు ఇది జీవితకాల అవకాశం. గ్రూప్ విజేతలు మరియు 11 గ్రూపుల నుండి ఉత్తమంగా రెండవ స్థానంలో నిలిచిన నాలుగు జట్లు ఎఎఫ్‌సి అండర్ 23 ఆసియా కప్ 2026కి అర్హత సాధిస్తాయి. సౌదీ అరేబియా ఇప్పటికే ఆతిథ్య దేశంగా టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్స్‌లో మిగిలిన 15 స్థానాల కోసం మొత్తం 44 జట్లు పోటీపడుతున్నాయి, ఒక్కొక్కటి నాలుగు గ్రూపులుగా విభజించబడ్డాయి.

## జీఎస్టీ మార్పులు రియాల్టీ, నిర్మాణరంగాలకు ఊతం!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** కేంద్రం ప్రభుత్వం జీఎస్టీలో మార్పులు చేస్తూ ప్రకటించిన రెండు శ్లాబుల నిర్ణయం రియల్ ఎస్టేట్‌కు ఊతం లభిస్తుందని రియాల్టీ రంగ అంచనా. నిర్మాణరంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబ్‌ను మార్చడంతో ఇన్‌పుట్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా సీబీఆర్ఈ అధ్యక్షుడు, సీఈవో అన్షుమాన్ జీఎస్టీ మార్పుతో వ్యయ ప్రభావాలను హైలెట్ చేశారు. సిమెంట్, స్టీల్, ఇతర ఇన్‌పుట్స్ సాధారణంగా మొత్తం నిర్మాణ వ్యయంలో 40నుంచి 45 శాతం వాటా కలిగి ఉంటాయని తెలిపారు. దాంతో తగ్గింపు ప్రాజెక్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు పొదుపులో కొంత భాగాన్ని గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయవచ్చని, దాంతో గృహాలను కొనుగోలు చేసే అవకాశం పెరగడంతో అన్నిరంగాల్లో డిమాండ్‌ను పెంచుతుందన్నారు. పండుగ సీజన్‌లో సరైన సమయంలోనే జీఎస్టీ సంస్కరణలు వచ్చాయి. గృహాభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధారిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ విస్తృత దృష్టికి ప్రభుత్వ చర్యలు ఊతమిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. హీరానందాని గ్రూప్, నరేడ్కో నేషనల్ చైర్మన్ నిరంజన్ హిరనందని కేంద్రం నిర్ణయాన్ని భారతీయ వినియోగదారులకు 'పండుగ కానుక'గా, ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రోత్సాహకంగా అభివర్ణించారు. 'అందరికీ గృహనిర్మాణం' అనే ప్రభుత్వ కల సాకారానికి ఊతమిస్తుందని తెలిపారు. డెవలపర్లకు మాత్రమే కాకుండా వినియోగదారులకు, గృహనిర్మాణ రంగానికి దేశ దీర్ఘకాలిక వృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, నరేడ్కో జాతీయ అధ్యక్షుడు జీ హరిబాబు మాట్లాడుతూ జీఎస్టీ హేతుబద్ధీకరించడం రియల్ ఎస్టేట్,నిర్మాణరంగం, అనుబంధ రంగాల పరిశ్రమలకు ఉపశమనం కల్పిస్తుందని హరిబాబు తెలిపారు.

## మారుతి సరికొత్త 'విక్టోరిస్'

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త 'విక్టోరిస్' మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఫ్రాంక్స్, బ్రెజ్జా, జిమ్నీ, గ్రాండ్ విటారా మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన నాలుగేండ్ల కాలంలో కంపెనీ మొత్తం విక్రయాల్లో ఎస్‌యూవీ వాటా మూడింతలు పెరిగి 8.9 శాతం నుంచి 28 శాతానికి ఎగబాకిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రీఎస్‌యూవీని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్‌లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర సంస్థ వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ కారును తీర్చిదిద్దడానికి రూ.1,240 కోట్ల మేర పెట్టుబడి పెటినట్టు ప్రకటించింది.

## జీఎస్టీతో ఇవి కార్ల సేల్స్‌కు బూస్టప్..!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్‌శ్లాబ్‌ల హేతు బద్దీకరణతో విద్యుత్ కార్లకు మంచి మద్దతు లభించింది. దీనివల్ల ఇఎంఐల భారం కూడా తగ్గుతుందని, కార్ల మొత్తం విలువలపై విధించే జీఎస్టీ కూడా ఐదుశాతానికి కుదించడంతో దేశంలో విద్యుత్ వాహనాలకు డిమాండ్ పెంచే లక్ష్యంతోనే కేంద్రం ఈనిర్ణయం తీసుకుందని అంచనా. ప్రస్తుతం 18శాతం ఉన్న జీఎస్టీని ఇకపై ఐదుశాతానికి తెచ్చారు. అయితే చిన్న స్థాయి పెట్రోలు డీజిల్‌కార్లనుంచి పోటీ మాత్రం తప్పదన్న అంచనాలున్నాయి. ఈకార్లకు 18శాతం జీఎస్టీ అమలవుతోంది. జీఎస్టీ మండలి సమావేశానికి ముందు విద్యుత్‌కార్లు 20 లక్షలు, 40 లక్షలు పైబడిన వాటికి 18శాతం ఉంటుందని, 40లక్షల కార్లకు 28శాతం ఉంటుందన్న అంచనాలు వెలువడ్డాయి. అయితే అందరి అంచనాలు తల్లకిందులుచేస్తూ ఈవీ పరిశ్రమకు మద్దతిస్తూ ఐదుశాతానికి తెచ్చింది. ఈవీకార్లపై ఐదుశాతం జీఎస్టీని వసూలు చేయడం అనేది కర్బన ఉద్గారాలను తగ్గించేదిశగా కేంద్రం వెళుతోందని తెలుస్తున్నదని, ఇది స్వాగతించాల్సిన తరుణమని టాటా ప్యాసింజర్‌విద్యుత్‌కార్ల విభాగం ప్రెసిడెంట్ శైలేష్‌చంద్ర అన్నారు. మహీంద్ర మహీంద్ర ఈడీ సిఇఒ రాజేష్ జెజూరికర్ మాట్లాడుతూ ఐదుశాతం జీఎస్టీ ఆమోదనీయ నిర్ణమని అన్నారు. భారత విద్యుత్ ఆటోమొబైల్ డివిజన్‌కు ఈ నిర్ణయం ఇపుడు ఎంతో అవసరం అని ప్రభుత్వం ఈదిశగానే నిర్ణయించిందన్నారు. నిజానికి టాటామోటార్స్,వమీంద్ర అండ్ మహీంద్రాలే దేశంలో ఈవీఇకార్ల ఉత్పత్తిలో ముందున్నాయి. అయితే లగ్జరీ కార్ల తయారీ సంస్థలు వోల్వో కార్ ఇండియా జ్యోతి మల్హోత్ర మాట్లాడుతూ ఈవీ విబాగంలో ఐదుశాతం జిఎస్టీ విధింపు అనేది విద్యుత్ ఇంధనాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లయిందన్నారు.




## దీపావళి కొనుగోళ్లకు కేంద్రం జీఎస్టీ గిఫ్ట్!

**ముంబయి,సెప్టెంబరు 4:** జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణతో రానున్న దీపావళి సామాన్లు అందుబాటుధరల్లోకి వస్తాయని ట్రేడర్లఅంచనా. ఇక పండగ విక్రయాలు కొంతమేర ఊపందుకుంటాయని అంచనా. ప్రత్యేకించి మిఠాయి బాక్సులు, పూజా సామగ్రినుంచి ఆభరణాలు, వంటింటి సామాన్లు కార్లు ఇలా ఒకటేమిటి దీపావళి షాపింగ్‌కార్ట్‌లో అన్నీ కూడా కొంత ధరలు తగ్గుతాయని అంచనా. జీఎస్టీ మండలి ప్రకటించిన జీఎస్టీ 2.0 సంస్కరణలు పన్నుల వలయాన్ని మరింత సులభతరంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే దీపావళి గిఫ్ట్ అనే బడా పారిశ్రామికవేత్తలు కూడా పేర్కొంటున్నారు. కేవలం రెండే రెండు శ్లాబ్‌లు అంటే ఐదు, 18శాతం మాత్రమే ఉంటాయి. 40శాతం మాత్రం విలాసవస్తువులకోసం కొత్తశ్లాబ్ సృష్టించారు. దీపావళి బాస్కెట్‌లో మిఠాయిలు, పండుగ తినుబండారాలు మరింత చౌక అవుతాయి. యుహెచ్‌టి పాలు, పన్నీరుపై జీఎస్టీ తొలగించగా వెన్న, నెయ్యి, జున్ను వంటి వాటిని 14నుంచి ఐదుశాతానికి తెచ్చారు. ఇక తీపితినుబండారాలు, కన్ఫెక్షనరీ ఉత్పత్తులు,చాకొలేట్లు, కోకో ఆధారిత ఉత్పత్తులు, ఐస్‌క్రీమ్‌లు గతంలో 18శాతం ఉంటే ఇపుడు ఐదుశాతానికి వచ్చాయి. ఐస్‌క్రీమ్, ఇతర శీతల ఉత్పత్తులుకూడా ఐదుశాతానికి వచ్చాయి. స్నాక్స్, నమ్‌కీన్స్ భుజియా, మిక్సర్లు, పాస్తా, బిస్కట్లు, కేకులు, పాస్ట్రీస్, బేకరీ ఉత్పత్తులు అన్నీ కూడా ఐదుశాతం కిందకే వచ్చాయి. డ్రైఫ్రూట్స్ అంటే ఆలమండ్స్, పిస్తాచియోస్, క్యాష్యూస్, డ్రైడ్ ఫిగ్స్, డేట్స్, సిట్రస్ పండ్లు 12శాతం కాకుండా ఐదుశాతానికి వచ్చాయి. పండ్ల రసాలు, జామ్‌లు, స్క్వాష్‌లు, కొబ్బరినీళ్లు వంటి కూడా ఐదుశాతానికి వచ్చాయి. కొవ్వొత్తులు, చేతితయారీ కొవ్వొత్తులు, హరికేన్ లాంటర్లు, ఇతర లైటింగ్ ఉత్పత్తులు కూడా ఐదుశాతానికి చేరాయి. చెక్క, రాయి, ఇత్తడి, సిరమిక్, గ్లాస్, ఇతర లోహ విగ్రహాలు, సుందరీకరణ ఉత్పత్తులుకూడా ఐదుశాతంలోనే ఉన్నాయి. ఇక కాస్మెటిక్స్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు సబ్బులు, షాంపూలు, హెయిరాయిల్, టూత్‌పేస్ట్, టాల్కమ్ పౌడర్, షేవింగ్‌క్రీమ్‌లపై ఐదుశాతం జీఎస్టీమాత్రమే ఉంటుంది.

## జీఎస్టీ మార్పులు స్వాగతించిన కార్పొరేట్ దిగ్గజాలు



**ముంబయి, సెప్టెంబరు 4:** ప్రధాని మోదీ ప్రకటించిన దీపావళి కానుక అద్భుతంగా ఉందని, ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి కానుక అని దిగ్గజ పారిశ్రామికవేత్త హర్ష్ గోయెంకా కొనియాడారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ప్రతి భారతీయుడికి ఇది అతిపెద్ద దీపావళి గిఫ్ట్. నిత్యావసర వస్తువులు, విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు చెందిన పరికరాలపై జీఎస్టీ తగ్గింది. ఇప్పుడు కిరాణ సామగ్రి తక్కువగా దొరుకుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చు చాలా వరకు తగ్గుతుంది. విద్య అందుబాటు ధరలో లభిస్తుంది. రైతులకు మద్దతు లభిస్తుంది. మొత్తంగా తదుపరి జీఎస్టీ అంటే జీవన సౌలభ్యం + ఆర్థిక వ్యవస్థకు ఊతం అని హర్ష్ గోయెంకా పోస్ట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా సైతం స్పందించారు. వేగవంతమైన సంస్కరణల వినియోగం, పెట్టుబడులు వృద్ధికి మార్గాలు. వీటి ద్వారా ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తుంది. ప్రపంచ వేదికలపై భారత దేశ స్వరం ఎక్కువగా వినిపిస్తుంది. ఈ సందర్భంగా లే.. మేలుకో గమ్యం చేరే వరకు విశ్రమించొద్దు అనే స్వామి వివేకానంద మాటలు గుర్తు చేసుకోవాలి. దయచేసి మరిన్ని సంస్కరకణలు తీసుకురండి అని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఆటోమొబైల్ రంగానికి మంచి ఊతం లభిస్తుందని, జీఎస్టీ తగ్గింపులతో విద్యుత్‌కార్ల కొనుగోళ్లకూడా పెరుగుతాయని మహీంద్ర అంచనావేసారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14